RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 2 ఆగస్ట్ 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:53

# జన సంద్రమైన అందోల్

**మంత్రి దామోదర్ రాజనర్సింహా పిలుపు తో వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు .**

**ఘన స్వాగతం పలికిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షులు, ఐసీసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి అనంత కిషన్ , త్రిష**

**పాదయాత్రలు కాంగ్రెస్ పార్టీ సంస్కృతిలో ఒక భాగం మహేష్ కుమార్ గౌడ్**

ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షులు, ఐసీసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి అనంత కిషన్ తదితరులు

మొదటి విడత జనహిత పాదయాత్రలో భాగంగా రెండో రోజు ఆందోల్ లో టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పీచ్ మాట్లాడుతూ

పాదయాత్రలు కాంగ్రెస్ పార్టీ సంస్కృతిలో ఒక భాగం

మహాత్మా గాంధీ మొదలుకొని రాహుల్ గాంధీ జోడయాత్ర వరకు పాదయాత్రలు కొనసాగుతూ తింటారని ఎవరైనా ఊహించారా?

దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ అమలు చేస్తున్నాం

కొత్తగా 40 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసి 3 కోట్ల మందికి రేషన్ ఇస్తున్నా ఘనత కాంగ్రెస్ పార్టీది

విద్య ,వైద్య రంగాలను ఆధునికరిస్తున్నాం

సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళ సిద్ధాంతంతో ముందుకెళ్తున్నాం

కేసిఆర్ హయంలో ప్రవేట్ ఆసుపత్రులు బాగుపడ్డాయి. ప్రభుత్వ ఆసుపత్రులను





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి( ఆగస్టు 01 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్ల సంగుపేట చౌరస్తా లో (ఏఐసీసీ ) తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ , (టీపీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, గార్లకు ఘన స్వగతం పలికిన మంత్రి దామోదర్ రాజనర్సింహా .అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అనంతరం , సంగుపేట చౌరస్తా నుండి జోగిపేట పార్టీ కార్యాలయం వరకు ఘనంగా సాగిన జనహిత పాదయాత్ర .పాదయాత్రలో ఉత్సహంగా పాల్గొన్న యువకులు , మహిళా కార్యకర్తలు .జోగిపేట చౌరస్తా లో జనహిత పాదయాత్ర లో పాల్గొన్న వేలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు దామోదర్ రాజనర్సింహా , పొన్నం ప్రభాకర్ , వివేక్ , ఎంపీ,సురేష్ షట్కార్, ఎమ్మెల్యే డా,సంజీవ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి , యువ నాయకురాలు త్రిష రాజనర్సింహా. పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ను ఏఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,గార్లు మంత్రి దామోదర్ రాజా జనర్సింహా,తో కలసి పరిశీలించారు .అందోల్ లో ఘనంగా ముగిసిన జనహిత పాదయాత్ర... జనహిత పాదయాత్ర లో భాగంగా రెండో రోజు ఆందోల్ లో జరగనున్న పాదయాత్రలో భాగంగా సంగారెడ్డి కి చేరుకున్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఘన స్వాగతం పలికిన టీపీసీసీ వర్కింగ్

వస్తున్నాయి

అధికారంలో ఉన్నపుడే పాదయాత్రల అవసరం ఉంది. ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు అవకాశం ఉంది

ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.

పేదల కోసం పనిచేసే ప్రభుత్వం అధికారంలో ఉంది

ప్రజల ఆశీర్వాదంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు

గడీల పాలన అంతముందించి ప్రజా పాలనను అందించే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చినందుకు మీ అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్న

పాదయాత్రలో అడుగులో అడుగులు వేస్తూ మీతో జరిపే సంభాషణలు ముఖ్యమంత్రికి చేరవేసేందుకు వీలుంటుంది

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట కట్టుబడి 6 గ్యారంటీల అమలు, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించింది

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన...కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ఎన్నో ఉద్యోగాలు వచ్చాయో సభా ముఖంగా చేతులెత్తి తెలపాలని కోరుకుంటున్నా

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కేసిఆర్ కుటుంబానికి తప్పా.. రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరుల కుటుంబానికి ఒక్క ఉద్యోగం రాలేదు

కాంగ్రెస్ ప్రభుత్వం 11 మాసాల్లో 65 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చింది. ఇంకా 35 వేలకు పైగా ఉద్యోగాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది.ఇచ్చి తీరుతాం

ధనవంతుల మాదిరి పేదలు సన్న బియ్యం

పట్టించుకున్న పాపాన పోలేదు

పదేళ్లలో చేసిన పాపాలతో కేసిఆర్ ఫామ్ హౌస్కే పరిమితమయ్యారు

మీ జిల్లా నాయకుడు హరీష్ రావు ఆరడుగులు ఉంటాడు నోరు విప్పితే అబద్ధాలు

బనకచెల్ల ప్రాజెక్ట్ ఎవరి చేతకానితనం వల్ల కట్టారు హరీష్ రావు?

హరీష్ రావు కెసిఆర్ సంతకం పెడితే బనకచెర్ల నిర్మాణం జరిగింది

తెలంగాణ నీటి వాటాకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది

తెలంగాణ ఒక్క నీటి చుక్క పోనీయమ్మని ప్రజల ముఖంగా వాగ్దానం చేస్తున్న

కేసిఆర్ సర్కార్ తాకట్టు పెట్టిన నీటి వాటాను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెనక్కి తీసుకొచ్చే పనిలో ఉంది

కెసిఆర్ దూరదృష్టం లేకుండా రాష్ట్రాన్ని అప్పులమాయంగా మార్చారు

కేసిఆర్ చేసిన పాపానికి వడ్డీలు కడుతున్నాం

నోరు తెరిస్తే అబద్దాలు ఆడే కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితమయ్యారు

కవిత ఏ పార్టీలో ఉందో ఆమెకే తెలియదు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ కష్టపడితే.. కవిత రంగులు పూసుకోవడం హాస్యాస్పదం

జగ్గన్న చెప్పినట్లు 42 శాతం రిజర్వేషన్లకు కవితకు ఏం సంబంధం?

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కృషి చేస్తున్నప్పుడు కవిత జైల్లో ఉన్నారు

ఊసరవెల్లిలా రంగులు మార్చేవారు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం విడ్డూరం

.

# పీసీ ఘోష్ కమిషన్ నివేదిక రేవంత్ రెడ్డి కి



కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సమర్పించిన అధికారులు.
ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సీఎంకు నివేదికను అందజేసిన అధికారులు.
నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు కమిటీని నియమించిన ప్రభుత్వం
నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా కమిటీ
నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని ఈ నెల 4న రాష్ట్ర కేబినెట్ కు సమర్పించనున్న కమిటీ.

# జాతీయ చలన చిత్ర అవార్డుల్లో తెలుగు సినీరంగానికి 7 అవార్డులు రావడం సంతోషం

**తెలుగు చిత్ర పరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది**

**తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డులతో తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తున్నాం**

**– సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**



హైదరాబాద్:71వ జాతీయ చలనచిత్ర అవార్డులలో తెలుగు చిత్ర పరిశ్రమకు ఏడు అవార్డులు లభించడం పట్ల తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారుఇందులో ఉత్తమ తెలుగు చిత్రంగా బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి ఎంపిక కావడం, తెలంగాణలోని పల్లె ఆప్యాయతను కళ్లకు కట్టినట్లు చూపిన బలగం సినిమాలోని పాటలకు కాసర్ల శ్యామ్ కు జాతీయ అవార్డు లభించడం పట్ల మంత్రి వారికి అభినందనలు తెలిపారు.

బేబీ, హను-మ్యాన్ చిత్రాలకు రెండేసి అవార్డులు. గాంధీ తాత చెట్టు చిత్రానికి సుకృతి వేణి ఉత్తమ బాలనటిగా ఎంపికవడం తెలుగు సినీ పరిశ్రమ ప్రతిభను చాటిచెప్తున్నది అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మొదటి సారి సినీ పరిశ్రమను తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డులతో సత్కరించి,ప్రోత్సాహానికి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినీ రంగాన్ని నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

అవార్డులు వరించిన చిత్రాలకు,ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి, అవార్డు వచ్చేలా సమష్టి కృషి చేసిన వారి బృందం మొత్తానికి మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

ప్రజాబలం

2 ఆగస్ట్ 2025 శనివారం

# కులగణన తక్షణావసరం!

చారిత్రకంగా భారతీయ సమాజం కులవ్యవస్థ ఆధారంగా శతాబ్దాలుగా నిర్మితమై ఉంది. ఇది సామాజిక, ఆర్థిక, రాజకీయ గతిశీలతలను ప్రభావితం చేస్తున్నది. ఈ వ్యవస్థను ప్రస్తుతం ఓపెన్ కేటగిరీ (ఒసి), వెనుకబడిన కులాలు (బిసి లేదా ఒబిసి), షెడ్యూల్డ్ కులాలు (ఎస్‌సి), షెడ్యూల్డ్ తెగలు (ఎస్‌టి) అనే వర్గాలుగా విభజించారు. బ్రిటిష్ పాలనా కాలంలో 1881 నుండి 1931 వరకు నిర్వహించిన జనగణనలు కులఆధారిత జనాభా వివరాల్ని సేకరించాయి. కానీ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 2011 వరకు జరిగిన జనాభా లెక్కల్లో కులాల వివరాల్ని నమోదు చేయలేదు. కాబట్టి ఆయా సామాజిక వర్గాలవారీగా ఖచ్చితమైన జనాభా శాతాలపై స్పష్టత లేదు. స్వాతంత్ర్య అనంతరం భారత ప్రభుత్వం కులగణనను నిలిపివేసి, పదేళ్ళకోసారి చేసే జనగణనలో ఎస్‌సి, ఎస్‌టి గణనపై దృష్టి సారించింది. దీనివల్ల ఒసి, ఒబిసి జనాభా డేటా లభ్యత పరిమితమైందని చెప్పవచ్చు. ఒసి, బిసిల గుర్తింపు సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఆధారపడి ఉంటుంది. ఒసి కేటగిరి సాధారణంగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులతో పాటు రిజర్వేషన్ ప్రయోజనాలు పొందని ఇతర కులాల్ని కూడా సూచిస్తుంది. బిసి లేదా ఒబిసిలు సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా రాజ్యాంగం ఆర్టికల్ 15(4) కింద నిర్వచించబడ్డాయి. కానీ, కులవర్గీకరణలో కొంత సంక్లిష్టత నెలకొని ఉంది. కేంద్ర జాబితాలో ఒబిసిలుగా గుర్తించబడిన కొన్ని కులాలు వివిధ రాష్ట్రాలలో ఒసి, ఎస్‌సి లేదా ఎస్‌టిలుగా వర్గీకరించబడ్డాయి. ఉదాహరణకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1970వ దశకంవరకు బిసి జాబితాలో లంబాడా సామాజిక వర్గాన్ని ఎస్‌టి జాబితాలో చేర్చడం జరిగింది. ఒబిసిలను ఎ, బి, సి, డి, ఇ గ్రూపులుగా విభజించారు.

తెలంగాణలో మున్నూరు కాపులు బిసి జాబితాలో ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో కాపులు ఒసి జాబితాలో ఉన్నారు. కర్నాటకలో రెడ్లు బిసి జాబితాలో ఉంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఒసిలుగా ఉన్నారు. ఇలా వివిధ కులాలు కేంద్ర, రాష్ట్రాల జాబితాలు వేర్వేరుగా ఉండటం వల్ల ఒక రాష్ట్రంలో ఒసిలుగా ఉన్నవారు, మరొక రాష్ట్రంలో బిసిలు జాబితాలో ఉన్నారు. అదే విధంగా బిసిలుగా ఉన్నవారు మరికొన్ని రాష్ట్రాల్లో మరొక వర్గంలో ఉన్నారు. ఇక్కడే అసలు దేశంలో ఒసిలు ఎవరు..? బిసిలెవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. జన్మ ద్వారా వచ్చిన కులాన్ని మార్చడం సాధ్యం కాదు కానీ, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటు ఆధారంగా వారికి రిజర్వేషన్ కల్పించి వారి పురోభివృద్ధికి చర్యలు తీసుకోవడం అనివార్యం. అందుకే ప్రభుత్వం కుల, మత, వర్గాలకు అతీతంగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలతోపాటు వారి రిజర్వేషన్ ప్రయోజనాలకూ భంగం కలగకుండా ఒసిల్లో ఉన్న పేదలకు కూడా ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ కల్పించింది. రిజర్వేషన్ మినహాయించిన తర్వాత మిగిలిన ఓపెన్ కేటగిరీలో అన్ని సామాజిక వర్గాలవారు సమానంగా పోటీపడే అవకాశం ఉంటుంది. ఈ అంశంపై సుప్రీం కోర్టులో వాదనలు జరిగినపుడు ఈ చట్టానికి అనుకూలంగా తీర్పు రావడం గమనార్హం. 1953లో ఏర్పాటైన కాకా కలేల్కర్ కమిషన్ దాదాపు రెండు వేలకు పైగా వెనుకబడిన కులాలను గుర్తించింది. కానీ దాని సిఫార్సులు అమలు కాలేదు. 1979లో ఏర్పాటైన మండల్ కమిషన్ దాదాపు మూడు వేల కులాలను ఒబిసిలుగా వర్గీకరించి, 27 శాతం రిజర్వేషన్‌ను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థలలో సిఫారసు చేసింది. 1990లో విపి సింగ్ ప్రభుత్వం ఈ సిఫారసును అమలు చేసింది. ఇది దేశవ్యాప్తంగా రాజకీయ చర్చలకు కేంద్ర బిందువుగా మారింది.

1992లో ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు 27% రిజర్వేషన్‌ను సమర్థించి, క్రీమీలేయర్‌ను మినహాయించాలని ఆదేశించింది. తదనంతరం, ఈ రిజర్వేషన్ ప్రభుత్వ విద్య, ఉద్యోగ అవకాశాలకు విస్తరించబడింది. రిజర్వేషన్ విధానం ఒబిసిలకు విద్య, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించింది. అయితే, రాజకీయ రిజర్వేషన్ల విషయంలో ఎస్‌సి, ఎస్‌టిలకు ఉన్నట్లు ఒబిసిలకు చట్టసభల్లో ప్రత్యేక కోటా లేదు. భారతీయ సమాజంలో ఎస్‌సి, ఎస్‌టిలతో పోల్చితే కొంతవరకు సామాజికంగా, ఆర్థికంగా బిసిలు పురోభివృద్ధి సాధించినందున ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు దాదాపు జనాభా శాతానికి సమానంగా రిజర్వేషన్ కల్పించినప్పటికీ, బిసి జనాభా దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్ కల్పించి ఉండకపోవచ్చు. సమకాలీన సందర్భంలో కులగణన అనేది ఒక కీలక అంశంగా మారింది. ఈసారి జరగనున్న జనగణనలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గణన ఆయా సామాజిక వర్గాల జనాభా, ఆర్థిక స్థితిగతులపై స్పష్టతనిచ్చే అవకాశం ఉంటుంది. ఆయా సామాజిక వర్గాలకు పూర్తిస్థాయిలో రిజర్వేషన్ ఫలాలు అందాలంటే క్రీమీలేయర్‌ను పకడ్బందీగా అమలు చేయాల్సి ఉంటుంది. ఆర్థికంగా స్థిరపడిన సామాజికవర్గాలు తరతరాలుగా రిజర్వేషన్ ప్రయోజనాలను పొందడం వల్ల, నిజంగా వెనుకబడిన సమూహాలకు అవకాశాలు తగ్గుతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం క్రీమీ లేయర్ ఆదాయ పరిమితిని సమీక్షించడం ద్వారా రిజర్వేషన్ ఫలాల్ని అట్టడుగువర్గాలకు అందించే ప్రయత్నం చేయవచ్చు. రాష్ట్రాలకు ఒబిసి జాబితాలను నిర్వహించే అధికారం 2021లో 105వ రాజ్యాంగ సవరణ ద్వారా పునరుద్ధరించబడింది. 1931 జనగణన ఆధారంగా అంచనా వేయబడిన జనాభా శాతాలు దాదాపు వందేళ్ళ క్రితం సేకరించబడినవి. ప్రతి జనగణనలో ఎస్‌సి,ఎస్‌టిల జనాభా వివరాల్ని సేకరిస్తున్నప్పటికీ రాబోయే జనగణనతోపాటు చేసే కులగణన ఈ అంతరాన్ని పూరించి, ఖచ్చితమైన గణాంకాల్ని(డేటా)తో రిజర్వేషన్ విధానాలను మరింత సమర్థవంతం చేయగలదు. వివిధ రాష్ట్రాలలో కుల వర్గీకరణల సంక్లిష్టత, ఓటు బ్యాంకు రాజకీయాలు, క్రీమీలేయర్ వంటి సవాళ్లు సామాజిక న్యాయ సాధనలో అడ్డంకులుగా ఉన్నాయి. వచ్చే జనగణన ఫలితాలు ఈ సవాళ్లను అధిగమించి, సమానత్వం, సామాజిక న్యాయ సాధనకు దోహదపడాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారుతున్నాయి. ఈ రోజుల్లో కూడా దేశవ్యాప్తంగా ఒసి వర్గంలో కొన్ని కులాలు, బిసి హోదాను, బిసి వర్గంలో ఉన్న కులాలు ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గంలో చేర్చమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీద ఒత్తిడి చేస్తున్న సంఘటనలు నిత్యకృత్యం అయ్యాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 78 ఏండ్లు అయినా అట్టడుగు ప్రజలకు ఇంకా పూర్తిస్థాయిలో రిజర్వేషన్ ఫలాలు అందట్లేదు అంటే చట్టాలను పునఃసమీక్షించుకోవడం కన్నా ముందు క్షేత్ర స్థాయిలో వాటి అమలు తీరుపైన ప్రభుత్వాలు, పౌరసమాజం దృష్టి సారిస్తే సామాజిక న్యాయంతోపాటు సమసమాజం నిర్మితం అయ్యే అవకాశం ఉంటుంది.

# స్త్రీ స్వేచ్ఛ కోసం నిరంతర పోరాటం

మల్లాది సుబ్బమ్మ (ఆగస్టు 2, 1924 – మే 15, 2014) ఒక విభిన్న భావజాలానికి ప్రాతినిధ్యం వహించిన హేతువాది, స్త్రీవాద రచయిత్రి, సంఘ సంస్కర్త. గుంటూరు జిల్లా రెపల్లె మండలం పోతార్లంకలో జన్మించిన ఆమె బాల్యం నుంచే సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను గమనించి, ఆత్మలో మలుచుకున్న చైతన్యాన్ని కాలంగా మార్చి వేశారు. సమానత్వం, స్వేచ్ఛ, విద్యా హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం ఆమె జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేసేందుకు దోహదపడింది. ఆమె స్త్రీల హక్కుల కోసం సంఘటిత ఉద్యమానికి ప్రణాళికగానే నిలిచారు. "స్త్రీ స్వేచ్ఛ" అనే పత్రికను సంపాదకురాలిగా నడిపిస్తూ, మహిళల గొంతును బలంగా ప్రతిధ్వనించే వేదికగా మలిచారు. ఆమె రచనలు ధైర్యాన్ని, స్పష్టతను ప్రతిబింబించేవి. హేతువాదాన్ని బలంగా నమ్మిన ఆమె మూఢ నమ్మకాల్ని ప్రశ్నించారు. మహిళల నైతిక, సామాజిక స్వాతంత్ర్యానికి ఆమె లౌకిక విలువలతో నిలిచిన అర్థవంతమైన ప్రతినిధిగా మారారు.ఆంధ్రప్రదేశ్‌లో మద్యపాన వ్యతిరేక ఉద్యమానికి ఆమె అందించిన నాయకత్వం ప్రత్యేక గుర్తింపు పొందింది. 1990వ దశకంలో మహిళలు మద్యం ప్రభావంతో పడుతున్న బాధలను గమనించి, ఆందోళనలకు పూనుకొని రాష్ట్ర వ్యాప్తంగా చైతన్యాన్ని నింపారు. ఆమె ఉద్యమం ఫలితంగా 1994లో రాష్ట్ర ప్రభుత్వం మద్యపాన నిషేధాన్ని అమలు చేయడం ఆమె నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. మల్లాది సుబ్బమ్మ హైదరాబాదులో "ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ ఉమెన్" సంస్థను స్థాపించి, మహిళా అభ్యున్నతికి శాస్త్రీయ దృక్పథంతో కూడిన శిక్షణా శిబిరాలు నిర్వహించారు. దేశ వ్యాప్తంగా పర్యటిస్తూ మానవ హక్కులు, లౌకికవాదం, స్త్రీ సమానత్వం గురించి ప్రసంగించారు. మానవతా విలువలను ప్రజలలోకి తీసుకెళ్లే ప్రయత్నంలో ఆమె నిరంతరంగా చురుగ్గా ఉండటం ఒక ఉద్యమంగా మారింది.

సాహిత్యంలోనూ ఆమె తనదైన ముద్ర వేసారు. ఆమె దాదాపు 110 పుస్తకాలు, 500కు పైగా వ్యాసాలు రచించారు. మహిళల సమస్యలు, ఉద్యమాలు, చట్టబద్ధ హక్కులు, సామాజిక సంక్షోభాలు ఆమె రచనలకు ప్రాణస్వరూపం. బానిస కాదు దేవత కాదు, ఓ మహిళా! ముందుకు సాగిపో, తరతరాల స్త్రీల పరాజయ గాథ, పతివ్రత్యం నుండి ఫెమినిజం దాకా వంటి రచనలు మహిళా చైతన్యానికి మేటి ఉదాహరణలుగా నిలిచాయి. ఆమె రచనలు గర్భించిన సందేశం– స్త్రీ శక్తిని ఒడిసి పట్టుకోవాలన్న తపన, మానవీయత మీద నమ్మకం, సమాజపు సంక్షోభాలపై బహిరంగంగా మేధోపరమైన పోరాటం. ఆమె ఆత్మకథ పాతివ్రత్యం నుండి ఫెమినిజం దాకా అంటేనే ఆమె వ్యక్తిత్వ ప్రయాణానికి నిక్షిప్త రూపం. 2012లో మల్లాది సుబ్బమ్మ తనకు ఉన్న ఆస్తులన్నింటిని విక్రయించి, హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో మహిళా అధ్యయన కేంద్రం భవన నిర్మాణానికి విరాళంగా ఇవ్వడం ఆమె జీవిత ఆశయానికి శాశ్వత సాక్ష్యంగా నిలిచింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ ప్రకటన చేయడం ఆమె లోతైన సామాజిక చింతనకు నిదర్శనం. మల్లాది సుబ్బమ్మ ఒక రచయిత్రిగా, ఆలోచనాపరురాలిగా, ఉద్యమ కారిణిగా మరియు స్ఫూర్తిదాయకంగా మహిళల సాధికారత కోసం యావజ్జీవం అంకితమయ్యారు. ఆమె జీవితం, రచనలు, ఉద్యమం ఇప్పటికీ సమానత్వానికి ఆకాంక్షించే వారికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆమె చేసిన కృషి తెలుగు మహిళా ఉద్యమ చరిత్రలో ఒక చిరస్మరణీయ అధ్యాయంగా నిలిచిపోతుంది.

# రహదారుల పూర్తికి 280 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే కాక క్లియరెన్స్ ఇచ్చాం

**– రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.**

**800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం,970కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు**





నల్గొండ: యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని స్టేజ్ -1 లోని 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన ఒకటవ యూనిట్ ను జాతికి అంకితం చేసిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

970 కోట్ల రూపాయల వ్యయంతో వైటీపీఎస్ లో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన.

హాజరైన రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు..

ఈ డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని అన్ని యూనిట్లను పూర్తిచేసి 2026 జనవరి నుండి పూర్తిస్థాయిలో విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్కమల్లు తెలిపారు. ఇందుకుగాను నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పని చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇదివరకే రూపొందించిన క్యాలెండర్ ను తూ.చా తప్పకుండా పాటించాలన్నారు.

శుక్రవారం ఆయన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అట్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లతో కలిసి నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన స్టేజ్ -1 లోని ఒకటవ యూనిట్ జాతికి అంకితం చేశారు. అంతేకాక 970 కోట్ల రూపాయలతో వై టి పి ఎస్ ఆవరణలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే వనమహోత్సవం కింద మొక్కలు నాటారు.

అనంతరం వైటిపిఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలో గా అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ అందించేందుకు వైటిపీఎస్ అధికారులు పనులను ప్రాధాన్యత క్రమంలో విభజించుకోవాలన్నారు .సంవత్సర కాలంలోనే స్టేజ్ వన్ లోని రెండు యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ అందించడం పట్ల ఆయన వైటీపీఎస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు . డిసెంబర్లో గా అన్ని యూనిట్లను పూర్తి చేసి జనవరి 1 ,2026 నుండి. పూర్తి స్థాయిలో విద్యుత్ అందించేలా సమయాన్ని, అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పని చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి ప్రోటోకాల్ ను పాటించాలని ,అంతేకాక యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో అన్ని సౌకర్యాలు బాగున్నాయనే విధంగా అభివృద్ధి చేయాలని ,అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ,ఆస్పత్రులు నిర్మించి పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు జరిగేలా చూడాలని చెప్పారు. పవర్ ప్లాంట్ ఆవరణలోని డిఏవి పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల ను పవర్ ప్లాంట్ లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా పనికొచ్చే విధంగా ఆసుపత్రి నిర్మాణం, అంబులెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. బొగ్గు లారీలు ,బూడిద లారీలతో రోడ్లు దెబ్బతిన్న కారణంగా సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని ,యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ఇందుకు సంబంధించి నష్టపరిహారం ,భూసేకరణకు సంబంధించిన పనులు సైతం వెంటనే పూర్తి చేయాలని తెలిపారు.

రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలోనే విష్ణుపురం డబుల్ రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, అయితే ఇప్పటివరకు పనులు పూర్తికాలేదని,త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. 93 కిలోమీటర్ల డబుల్ లైన్ రైల్వే పనులకు సరైన నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి రానందున ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు .

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రహదారుల పూర్తికి 280 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే కాక క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలిపారు.

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసినప్పటికీ సామాజిక బాధ్యతగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రాజెక్టు నుండి ఎలాంటి సహకారం అందించడం లేదని తెలిపారు.

రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సిఎస్ఆర్ కింద నిధులు విడుదల చేశామని, ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. వై టి పి ఎస్ లోని అన్ని విభాగాలలో లాగ్ బుక్ ఆన్లైన్లో నమోదు తప్పనిసరిగా చేయాలని, ప్రతి ఉద్యోగి కార్డుతోనే యాక్సెస్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని యూనిట్ల లో పాటించే ప్రోటోకాల్ ను పై చార్ట్ లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు ప్రోటోకాల్ అప్డేట్ చేయాలని, పాఠశాల ఆస్పత్రుల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని యూనిట్లను నిర్దేశించిన ప్రకారం డిసెంబర్లో గా పూర్తి చేసి వచ్చే సంవత్సరం జనవరి ,ఫిబ్రవరి నాటికి అనుకున్న స్థాయిలో విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైటీపీఎస్ ప్రస్తుత పరిస్థితిని వివరించారు.వైటీ పీఎస్ కు సంబంధించి రెండు యూనిట్లను పూర్తి చేయడం జరిగిందని, స్టేజి -2లో ఉన్న మూడు యూనిట్లు ఇదివరకే నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పూర్తి చేయడం జరుగుతుందని, కంట్రోల్ యూనిట్లు, రైల్వే లైన్, ఇతర పనులపై ఆయన వివరాలు తెలియజేశారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వై టి పి ఎస్ లోని యూనిట్ వన్ ద్వారా 800 మెగావాట్ల విద్యుత్తు అందించే యూనిట్ ను జాతికి అంకితం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జనవరి 21 2025 న రెండవ యూనిట్ ను జాతికి అంకితం చేశామని, స్టేజ్ వన్ లోని అన్ని యూనిట్లు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా ,స్టేజి-2 కు సంబంధించిన యూనిట్లలో టార్గెట్ ఏర్పాటు చేసుకొని, డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు జనవరి 26 నుండి పూర్తిగా అంకితం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.గత ప్రభుత్వం రెండు సంవత్సరాలు వైటిపిఎస్ కు సంబంధించిన పర్యావరణ అనుమతులను క్లియరెన్స్ తీసుకురాక పోవడం వల్ల రెండు సంవత్సరాలు ప్రాజెక్టు పనులు ఆలస్యం అయ్యాయని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సమయాన్ని నిర్దేశించుకొని అనుకున్న కార్యాచరణ ప్రకారం సంవత్సరం, నెల, వారానికి చేయాల్సిన పనులపై క్యాలెండర్ ప్రకారం ముందుకు వెళ్లి సంవత్సర కాలంలోని రెండు యూనిట్లు పూర్తి చేయడమే కాక, ఈ డిసెంబర్ నాటికి తక్కిన యూనిట్లు పూర్తి చేసేందుకు ముందుకు వెళుతున్నట్లు తెలిపారు .విద్యుత్ యూనిట్ పనులు ఆలస్యం కావడం వల్ల ప్రజలపై పడే భారాన్ని తగ్గించాలని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. విద్యుత్ ఉత్పదనతో పాటు, వైటిపిఎస్ లో అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ఏర్పాటు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రి, అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేస్తున్నామని, సిబ్బందికి క్వార్టర్స్ కట్టిస్తున్నామని, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. రహదారులు దెబ్బ తినకుండా సిసి రోడ్డు పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. భూములు కోల్పోయిన వారికి గత ప్రభుత్వం పరిహారాన్ని గాలికి వదిలేస్తే తాము ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి ఉద్యోగాలు, పునరావాస కల్పన చేస్తున్నమని, పులిచింతల కింద చిట్యాల మండలంలో నష్టపోయిన రైతులకు కూడా ఉద్యోగాలు ,పరిహారం అందజేస్తున్నట్లు వెల్లడించారు.

శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ ,నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, హైడల్ డైరెక్టర్ బాలరాజు, కోల్ డైరెక్టర్ నాగయ్య, థర్మల్ డైరెక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి ,జెన్కో సివిల్ డైరెక్టర్ అజయ్, జెన్కో హెచ్ఆర్ డైరెక్టర్ వి. కుమార్ రాజు తోపాటు, వైటీపీఎస్ పర్యవేక్షక ఇంజనీర్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# భక్తి కవిత్వానికి సజీవ రూపం

శ్రావణ శుక్ల నవమి... తెలుగు ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతిలో ఒక పవిత్రమైన గుర్తింపును కలిగిన రోజు. ఈ రోజు, తెలుగు సాహిత్యపు భక్తి కవిత్వానికి శ్రీరామరక్ష వలె నిలిచిన తరిగొండ వెంగమాంబ (20 ఏప్రిల్ 1730 – 21 ఆగస్టు 1817), శ్రావణ శుద్ధ నవమి వర్ధంతి సందర్భంగా, ఆమె సాహిత్య సేవను, ఆధ్యాత్మిక తపోబలాన్ని, సామాజిక ధైర్యాన్ని స్మరించుకోవడం అనివార్యం. ఆమె జీవిత ధారలు భక్తి, ధర్మం, సాహిత్యం అనే మూడు నదుల సంగమంగా కళకళ లాడింది. ఆమె తన రచనలతోనే కాదు, తన జీవన శైలితోనూ సమాజానికి ఒక మార్గదర్శిని అయ్యారు. 1730లో చిత్తూరు జిల్లాలోని తరిగొండ గ్రామంలో జన్మించిన వెంగమాంబ చిన్ననాటి నుంచే ఆధ్యాత్మికత పట్ల ఆకర్షణ కలిగి ఉండేవారు. సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినా, లౌకిక జీవితాన్ని విస్మరించి, పరమాత్మపై అఖండ నమ్మకంతో జీవించారు. బాల్యంలోనే వివాహం జరిగినప్పటికీ, ఆమె భర్తపై మమకారం కన్నా వేంకటేశ్వరుని మీదే ఆమె మనస్సు నిలిచింది. భర్త మృతి చెందిన తరువాత తన జీవితాన్ని పూర్తిగా స్వామివారి సేవకు అంకితం చేశారు. అప్పటి సమాజం ఆమె ధర్మ నిష్ఠ, దైవ సేవా ప్రవృత్తికి అడ్డంకులు సృష్టించినా, ఆమె నిబద్ధత పట్ల మాత్రం అడ్డంకి కలగ లేదు. సమాజపు విమర్శల మధ్య దైవాను బంధంతో ముందుకు సాగిన ఆమె జీవితం ఒక శక్తివంతమైన స్ఫూర్తి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారు ఆమె భక్తిని అంగీకరించి కలలో ప్రత్యక్షమై స్వయంగా తిరుమలకు రావాలని ఆదేశించినట్లు పురాణ కథనాలు పేర్కొంటాయి. స్వామివారి ఆజ్ఞను శిరసావహించి, ఆమె తిరుమల కొండపై అడుగుపెట్టి, స్వామి దర్శనానికై తన జీవితాన్ని అంకితం చేశారు. ఆలయ అధికారులు మొదట ఆమెకు నిరాకరించినా, ఆమె తపస్సుతో కూడిన భక్తి తేజం ముందు వారు మోకరిల్లారు. ఆలయ వెలుపల ఒక గుహలో నిరాడంబరంగా జీవిస్తూ, నిత్య సేవలు, అన్నదానాలు, సంగీత కీర్తనలతో తన జీవనాన్ని అంకితం చేసిన ఆమె, తిరుమల నిత్య వాసిగా మారారు. ఆమెపై శ్రీవారి అనుగ్రహం ఎంత దూరం వ్యాపించిందంటే, ఆలయంలో రాత్రివేళ ఏకాంతసేవ అనంతరం వెంగమాంబకు తాంబూల ప్రదానం చేసే సంప్రదాయం కూడా ఆవిర్భవించింది. ఇది నేటికీ కొనసాగుతున్న పూజానుష్ఠానం. వెంగమాంబ రచనలు భక్తి కవిత్వానికి గాఢతను, గాంభీర్యాన్ని చేకూర్చాయి. భగవద్భక్తి, శ్రీవారి వైభవం, ఆత్మవిశ్వాసం, నమ్మకం అనే భావాలన్నింటిని అత్యంత హృద్యంగా వ్యక్తీకరించిన ఆమె రచనలు ఆధ్యాత్మికతకు మాత్రమే కాకుండా, సాహిత్య చరిత్రకూ విలువైన సంపదగా నిలిచాయి. ఆమె రచనలలో యక్షగానాలు, ఆధ్యాత్మిక గేయాలు, పద్య కృతులు, పద్య కావ్యాలు, ద్విపద కావ్యాలు, తాత్విక కావ్యాలు వంటి వివిధ సాహితీ ప్రక్రియలు దర్శనమిస్తాయి. తాత్విక కావ్యాలలో రాజయోగా మృతసారం గొప్పగా పేరు పొందింది.నృసింహ విలాసము, విష్ణు పారిజాతము, చెంచు నాటకం, శ్రీ రుక్మిణీ నాటకం, బాలకృష్ణ నాటకం, జల క్రీడా విలాసం, ముక్తి కాంత విలాసం మొదలయిన యక్ష గానాలను అద్భుతంగా లిఖించారు. వాసిష్ఠ రామాయణం, రమా పరిణయం, ద్విపద భాగవతం వంటి కావ్యాలను దేశీ ఛందస్సు రూపమయిన 'ద్విపద'లో వ్రాశారు. 'శ్రీకృష్ణ మంజరి' స్తుతి కావ్యాన్ని 'భక్త సంజీవని' పత్రికలో 1929 జనవరిలో ముద్రించారు. నృసింహ శతకంలో 103 పద్యాలను . 'దరికొండ నృసింహ దయా పయోనిధీ' అనే మకుటంతో రాసారు. ఆమె రచనలు, ఆమె లోకోత్తర ఆధ్యాత్మిక భావావేశానికి ప్రత్యక్ష సాక్ష్యాలు. వెంగమాంబ రచనల శైలిలోని ప్రత్యేకత ఏమిటంటే, అవి శైలీ బద్ధంగా ప్రాసలతో, అలంకారాలతో నిండి ఉన్నప్పటికీ సామాన్య భక్తుడికి అర్థమయ్యేలా ఉంటాయి. ఆమె పద్యంలో ప్రవహించే అనుభూతి, వినిపించే సంగీతం వలె మధురంగా ఉండేది. అంతేకాక, ఆమె రచనల్లో భక్తి శృంగారంతో సమన్వయమై, భక్తుని భగవంతునిపై ప్రేమను, పరాకాష్ఠ లోని పూర్ణ సమర్పణను ఉదాత్తంగా ప్రతిబింబిస్తుంది. ఆమెపై సాంప్రదాయవాదుల విమర్శలు ఎదురైనా, ఆమె వాటిని ధైర్యంగా ఎదుర్కొని, తిరుపతి దేవస్థాన సంప్రదాయాలలో తాను ఏర్పరచిన ముద్రను శాశ్వతంగా నిలిపారు. తిరుమలలో ఆమె పేరు మీద ఏర్పాటు చేసిన వెంగమాంబ మఠం, ఆమెకు కలిగిన గౌరవానికి ప్రతీక. ప్రతి సంవత్సరం శ్రావణ శుక్ల నవమి రోజున తిరుమలలో ఆమెకు ఘనంగా నిర్వహించే వర్ధంతి ఉత్సవాలు, ఆమె సాహిత్య పట్ల, ఆధ్యాత్మికత పట్ల సమాజం కలిగిన గౌరవాన్ని ప్రతిబింబిస్తాయి. వెంగమాంబ జీవితం మనకు చెప్పే ముఖ్యమైన సందేశం ఏమిటంటే, ఒక మహిళకు సామాజిక ఆంక్షలు ఎంతెంత ఉన్నా, ఆత్మ బలంతో, దైవ నిష్ఠతో, సాహిత్య నైపుణ్యంతో ఆమె ఎలా శాశ్వత స్థానం సంపాదించగలదో ఆమె ఉదాహరణ. ఆమె జీవితం ఒక మార్గదర్శిని మాత్రమే కాకుండా, మన జీవన విధానంలో భక్తికి ప్రాధాన్యం కల్పించాలన్న బోధన. ఈ శ్రావణ శుక్ల నవమి సందర్భంగా తరిగొండ వెంగమాంబను స్మరించుకోవడం అంటే కేవలం ఒక మహనీయురాలిని గుర్తించడమే కాదుబీ ఆమె సాహిత్యాన్ని చదవడం, ఆధ్యాత్మిక భావనలను మన జీవనంలో అనుసరించడం, సమాజానికి ఏవిధంగా నిష్కామ సేవ చేయాలో గ్రహించడం. ఆమె వెలిగించిన భక్తి దీపం, తెలుగు భాషా పూజారులకు మార్గదర్శిగా శాశ్వతంగా వెలుగులీనుతూ ఉంటుంది.

# జాతీయ పతాక రూపకర్త

భారతీయులు సగర్వంగా, సగౌరవంగా తలెత్తి వందనం చేసే, భారత సార్వభౌమా ధికారానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య. స్వాతంత్ర్య సమరయోధునిగా, వ్యవసాయ, భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా, జపనీస్ భాషా బోధకునిగా, చిత్రకారునిగా, వివిధ దేశాల పర్యాటకునిగా, బహుముఖ ప్రజ్ఞ కలిగిన వెంకయ్యను భారతీయులంతా గుర్తు చేసుకోవాల్సిన సందర్భం అనివార్యం. 1878 ఆగస్టు 2న కృష్ణాజిల్లా పెద్ద కళ్ళేపల్లెలో, జన్మించిన వెంకయ్య, భట్లపెనుమర్రిలో విద్యాభ్యాసం ముగించుకొని, తన 19 వ ఏట ముంబై వెళ్లి సైన్యంలో చేరారు. మద్రాసులో ప్లేగు ఇనస్పెక్టరు శిక్షణ పూర్తి చేసి, కొంతకాలం బళ్లారిలో ప్లేగ్ ఇనస్పెక్టరుగా పనిచేసారు. అతని జ్ఞాన దాహం అంతులేనికి. శ్రీలంక వెళ్ళి కొలంబోలోని సిటీ కాలేజీలో పొలిటికల్ ఎకనమిక్స్ ప్రత్యేక విషయంగా చదివి కేంబ్రిడ్జ్ సీనియర్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. కొంతకాలం రైల్వేలో గార్డుగా పనిచేసాడు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి లాహోర్ లోని డి.ఎ.వి. కాలేజీలో చేరి, సంస్కృతం, ఉర్దూ, జపాన్ భాషల్లో మంచి పాండిత్యం సంపాదించారు. జపాన్ భాషలో అనర్గళంగా మాట్లాడే వెంకయ్య గారిని "జపాన్ వెంకయ్య" అని పిలిచేవారు. 1899 – 1902 మధ్య డచ్ సైన్యానికి వ్యతిరేకంగా, దక్షిణాఫ్రికాలో బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్కడే ఆయనకు స్వాతంత్రోద్యమ నిర్దేశకులు, భావిభారత జాతిపిత మహాత్మా గాంధీతో పరిచయం ఏర్పడింది. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీని కలిశారు. గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచింది. భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా మైకా, వజ్రాలపై ఆయన విస్తృత పరిశోధనలు జరిపారు. స్వదేశం వస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్థాన్ లు చూచి వచ్చారు. గాంధీజీ పరిచయం అయిన నాటి నుండి జాతీయ జెండా ఎలా ఉండాలనే సమస్యనే తన అభిమాన విషయంగా పెట్టుకొని, దాని గురించి దేశంలో ప్రచారం ప్రారంభించారు. 1913 నుండి ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరై, నాయకులందరితోనూ జాతీయ పతాక రూపకల్పన గురించి చర్చలు జరిపారి. 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు. 1916 లో "నీడ్ ఫర్ నేషనల్ ఫ్లాగ్" పేరున 30 నమూనాలతో జాతీయ పుస్తక రచన గావించారు. ఈ గ్రంథానికి అప్పటి వైస్రాయ్ కార్యనిర్వాహక సభ్యుడైన కేంద్రమంత్రి సర్ బి.ఎన్.శర్మ ఉత్తేజకరమైన పీఠిక రాశారు.1916లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో వెంకయ్య తయారు చేసిన జాతీయ జెండానే ఎగుర వేశారు. 1919లో జలంధర్ వాస్తవ్యులైన "లాలా హన్స్ రాజ్" మన జాతీయ పతాకంపై రాట్న చిహ్నముంటే బాగుంటుందని సూచించగా గాంధీజీ దాన్ని అంగీకరించారు. 1921లో అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు బెజవాడలో జరిగాయి. గాంధీజీ వెంకయ్యను ఆ సమావేశానికి పిలిపించి కాషాయం, ఆకుపచ్చ రంగులు కలిగి, మధ్య రాట్నంగల ఒక జెండాను చిత్రించమని కోరారు. మహాత్ముడు సూచించిన ప్రకారంగానే, ఒక జెండాను సమకూర్చాడు వెంకయ్య. అనంతరం వచ్చిన ఆలోచనల మేరకు, సత్యం, అహింసలకు ప్రత్యక్ష నిదర్శనమైన, తెలుపు రంగు కూడా ఉండాలని గాంధీజీ అభిప్రాయ పడగా, వెంకయ్య ఆ జెండాలో అదనంగా తెలుపు రంగును చేర్చి, నేటి త్రివర్ణ పతాకాన్ని దేశానికి ప్రసాదించారు. "మడత పెడితే పిడికెడే కానీ, కోటానుకోట్ల భారతీయుల ప్రియ వస్త్రం"గా "గాంధీజీ"చే, వెంకయ్య రూపకల్పన చేసిన జాతీయ పతాకం ప్రశంసా పాత్రమైంది. 1947, జూలై 22 వ తేదీన భారత రాజ్యాంగ సభలో నెహ్రూ జాతీయ జెండా గురించి ఒక తీర్మానం చేస్తూ, మునుపటి త్రివర్ణ జెండాలోని రాట్నాన్ని తీసేసి, దాని స్థానంలో అశోకుని ధర్మచక్రాన్ని చిహ్నంగా ఇమిడ్చారు. చిహ్నం మార్పు తప్పితే పింగళి వెంకయ్య రూపొందించిన జెండాకు నేటి జెండాకు తేడా ఏమీ లేదు. అశోకుని ధర్మచక్రం మన పూర్వ సంస్కృతికి సంకేతం. పింగళి వెంకయ్య 1906 నుంచి 1922 వరకు భారత జాతీయోద్యమం లోని వివిధ ఘట్టాలలో పాల్గొన్నారు. వందేమాతరం, హోమ్‌రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమంలాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా ఉన్నారు. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఆయన బెంగుళూరు, మద్రాసు లలో "రైల్వే గార్డు"గా పనిచేశారు. ఆ తరువాత కొంత కాలము బళ్లారిలో "ప్లేగు అధికారి"గా ప్రభుత్వ ఉద్యోగము చేశారు. వెంకయ్యలో ఉన్న దేశభక్తి ఆయనను ఎంతో కాలము ఉద్యోగము చేయనివ్వలేదు.1906 నుండి 1922 వరకు జాతీయోద్యమాలతో పాటు మునగాల పరగణా నడిగూడెంలో జమీందారు రాజా బహదూర్ నాయని రంగారావు కోరిక మేరకు, నడిగూడెంలో నివాసముండి, పత్తి మొక్కలలోని మేలు రకముల పరిశోధనలో వినియోగించారు. నడిగూడెంలో వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించాడు. ఈ పరిశోధనలలో "కంబోడియా పత్తి" అను ఒక ప్రత్యేక రకమైన పత్తి మీద విశేష కృషి చేశారు. అయితే వెంకయ్య జీవిత చరమాంకం దయనీయ స్థితిలో ముగిసింది.1960 లో భారత ప్రభుత్వం భూగర్భ ఖనిజాలు సంస్థ సలహాదారునిగా వెంకయ్యకు ఇచ్చే గౌరవ వేతనాన్ని సైతం నిలిపి వేసింది. వృద్ధాప్యంలో ఆర్థిక బాధలు ఆయనను చుట్టు ముట్టాయి. మిలటరీలో పని చేసినందుకు విజయవాడ చిట్టినగరులో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో, ఆయన గుడిసె వేసుకొని దారిద్ర్య జీవితాన్ని గడపవలసి వచ్చింది. జీవితాంతం దేశం కొరకు, స్వాతంత్ర్యం కొరకు పోరాడిన వెంకయ్య చివరి రోజుల్లో తిండికి కూడా మొహం వాచి, నానా అగచాట్లు పడినట్లు ' త్రివేణి ' సంపాదకులు డా. భావరాజు నరసింహారావు పేర్కొన్నారు. అంతిమదశలో విజయవాడలో డా. కె.ఎల్.రావు, డా.టి.వి.ఎస్.చలపతిరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు మున్నగు పెద్దలు 1963 జనవరి 15న వెంకయ్యను సత్కరించి, కొంత నిధిని అందించారు. కన్నుమూసే ముందు ఆయన చివరి కోరికను వెల్లడిస్తూ " నా అంత్య దశ సమీపించింది. నేను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని నా భౌతిక కాయంపై కప్పండి. శ్మశానానికి చేరిన తర్వాత ఆ పతాకం తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టండి. ఇది నా తుది కోరిక " అన్నారు. ఆత్మాభిమానానికి మారుపేరైన వెంకయ్య, కడు పేదరికాన్ని అనుభవిస్తూ, 1963 జూలై 4న విజయవాడలో తుది శ్వాస వదిలారు. 1964 లో జూలైలో నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, వెంకయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించినా, విజయవాడ గాంధీ హాల్ నందు విగ్రహావిష్కరణ జరిగినా, భారతీయులు ఆచంద్ర తారార్కం గుర్తుంచు కోవలసిన పింగళి వెంకయ్యకు... రావలసిన గౌరవం రాకపోవడం నిజంగా బాధాకరం. గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి ఆయన దర్శన భాగ్యం ప్రజలకు లభింపజేసి, కొంతలో కొంతైనా ప్రజలకు గుర్తుండేలా చేసింది.

# నటనకు భాష్యం చెప్పిన బళ్ళారి రాఘవ

తెలుగు నాటక రంగ చరిత్రతో మహా నటుడు బళ్ళారి రాఘవ కు విడదీయరాని బంధం సంబంధం అనుబంధం ఉన్నాయి. తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినమైన తెలుగు నాటక రంగ దినోత్సవ దినమే బళ్ళారి రాఘవ వర్ధంతి దినం కావడం యాదృచ్ఛికం. రాఘవ 1880 ఆగస్టు 2న అనంతపురం జిల్లా, తాడిపత్రిలో శేషమ్మ, నరసింహాచార్యులు అనే పుణ్య దంపతకులకు శ్రీ వైష్ణవ కుటుంబంలో జన్మించారు. వీరి ఇంటి పేరు తాడిపత్రి, కానీ బళ్లారిలో స్థిరనివాసం ఏర్పరచుకోవటం వలన బళ్ళారి రాఘవగా ప్రసిద్ధులయ్యారు. రాఘవకు తల్లిదండ్రులు పెట్టిన పేరు బసప్ప. వైష్ణవ మతాచారం ప్రకారం పేరు చివర ఆచార్యులుంటుంది. ఆయనను అందరూ ప్రేమగా రాఘవ అని పిలిచేవారు. అలా ఆయన కాలక్రమేణా బళ్ళారి రాఘవాచార్యులుగా ప్రఖ్యాతి గాంచారు. బళ్ళారి లో ప్రాథమిక మాధ్యమిక విద్య ను పూర్తిచేసి, మద్రాసులోని క్రిష్టియన్ కళాశాల నుండి పట్టభద్రులయ్యారు. తర్వాత న్యాయశాస్త్రాన్ని కూడా అభ్యసించారు. మద్రాసులోనే న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. అచిరకాలంలో నేక్రిమినల్ లాయర్ గా పేరు ప్రఖ్యాతులు, విశేష ధనాన్ని కూడా ఆర్జించారు. ఆ రోజుల్లో ఉన్న ఆంగ్ల ప్రభుత్వం, వీరి ప్రజ్ఞా పాటవాలను గుర్తించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించటమే కాకుండా 'రావు బహదూర్' అనే బిరుదుతో సత్కరించారు. చిన్నతనం నుండి నటన పట్ల అభిరుచి కలిగి, తన పన్నెండవ ఏటనుండే నటనను ప్రారంభించారు. చిన్నతనంలోనే, బళ్లారిలో వీరు షేక్స్పియర్ అనే సంస్థను స్థాపించి, ఆంగ్ల నాటక ప్రదర్శనలను జనరంజకంగా ప్రదర్శించారు. ఆ రోజుల్లో శ్రీ కోలాచలం శ్రీనివాసరావు గారికి బళ్లారిలో 'సుమనోరమ'అనే నాటక సంస్థ ఉండేది. మొదట్లో, శ్రీ రాఘవ ఆ సంస్థలోనే నాటక ప్రదర్శనలు ఇచ్చేవారు. ఆ సంస్థ తరపున రాఘవ నటించిన మొదటి నాటకం "సునందినీ పరిణయం" దానిలో రాఘవది 70 ఏళ్ల వృద్ధుని పాత్ర. అప్పటికి రాఘవ వయస్సు 27 ఏళ్లు మాత్రమే. ఆ ముదుసలి పాత్రలో చక్కగా నటించి ప్రేక్షకుల ప్రశంసలు పొందారు హరిశ్చంద్ర, బృహన్నల, పాదుకా పట్టాభిషేకం, సావిత్రి, రామరాజు చరిత్ర, రామదాసు, తప్పెవరిదీ?, సరిపడని సంగతులు మొదలైన వీరి నాటకాలను ప్రజలు ఇష్టపడి చూసేవారు. ప్రతినాయక పాత్రలైన హిరణ్యకశిప, దుర్యోధన, మాయలఫకీర్ మున్నగు పాత్రలను అత్యద్భుతంగా పోషించేవారు. నవరసాలనూ ఒకేసారి ముఖంలో చూపించగల దిట్టగా పేరొందారు. ఒకసారి దర్శకుడు పి. పుల్లయ్య చదువుకుంటున్న రోజుల్లో మద్రాసులో ఓ లండన్ థియేటర్ వారితో కలసి రాఘవ గారు షేక్స్పియర్ డ్రామాలో నటించారట. అప్పటికి విద్యార్థిగా ఉన్న పుల్లయ్య ఆ నాటకాన్ని చూసారట. సగం నాటకం పూర్తికాగానే గ్రీన్ రూంలోకి వెళ్లి, తనను తాను పరిచయం చేసుకొని, ఈ నాటకం నిండా బ్రిటిష్ నటుల హవాయే కనిపిస్తోంది , మీ పాత్ర తేలిపోతోందేమిటి?' అని రాఘవ గారిని అడిగారట. అప్పుడు రాఘవ గారు ' ఆఖరి సీన్ చూసి అప్పుడు రా!' అన్నారట. చివరి సీన్ పూర్తయింది. తెరపడింది. పుల్లయ్య గారు నేరుగా పోయి రాఘవాచార్యుల వారి పాదాలకు నమస్కరించారట! నాటకంకు వినోదమే ప్రధాన లక్ష్యం కాకూడదని, సంఘ దురాచారాలు, సంఘ సంస్కరణలను ప్రజలకు తెలియచేయటానికి, సామాజిక చైతన్యానికి ఉపయోగపడే ఒక గొప్ప ప్రక్రియగా నాటకాలను ప్రదర్శించాలని ఆయన చెపుతుండేవారు. శ్రీ లంక, ఇంగ్లాండ్, ఫ్రాన్సు, జర్మనీ, స్విట్జర్ లాండ్ లాంటి పలు విదేశాలను దర్శించి ఆయా దేశాల్లో భారతీయ రంగస్థల వైభవాన్ని గురించి పెక్కు ప్రసంగాలను చేసారు. 1928లో రాఘవ గారి ఇంగ్లాండ్ పర్యటనలో ఆయనకు జార్జిబెర్నార్డ్ షాతో పరిచయమైంది. రాఘవ ప్రతిభను కొనియాడుతూ బెర్నార్డ్ షా అన్న మాటలు, "మీరు భారత దేశంలో పుట్టారు, ఇంగ్లాండు లో పుట్టివుంటే షేక్స్ పియర్ అంత గొప్ప కీర్తిని పొందేవారు" అని ప్రశంసించారట. 1919లో బెంగుళూరులో రాఘవ నటించిన 'పఠాన్ రుస్తుం' నాటకాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ చూసి తన్మయత్వం చెంది, రాఘవ నటనా ప్రతిభను కొనియాడారు. 1927లో జ మహాత్మా గాంధీ... రాఘవ నటించిన నాటకాన్ని చూసి, ఆనందాన్ని పట్టలేక 'రాఘవ మహారాజ్ కి జై' అని పొగిరారట. బళ్ళారి రాఘవ నటుడిగా తెలుగులో ఎంత ఖ్యాతి గడించారో, కన్నడంలో కూడా అంత ప్రఖ్యాతిని గడించారు. రాఘవ నటించిన ఇంగ్లీషు నాటకాలను చూసినవారు ఆయన తెలుగు నటుడంటే ఎవరూ నమ్మలేరు. భాషలపై, భావ ప్రకటనలపై, హావభావాలలో ఆయనకున్న పట్టు అటువంటిది. ఆ రోజుల్లో స్త్రీలు రంగస్థల ప్రదర్శనలు ఇవ్వటానికి జంకేవారు. కారణాలు అనేకం ఉన్నాయి. వీరు స్త్రీలను రంగస్థలంపైన అభినయించటానికి ప్రోత్సహించారు. కొప్పరపు సరోజినీ, కొమ్మూరి పద్మావతి, కాకినాడ అన్నపూర్ణ లాంటి పలువురు స్త్రీ ప్రముఖులను రంగస్థలానికి పరిచయం చేసిన ఘనత బళ్ళారికే దక్కింది.బళ్ళారి చేత పరిచయం చేయబడిన కే. యస్. వాసుదేవరావు, బసవరాజు అప్పారావు, బందా కనకలింగేశ్వర రావు లాంటి గొప్ప వారు ప్రఖ్యాత నటులుగా పేరు తెచ్చుకున్నారు. 1936 లో శ్రీ హెచ్. యమ్. రెడ్డి గారి దర్శకత్వంలో వచ్చిన 'ద్రౌపదీ మాన సంరక్షణం' అనే సినిమాలో దుర్యోధన పాత్రను పోషించారు. ఆ పాత్రను అద్భుతంగా పోషించి ప్రజా బాహుళ్యంలో ఖ్యాతి గడించు కున్నారు. రైతుబిడ్డ, చండిక మొదలైన కొన్ని సాంఘిక చిత్రాలలో కూడా నటించారు. తరువాత కాలంలో మాస్టర్ తారానాథ్ అనే ఆధ్యాత్మిక గురువు ప్రభావం చేత, తుంగభద్రా నదీ తీరంలో తారానాథ్ గారు నిర్మించిన ఒక ఆశ్రమానికి భూరిగా విరాళం ఇవ్వటమే కాకుండా, ఆయన శిష్యరికంలో, ఆధ్యాత్మిక జీవనం సాగించారు. మహాకవి శ్రీశ్రీకి బళ్లారిలో సాన్నిహిత్యం ఉండేది. రాఘవ చివరి రోజుల్లో అనారోగ్యం చేత చిక్కి శల్యమై పోయారు. ఆయనను కలిసి, పరామర్శించ టానికి ప్రత్యేకంగా శ్రీశ్రీ బళ్ళారి వెళ్ళారు. ఆ సమయంలో, రాఘవ శ్రీశ్రీని, "ఇంత దూరం వచ్చారు కదా! హంపీ శిథిలాలు కూడా చూసిపోవచ్చు కదా!"అని అన్నారట. అందుకు శ్రీశ్రీ. మిమల్ని చూశాం కదా! ఇంక వాటిని ప్రత్యేకంగా చూడనవసరం లేదు అంటే వారు కడుపుబ్బ నవ్వు కున్నారట. రాఘవ సేవలకు గుర్తింపుగా ఆంధ్ర కళాప్రపూర్ణ బిరుదుతో ప్రజలు, సంస్థలు ఆయనను సత్క రించాయి. బళ్లారి రాఘవ జీవిత చరమాంకం వరకూ నటించి, అనారోగ్య కారణాలతో 1946 ఏప్రిల్ 16న తెలుగు కళామతల్లి ఒడిలో శాశ్వత నిద్రలోకి జారు కున్నారు.

## తాండూర్ ఐకేపీ ఎపిఎం బాధ్యతలు చేపట్టిన శ్యామల

తాండూర్ మండలంలో ఐకేపీనూతన ఎపిఎం గా గుర్రం శ్యామల గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె బెల్లంపల్లి నుంచి బదిలీపై తాండూర్ కు వచ్చారు. ఇంతకుముందు తాండూర్ లో పనిచేసిన పోమా నాయక్ ఆసిఫాబాదు బదిలీ అయ్యారు, బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఐకేపీ సిబ్బంది గుర్రం శ్యామల కు అభినందనలు తెలియజేశారు. తాను బృందంతో కలసి శ్రేయస్సు కోసం పని చేస్తానని ఈ సందర్భంగా శ్యామల తెలిపారు

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులోకి బర్లను తోలి నిరసన?

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లోకి బర్రెలను పంపించి నిరసన తెలిపారు. పోలీసులు అడ్డుకొని వెనక్కి పంపించారు. బాధితులు తెలిపిన ప్రకారం.. భూపాలపల్లి టౌన్ మంజూరు నగర్ కి చెందిన కూరాకుల ఓదెలు, లలిత దంపతులు పశుపోషణ చేస్తూ జీవిస్తున్నారు. స్థానికంగా ఉన్న వారి స్థలంలో ఇల్లు కట్టుకొని, బర్ల కోసం షెడ్డు వేశారు. వీరి ఇంటికి కొద్ది దూరంలో సింగరేణి స్థలం ఉంది. అక్కడి వరకు సీసీ రోడ్డు వేయాలంటే బర్ల కొట్టం అడ్డంగా ఉంది. అది ప్రభుత్వ స్థలంలో ఉందని ఓదెలు కుటుంబానికి నోటీసులు ఇచ్చి.. గురువారం పోలీసుల సహకారంతో మున్సిపల్ ఆఫీసర్లు షెడ్డును కూల్చేశారు.ఎందుకు కూల్చారని బాధితులు అడిగితే.. ఆఫీసర్లు ఎమ్మెల్యే పేరు చెప్పడంతో కోపంతో ఓదెలు దంపతులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులోకి తమ బర్లను తోలుకుని వెళ్లి నిరసన తెలిపారు.న్యాయం చేయకపోతే పురుగుల మందు తాగి చస్తామని మందు డబ్బాతో హెచ్చరించారు. పోలీసులు అడ్డుకుని ఓదెలు దంపతులను స్టేషన్ కు తరలించారు.నాకు తెల్వకుండా చేశారు: ఎమ్మెల్యే గండ్రమున్సిపల్ ఆఫీసర్లు బర్ల కొట్టాన్ని కూల్చివేసినది తనకు తెలియదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. షెడ్డును కూల్చివేయమని ఎవరికీ చెప్పలేదని, బాధ్యులైన ఆఫీసర్లపై చర్యలు తీసుకుని, ఓదెలు కుటుంబానికి న్యాయం చేస్తానన్నారు.

# ఆపరేషన్ సింధూర్ ఎవరు పాస్... ఎవరు ఫెయిల్

పహేల్గాం లో ఉగ్రవాదుల దాడి అనంతరం భారత్ సైన్యం పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉగ్రవాదుల స్థావరాలపై దాడి చేసి పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించాయి. ఆపరేషన్ సింధూర్ అని పేరుతో నిర్వహించిన ఈ దాడులతో పాకిస్తాన్ దాదాపు కాళ్ళ బేరానికి వచ్చింది.

అయితే ఈ విషయంలో మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి ఈ ఆపరేషన్ ఈ విధంగా నిర్వహించారు. పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాద శిబిరాలను దాడి చేసే సందర్భంగా పాకిస్తాన్ ఈ విధంగా స్పందించింది, అందుకు భారత్ ఎలా వాటిని తిప్పికొట్టిందనే విషయాలపై సుదీర్ఘంగా వివరించారు. అయితే కానీ ఈ విషయంలో లోక్ సభలో లోతుగా చర్చించాలని కాంగ్రెస్ పట్టుబట్టడం చర్చకు దారితీసింది. ఈ విషయంలో కాంగ్రెస్ ఆ ఆపరేషన్ కు సంబంధించి వివరాలను అడగడం లో తప్పేమీ లేదు. కానీ బహిరంగంగా ఈ విషయంపై చర్చించాలని పట్టుపట్టడం బీజేపీని ఇరుకున పెట్టాలని చేస్తున్న ప్రయత్నంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది.నరేంద్ర మోడీ సూటిగా మాట్లాడుతారు. ప్రతిపక్షాలను ఇరుకున పెట్టే విధంగా మాట్లాడుతారు. అవసరమైతే లోతైన విషయాలను బయటకు తీసి.. గత పరిణామాలను ప్రజల ముందు ఉంచుతారు. తద్వారా ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం లేకుండా చేస్తారు. అయితే అలాంటి మోడీ ఇప్పుడు వ్యవహరిస్తున్న తీరు.. మాట్లాడిన తీరు ప్రతిపక్షాలకు ఆయాచితమైన వరం లాగా మారిందని విశ్లేషకులు అంటున్నారు.పార్లమెంట్లో ఆపరేషన్ సిందూర్ పై చర్చ జరిగింది. ఈ చర్చలో పాకిస్తాన్ దేశాన్ని.. ప్రతిపక్షాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రంగా విమర్శించారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ దేశం యుద్ధంలో ఓడిపోయిందంటే కొంతమందికి బాధ కలుగుతుందని ప్రధాని ఆరోపించారు. దేశ ప్రజల ముందు ప్రతిపక్ష పార్టీ నాయకులు పాకిస్తాన్ దేశానికి వత్తాసు పలుకుతున్నారు అనే దిశగా సంకేతాలు ఇచ్చారు. కానీ నరేంద్ర మోడీ మాట్లాడిన తీరును చూస్తే వేరే విధంగా ఉంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గొప్పగా ప్రొజెక్ట్ చేసుకోలేకపోతోంది.ఆపరేషన్ సిందూర్ గురించి చర్చ జరిగినప్పుడు.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వేరువేరుగా కొన్ని ప్రశ్నలను లేవనెత్తారు. "యుద్ధాన్ని ఆపానని శ్వేత దేశం అధ్యక్షుడు చెబుతున్నారు. యుద్ధం ఎవరి ప్రమేయం వల్ల ఆపలేదని మీరు అంటున్నారు. అలాంటప్పుడు శ్వేత దేశ అధ్యక్షుడిని అబద్ధాలకోరు అని చెప్పవచ్చు కదా. ఈ పార్లమెంట్ వేదిక ముందు మీరు ఆ ప్రకటన చేస్తే దేశ ప్రజలు సంతోషిస్తారు కదా. దేశ ప్రధాని ఎటువంటి షరతులకు లొంగలేదని భావిస్తారు కదా. పైగా ఇటువంటి బలమైన నేత ప్రధానమంత్రిగా ఉండడాన్ని గొప్పగా అనుకుంటారు కదా.." అని రాహుల్, ప్రియాంక వ్యాఖ్యానించారు.వాస్తవానికి ప్రతిపక్షాలను విమర్శించడంలో.. పాకిస్తాన్ దేశాన్ని దుయ్యబట్టడంలో విజయవంతమైన ప్రధాని.. రాహుల్, ప్రియాంక అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయారు. పైగా యుద్ధాన్ని మధ్యలో ఆపిన ప్రధానిగా ఆయన అపకీర్తి మూటకటుకున్నారు..

ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నరేంద్ర మోడీని మరింత ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు.. ఇందిరా గాంధీ ధైర్యంలో 50 శాతం వంతు ఉంటే.. యుద్ధాన్ని నరేంద్ర మోడీ మధ్యలో ఆపే వారు కాదని పేర్కొన్నారు. రాహుల్, ప్రియాంక సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేని ప్రధాని.. ఉగ్రవాదం పై పోరులో చర్యలు తీసుకోకుండా ప్రపంచంలో ఏ దేశం కూడా భారత్ ను అడ్డుకోలేదని వ్యాఖ్యానించడం విశేషం.అమెరికా ఉపాధ్యక్షుడు మే 9న తనకు ఫోన్ చేశారని.. పాకిస్తాన్ అతిపెద్ద దాడి చేస్తుందని హెచ్చరించారని.. ఒకవేళ అలాంటి దాడికి వారు దిగితే మా చర్య తీవ్రంగా ఉంటుందని చెప్పానని మోడీ వివరించారు.. రాహుల్ గాంధీ విమర్శించారని, ప్రియాంక గాంధీ ప్రశ్నించారని కాదు గాని.. ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రధాని ఒక క్లారిటీ ఇస్తే దేశ ప్రజలకు కూడా మరింత స్పష్టత వచ్చేది. ఈ విషయంలో ప్రధాని ఎందుకనో అసలు విషయం దాస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు..ఈ ఆపరేషన్ లో భారత్ పై కూడా పాకిస్తాన్ ఎదురుదాడి చేసి జెట్ ఫైటర్స్ ను కూల్చివేసినట్లు ప్రచారం చేసుకోవడం సర్వసాధారణమే. అయితే ఎన్ని జెట్ ఫైటర్స్ మనం కోల్పోవాల్సి వచ్చింది, ఈ విషయంలో ట్రంప్ ఎందుకు జోక్యం కల్పించుకోవాల్సి వచ్చింది. ఆపరేషన్ ను ఆపేయాలని ట్రంప్ అన్న వెంటనే ఎందుకు ఆపాల్సివచ్చిందనే విషయాలపై వివరాలు తెలియచేయాలని కాంగ్రెస్ సభలో కోరింది.

ఈ ఆపరేషన్ తో చావుదెబ్బ తిన్న పాకిస్తాన్ ఇంకా ఒకటి, రెండు రోజులు యుద్ధం ఇలాగే కొనసాగితే తాము నామరూపాలు లేకుండా పోతామని గ్రహించి అమెరికా శరణు వేడినట్లు తెలుస్తోంది. దీంతో స్పందించిన ట్రంప్ ఇక ఆపరేషన్ ఆపివేయాలని ప్రధానిని కోరడం ఆ సమయంలోనే యుద్ధ విరమణ ప్రకటించడంతో ట్రంప్ కోరిక మేరకే యద్ధం ఆపారనే ప్రచారం జరిగింది. ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని, భారత్ పై ట్రంప్ ఆధిపత్యం ఏంటనే ప్రశ్న కూడా ఉత్పన్నమయ్యింది. ట్రంప్ చేయమంటే యద్ధం చేయడం, ఆపమంటే ఆపివేయడంలో ఆంతర్యం ఏమిటని కూడా చర్చ జరిగింది. చేయాలనుకున్న ఆపరేషన్ పూర్తిగా చేయకుండానే యుద్ధ విరమణ చేయడంపై కూడా అనుమానాలు వ్యక్తం అయ్యాయి.

ఇన్ కెమెరా లో చర్చిస్తే సరిపోతుందిదేశ భద్రతకు సంబంధించిన ఇలాంటి విషయాలపైలోక్ సభలోబహిరంగంగా కాకుండా అంతర్గత సమావేశం నిర్వహించి, ఇన్ కెమెరా లో చర్చిస్తే తప్పేమీ లేదు. యద్ధం వల్ల శత్రు దేశాన్ని ఏవిధంగా దెబ్బకొట్టారో వివరాలతో పాటు, మనం కూడా ఎంతవరకు నష్టపోయామో కూడా ప్రధాన విపక్ష నేతలకు తెలియచెప్పాల్సిన బాధ్యత కూడా ఉంది అనే వాదన కూడా వినిపిస్తోంది.రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ దృష్టి ప్రస్తుతం నోబెల్ శాంతి బహుమతిపై పడిందనే ప్రచారం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జరుగుతోంది. గతంలో అమెరికా అధ్యక్షులు పెద్దన్న పాత్ర పోషించి ఎలాగైతే నోబెల్ శాంతి బహుమతి గెలుచుకున్నరో అదే విధానం తాను అనుసరించి ప్రపంచ చరిత్రలో శాంతిదూతగా నిలిపోవాలని ట్రంప్ కు కొత్త ఆలోచన వచ్చిందని, అందులో భాగంగానే ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా తాను మధ్యవర్తిగా వ్యవహరించి, యుద్ధాన్ని ఆపేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాడని ఒక వాదన వినిపిస్తోంది. ఆ ప్రక్రియలో భాగంగానే భారత్ ? పాకిస్తాన్ ల మధ్య యుద్ధం ఆపివేయాలని తలంపుతో ఆపరేషన్ సింధూర్ విషయంలో ట్రంప్ జోక్యం చేసుకున్నట్లు చెబుతున్నారు.

ఈ మధ్యకాలంలో ఏ దేశాల మధ్య ఎక్కడ యుద్ధం జరిగినా ట్రంప్ ఆ యద్ధం ఆపడానికి ప్రయత్నం చేయడం, అందుకు అనుగుణంగా గ్లోబల్ గా ప్రచారం కూడా చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. గతంలో ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా ప్రోత్సహిస్తూ వారికి యుద్ధ సామాగ్రి చేరవేసి, దేశాల మధ్య యుద్ధకాంక్షను సొమ్ము చేసుకొన్న అమెరికా అధ్యక్షుడు ఇప్పుడు శాంతి వచనాలు పలికేందుకు కారణం అదే అని అంటున్నారు.

రెండు దేశాల మధ్య యుద్ధం జరగాలి, ఆ యుద్ధం తన ప్రమేయంతో విరమణ అయిందనే ప్రచారం చేసుకోవడం ట్రంప్ పనిగా పెట్టుకున్నారని కొంత మంది విశ్లేషిస్తున్నారు.ఏమైనా ఆపరేషన్ సింధూర్ ద్వారా ట్రంప్ లబ్దిపొందారనే వాదన వినిపిస్తోంది.

## సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నా స్పీకర్ నిర్ణయాన్ని గౌరవిస్తాం

హన్మకొండ సుప్రీం కోర్టు ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై ఇచ్చిన తీర్పు పై స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. మూడు నెలల లోపు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంపై స్పీకర్ గారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని మేమంతా వేచి చూస్తున్నారు. ఉప ఎన్నికలు వస్తాయా...రావా అని నిర్ణయించాల్సింది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా. బిఆర్ఎస్ పార్టీనో కేటీఆర్ ఓ కాదు. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేల కు మంత్రి పదవులు ఇచ్చి పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని ఉల్లంఘించింది బిఆర్ఎస్ పార్టీనే. స్పీకర్ ఏ నిర్ణయం తీసుకున్న గౌరవిస్తామని అన్నారు

## ధర్మస్థలలో బయిటపడుతున్న మృతదేహాలు మిస్టరీ కంటిన్యూ...

బెంగళూరు, ఆగస్టు 1,కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం 'ధర్మస్థల' మరణాల మిస్టరీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులకు కేసులో తొలి ఆధారం లభించింది. తవ్వకాల్లో భా గంగా శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాంతంలోని ఆరో పాయింట్ వద్ద మానవ అస్థిపం జర అవశేషాలను గుర్తించారు.ఇప్పటివరకు ఈ కేసులో బయటపడిన తొలి ఆధారం ఇదే కావడంతో కేసు దర్యాప్తులో ఉత్కంఠ పెరిగినట్టయింది. అస్థిపంజరం ఆనవాళ్లు చూ స్తుంటే అది ఒక పరుషుడివి అయి ఉండవచ్చని సిట్ అధికారులు భావిస్తున్నారు. అవశే షాలను ఫోరెన్సిక్ బృందం సేకరించి ల్యా చ్‌కు పంపించింది. ల్యాబ్‌లో పరీక్షించిన తర్వాత వాటి వివరాలు బయటికి రానున్నాయి. శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాం తంలో రెండు దశాబ్దాల్లో అనేక మంది మహిళలు, యువతుల శవాలను పూడ్చి పెట్టినట్టు ఒక మాజీ పారిశ్యుధ్య కార్మికుడు పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనం రేపింది. దీంతో ధర్మస్థల సాముహిక ఖనన కేసు దర్యాప్తును సిట్ ప్రారంభించింది. ఇప్పటికే మృతదేహాలు పూడ్చి పెట్టిన 15 అను మానిత ప్రదేశాలను పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే.పారిశుధ్య కార్మికుడి ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు మొదలుపెట్టిన సిట్ అధికారులు అతడిని వెంట తీసు కెళ్లి నేత్రావతి నది స్నానఘట్టానికి అవతలి వైపు ఉన్న ప్రాంతం నుంచి పరిశోధన ప్రారంభించారు. మృతదేహాలను పూడ్చిపెట్టనట్టుగా మొత్తం 13 చోట్లను అతడు గుర్తిం చగా.. ఆ ప్రాంతాల్లో తవ్వకాలు కొనసాగిస్తున్నారు.కాగా బుధవారం వరకు ఐదు ప్రదే శాల్లో మాన అవశేషాలకు సంబంధించిన ఆధారాలు లభించలేదని పోలీసు వర్గాలు ధ్రువీకరించాయి. తాజాగా ఆరో పాయింట్ వద్ద మృతదేహం అవశేషాలు బయటపడడంతో కేసులో కీలక పురోగతి లభించి నట్టయింది.దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవక్షేత్రం. గతంలో అక్కడ పనిచేసిన ఒక పారిశుధ్య కార్మికుడు 1998 నుంచి 2014 మధ్య ఇక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని.. వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అవన్నీ అనుమానాస్పద రీతిలో అ దృశ్యమైన వారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్టు అనుమా నాలు ఉన్నట్టు పేర్కొనడం సంచలనం కలిగించింది.మృతదేహాలను ఎవరు ఖననం చేయమన్నారు? వాటిని ఎవరి సహాయంతో తీసుకువెళ్లేవారు? తదితర ప్రశ్నలపై పారి శుధ్య కార్మికుడి నుంచి సిట్ అదికారులు వివరాలు అడిగి తెలుసుకుం టున్నారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

## పాకిస్తాన్ కు అమెరికా స్నేహహస్తం

న్యూఢిల్లీ, ఆగస్టు 1, (న్యూస్ పల్స్) 'మోదీ.. నా బెస్ట్ ఫ్రెండ్.. భారత్?అమెరికా మధ్య మంచి వ్యాపార సంబంధాలు ఉన్నాయి. సైనిక పరంగానూ పరస్పర సహకారం ఉంది. భారత్‌తో త్వరలో కీలక వాణిజ్య ఒప్పందం జరుగుతుంది' ఇవీ మొన్నటి వరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేశారు. కానీ ఇప్పుడు అదే ట్రంప్ నాలుక మడత పెట్టాడు. పాకిస్తాన్‌తో చేతులు కలిపి.. భారత్‌ను మరో దెబ్బ తీశాడు. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నిర్ణయం భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్య విధానాలు, ఇంధన భద్రతపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది.

ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పాకిస్తాన్‌లో 'విస్తారమైన చమురు నిల్వల' అభివృద్ధికి అమెరికా సహకరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఒప్పందం కోసం ఒక చమురు కంపెనీని ఎంపిక చేసే ప్రక్రియ కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడమే కాక, దక్షిణాసియా ఇంధన మార్కెట్‌లో ఆ దేశాన్ని బలోపేతం చేయవచ్చు' అని వ్యాఖ్యానించాడు. ట్రంప్ వ్యాఖ్యల్లో ఆసక్తికర అంశం ఏమిటంటే, పాకిస్తాన్ భవిష్యత్తులో భారత్‌కు ఇంధనం విక్రయించే అవకాశం ఉందని సూచించడం. ఈ వ్యాఖ్య భారత్?పాకిస్తాన్ సంబంధాల సంక్లిష్టత మరింత పెంచుతుంది. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇలాంటి వాణిజ్య సహకారం ఇప్పుడు చర్చనీయాంశమైంది.ట్రంప్ ఓ పిచ్చోడు.. ఇది ఎవరూ కాదనలేని నిజం. ఎందుకంటే ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియదు. రెండోసారి అధ్యక్షుడు అయ్యాక ఆయన తీసుకున్న నిర్ణయాలు ఇటు అమెరికన్లతోపాటు, అమెరికాలోని విదేశీయులను టెన్షన్ పెడుతున్నాయి. ఇక సుంకాల పేరుతో ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. తాజాగా భారత్‌పై 25 శాతం సుంకాలు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీనిని ప్రతీకార సుంకాలుగా పేర్కొన్నారు. ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తాయని ప్రకటించారు. ఈ నిర్ణయం ఫార్మాస్యూటికల్స్, ఉక్కు, అల్యూమినియం, టెక్స్‌టైల్స్ వంటి రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. మరోవైపు కేంద్రం కూడా ప్రతీకార సుంకాలను ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషిస్తోంది. ఈ తరుణంలో ట్రంప్ తీసుకున్న పాకిస్తాన్ అనుకూల నిర్ణయం.. భారత్?పాకిస్తాన్ సంబంధాలపై కొత్త ఒత్తిడిని తీసుకొస్తుంది. భారత్, పాకిస్తాన్ మధ్య ఇటీవలి ఉద్రిక్తతలు, ముఖ్యంగా జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి తర్వాత 'ఆపరేషన్ సిందూర్' వంటి సైనిక చర్యలు, ద్వైపాక్షిక సంబంధాలను మరింత దిగజార్చాయి. ఈ నేపథ్యంలో, పాకిస్తాన్‌తో అమెరికా చమురు ఒప్పందం భారత్‌కు భౌగోళిక?రాజకీయ సవాల్‌గా మారే అవకాశం ఉందిభారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు వినియోగదారు.. రెండో అతిపెద్ద ముడి చమురు దిగుమతిదారు. చమురు ధరలలో ఒక డాలర్ పెరుగుదల కూడా భారత ఆర్థిక వ్యవస్థపై వేల కోట్ల రూపాయల భారం వేస్తుంది. పాకిస్తాన్ నుంచి భారత్‌కు ఇంధన సరఫరా అనే ట్రంప్ ప్రకటన ఆచరణలో అంత ఈజీ కాదు. భారత్ ఇప్పటికే వెనిజులాలా, రష్యా వంటి దేశాల నుంచి చౌకగా చమురు కొనుగోలు చేస్తోంది. అయితే, వెనిజులాతో వాణిజ్యం చేసే దేశాలపై ట్రంప్ 25% సుంకాలు విధిస్తామని హెచ్చరించడం భారత్‌కు కొత్త సవాలుగా మారింది.ట్రంప్ ప్రతీకార సుంకాలు, పాకిస్తాన్‌తో ఒప్పందం భారత్‌కు ఆర్థిక, రాజకీయ సవాళ్లను తీసుకొస్తున్నాయి. అయినా భారత ప్రభుత్వం జాతీయ ప్రయోజనాలను రక్షించుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలను బలోపేతం చేయడం, ఆసియాన్, యూరోపియన్ యూనియన్ వంటి మార్కెట్లను అన్వేషిస్తోంది.

## కమలానికి పన్నీరు బైబై...

చెన్నై, ఆగస్టు1, (న్యూస్ పల్స్) మిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ పన్నీర్‌సెల్వం నేతృత్వంలోని అన్నాడీఎంకే క్యాడర్ హక్కుల పునరుద్ధరణ కమిటీ గురువారం బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. పన్నీర్‌సెల్వం, ఇతర ప్యానెల్ సభ్యులతో కలిసి జరిగిన విలేకరుల సమావేశంలో ప్రముఖ నేత, కమిటీ సలహాదారు పన్రుతి ఎస్ రామచంద్రన్ ఈ ప్రకటన చేశారు. "ఇకపై కమిటీ ఎన్డీఏలో భాగం కాదు" అని రామచంద్రన్ విలేకరులతో అన్నారు. ప్రజలతో మమేకం కావడానికి, కమిటీ స్థావరాన్ని బలోపేతం చేయడానికి పన్నీర్‌సెల్వం త్వరలో తమిళనాడులోని వివిధ ప్రాంతాలలో పర్యటిస్తారని ఆయన అన్నారు. రాజకీయ పరిస్థితిని బట్టి, భవిష్యత్తులో రాజకీయ పొత్తులపై తాము నిర్ణయం తీసుకుంటుందని రామచంద్రన్ అన్నారు. పన్నీర్ సెల్వం నాయకత్వంలో వాలంటీర్ల హక్కుల పునరుద్ధరణ కమిటీ ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజకీయ పరిస్థితి, భవిష్యత్తును పరిగణనలోకి తీసుకుని తాము నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌తో సంబంధాలను తెంచుకుంటున్నాం. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ నుండి వైదొలగడానికి గల కారణం దేశం మొత్తానికి తెలుస్తుంది. 2026 అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోకి తీసుకుంటే.. పన్నీర్ సెల్వం తమిళనాడు అంతటా పర్యటించి ప్రజలను, స్వచ్ఛంద సేవకులను కలుస్తారు. ప్రస్తుతం మేం ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోవడం లేదు. ఇకపై ఎప్పటికీ బిజెపి కూటమిలో భాగం కాము. భవిష్యత్తులో పరిస్థితిని బట్టి ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలో నిర్ణయిస్తాం రామచంద్రన్ స్పష్టం చేశారు.టీవలే అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం, ఓపీఎస్ బృందంతో కూడిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌తో పొత్తు పెట్టుకుంది. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉంటారని కూడా చెబుతున్నారు. ఇప్పటికే అన్నాడీఎంకే ఎవరిదిఅనే దానిపై ఎడప్పాడి పళనిస్వామి, పన్నీర్‌సెల్వం మధ్య విభేదాలు ఉన్నాయి. అందులో ప్రస్తుత అన్నాడీఎంకే జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామికి మద్దతుగా ఆదేశాలు జారీ చేసిన తర్వాత అన్నాడీఎంకేను మళ్ళీ కైవసం చేసుకునే లక్ష్యంతో ఓపీఎస్ బృందం ఎడప్పాడి పళనిస్వామికి వ్యతిరేకంగా మద్దతుదారులు, స్వచ్ఛంద సేవకులను సేకరిస్తోంది. దీని కారణంగానే నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌లో చేరిన అన్నాడీఎంకేతో కలిసి పనిచేయలేక ఓపీఎస్ బృందం అధికారికంగా పార్టీని విడిచిపెట్టింది.ఎన్డీయే నుంచి బయటికి వస్తున్నట్లు రామచంద్రన్ ప్రకటించే సమయంలో సెల్వం కూడా అక్కడే ఉన్నారు. కాగా, మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎన్డీయే నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించడం గమనార్హం. సీఎంతో చర్చల తర్వాత ఈ సంచలన నిర్ణయం తీసుకోవడం ఆసక్తికరంగా మారింది.

## పంచాయతీ కార్మికురాలిపై టీడీపీ నేత దాడి కార్మికుల నిరసన




మైలవరంలో పంచాయితీ లో పని చేస్తున్న కార్మికులపై దాడి జరిగి మూడు రోజులు అవుతున్న ఇంతవరకు టీడీపీ నేత కటారి ఉమామహేశ్వరావు అరెస్టు చేయకపోవడం నందిగామ మున్సిపల్ కార్మికులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసారు. ??ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె గోపాల్ మాట్లాడుతూ మైలవరం పంచాయతీలో పనిచేస్తున్న భవాని అనే కార్మికురాలుపై దాడికి తెగబడ్డ టిడిపి నేత కటారి ఉమామహేశ్వరరావు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

రోజువారి దినచర్యగా తన విధులలో హాజరైన పంచాయతీ కార్మికురాలు భవాని (40)ని చెత్తను వీధి వీధినా సేకరించే సమయంలో ఘటన జరిగింది. ??కారులో నుంచి దిగి వచ్చి రాగానే చంపలపై కొడుతూ కడుపులో తన్ని టిడిపి నేత కటారి ఉమామహేశ్వరరావు వీరంగం సృష్టించాడని ఆరోపించారు. ??తక్షణమే కటారి ఉమామహేశ్వరరావును అరెస్టు చేయాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మికులందరూ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సలికేటి నరేష్, కార్యదర్శి దాసవరపు సైదా, మహిళా నాయకురాలు పుట్ట మాణిక్యం, ఆకుల బేబీ, రుతుమ్మ, చిన్నమ్మాయి, కార్మికులు పాల్గొన్నారు...

### నాఫ్తాలిన్ వ్యాన్ బోల్తా? అధికారుల అప్రమత్తం

అంబేద్కర్ కోనసీమ తాటిపాక ఒ.ఎన్.జి.సి ప్లాంట్ నుండి కలకత్తా వెళుతున్న నాఫ్తాలిన్ ట్యాంకర్ ముమ్మిడివరంలో బోల్తా పడింది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని దొమ్మేటి వారిపాలెం వద్ద రోడ్డు పక్కన ఉన్న గోతిలోకి పడిపోయింది. 35 వేల లీటర్లతో ఉన్న ఈ ట్యాంకర్లో అత్యంత ప్రమాదకరమైన పేలుడు లిక్విడ్ ఉండటంతో అధికారులు అప్రమత్తమైయారు. వంద 100 మీటర్ల పరిధిలో గ్రామస్థులను వారి ఇళ్ల నుండి ఖాళీ చేయించారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారిని అప్రమత్తం చేసారు. ముమ్మిడివరం పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలంలోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

### శ్రమదానంలో పాల్గోన్న మీనాక్షి నటరాజన్

పరిగిలోని ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో శ్రమదానం కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కీ, స్థానిక ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత తదితరులు పాల్గోన్నారు.

### మందుబాబులకు వినూత్న శిక్ష కోర్టు పరిసరాలను శుభ్రం చేసిన నిందితులు

చీరాల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన పది మంది ముద్దాయిలకు చీరాల న్యాయమూర్తి కాత్యాయని గురువారం వినూత్నమైన శిక్ష విధించారు. ఈ నేరానికి వారికి మూడు రోజులు జైలు శిక్ష విధించిన న్యాయమూర్తి ఈ శిక్షలో భాగంగా మూడు రోజులపాటు కోర్టు ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. ఇందుకు ఒప్పుకున్న ముద్దాయిలు చీపురు చేతబట్టారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ బాబు వారి పనులను పర్యవేక్షించారు

### సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టు లో ఊరట లభించింది. సిఎం రేవంత్ పై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పెట్టిన కేసును హైకోర్టు కొట్టివేసింది. రిజర్వేషన్లపై సీఎం రేవంత్ చేసిన వాఖ్యల పై గురించి కాసం వెంకటేశ్వర్లు నాంపల్లి స్పెషల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ఆ కేసును కొట్టివేయాలని హైకోర్టులో సీఎం రేవంత్ క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు. రేవంత్ క్వాష్ పిటిషన్ కు హైకోర్టు అనుమతినిచ్చింది.

# స్పీకర్ కోర్టులోకి అనర్హత అంశం

హైదరాబాద్, ఆగస్టు1 భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్ లోకి వెళ్ళిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు గురువారం వెల్లడించిన తీర్పు పెద్ద ఆశ్చర్యం అనిపించలేదు. ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విధించాలని భారత రాష్ట్ర సమితి తెగ ఉత్సాహపడుతున్నప్పటికీ.. వారి ఉత్సాహానికి తగ్గట్టుగా సుప్రీంకోర్టు వేగంగా నడుచుకోలేకపోయింది. తన పరిధిలో తీర్పు మాత్రమే ఇచ్చింది. అంతిమంగా ఈ విషయంలో తాము ఏమీ చేయలేమని.. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. అంటే అంతిమంగా బంతిని స్పీకర్ కోర్టులో వేసింది.ఆ ఆరుగురు ఎమ్మెల్యేలపై స్పీకర్ సుప్రీంకోర్టు చెప్పినట్టుగా నిర్ణయం తీసుకుంటారా.. అది అసలు సాధ్యపడదు. గతంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు స్పీకర్ గా శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నప్పుడు భారత రాష్ట్ర సమితి టిడిపిని, కాంగ్రెస్ పార్టీని ఉతికి ఆరేసింది. అసలు శాసనసభలో ప్రతిపక్షం అనేది లేకుండా చేసింది. నిండు శాసనసభలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్.. "వాళ్లంతట వాళ్ళు మా పార్టీలోకి వస్తే మేము ఏం చేయగలం.. వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలను వారే కాపాడుకోవాలి" అని కేసీఆర్ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు అదే గులాబీ దళపతి ఆధ్వర్యంలో పార్టీ అనర్హత వేటు విధించాలని కోరుతోంది. దీనినే దెయ్యాల వేదాలు వల్లించడం అంటారేమో. రెండు పర్యాయాలు భారత రాష్ట్ర సమితి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడమే కాదు.. అంతకుముందు కాంగ్రెస్ వల్ల బాధిత పక్షం లాగా మారిపోయింది. దుగ్యాల శ్రీనివాసరావు వంటి ఎమ్మెల్యేలు వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాటి తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు.. అప్పట్లో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై భారత రాష్ట్ర సమితి ఈ స్థాయిలో గనుక ఆందోళన సాగిస్తే.. పరిస్థితి మరో విధంగా ఉండేదేమో.ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది కాబట్టి.. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని చెప్పింది కాబట్టి.. భారత రాష్ట్ర సమితి కోరుకున్నట్టుగా తెలంగాణ ప్రభుత్వ స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని ఆశించడానికి లేదు. ఎందుకంటే చట్టంలో లొసుగులు చాలానే ఉన్నాయి. పైగా స్పీకర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి. అలాంటప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా..ఆ ఆరుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. ఇప్పటికిప్పుడు ఉప ఎన్నికలు వస్తాయని.. అందులో గెలుస్తామని భారత రాష్ట్ర సమితి ఆశపడుతోంది గాని.. అలాంటి సన్నివేశం ఇప్పుడే కాదు ఇక ముందు కూడా జరగదు. ఎందుకంటే గత భారత రాష్ట్ర సమితి ఇతర పార్టీలో చెందిన ఎమ్మెల్యేలను ఏ విధంగా అయితే తమ పార్టీలో చేర్చుకుందో.. అదేవిధంగా తాము కూడా ఆ పార్టీ చెందిన ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఏతా వాతా భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాలో, తన అనుకూల మీడియాలో గొప్పగా చెప్పుకోవచ్చు.. కానీ అలాంటి అవకాశాన్ని రేవంత్ రెడ్డి ఇవ్వడు. ఇచ్చే అవకాశం కూడా లేదు. కొద్ది రోజులపాటు దీని గురించి గులాబీ నేతలు గాయిగత్తర చేస్తారు. ఇప్పుడెలాగూ స్థానిక ఎన్నికలు లేవు కాబట్టి.. భారత రాష్ట్ర సమితికి కాస్త టైంపాస్.. అంతే అంతకుమించి ఏమీ లేదు..

**వారికి నో ఎంట్రీ**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వారికి ఇక పార్టీలోకి అనుమతించే ప్రసక్తి లేదని చెబుతున్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలను ఇక మళ్లీ తిరిగి వచ్చినా తీసుకోకూడదని నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటీషన్ పై తీర్పు వెలువడి మూడు నెలల్లో తేల్చులాని స్పీకర్ ను ఆదేశించడంతో ఉప ఎన్నికలు వస్తాయని నమ్ముతున్నారు. ఉప ఎన్నికలు వచ్చినా, 2028లో జరిగే ఎన్నికల్లోనైనా ఈ పది మంది ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి తీసుకునే అవకాశం లేదని చెబుతున్నారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తు మీద గెలిచిన ఎమ్మెల్యేలు పది మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మొత్తం పది మంది చేరడంతో వారిపై బీఆర్ఎస్ నేతలు హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పీకర్ మూడు నెల్లలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలు... స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే ఎం సంజయ్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహీపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలు పార్టీ మారిన వారిలో ఉన్నారు. అయితే వీరిలో ఏ ఒక్కరికీ టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదే పదే చెబుతున్నారుఅయితే పది మంది ఎమ్మెల్యేలల్లో కొందరు తిరిగి బీఆర్ఎస్ లోకి రావడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈమేరకు మధ్యవర్తుల ద్వారా సంకేతాలు పంపించారట. బీఆర్ఎస్ లోనే తమకు గెలుపు కానీ, రాజకీయ భవిష్యత్ ఉంటుందని భావించిన పార్టీ నేతలు తిరిగి కారు పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అయితే కేసీఆర్ అంగీకరించినా కేటీఆర్ మాత్రం వారి తిరిగి చేరికకు అంగీకరించడం లేదు. మరొకవైపు మొహమాటంగా లేకుండా కేటీఆర్ మొహం మీదనే చెప్పేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. అధికారం కోల్పోయిన తర్వాత పార్టీని వదిలి పెట్టి వెళ్లిపోయిన వారిని తిరిగి తీసుకునేది లేదని, ఆ నియోజకవర్గాల్లో కొత్త వారికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు

# ఏఐతో రీ నోట్ బుక్

హైదరాబాద్, ఆగస్టు1, రీనోట్ ఏఐ నోట్ బుక్ డిజిటల్ రాతల్లో కొత్త విప్లవం తీసుకొచ్చింది. పుస్తకాలు డైరీలు పక్కన పెట్టి కొత్త టెక్నాలజీతో రాతలు మార్చేలా హైదరాబాద్‌కు చెందిన క్వాడ్రిక్ ఐటీ సంస్థ రూపొందించిన ఈ సరికొత్త రీనోట్ ఏఐ నోట్ బుక్ చూపురులను హౌరా అనిపిస్తుంది. ఈ రీనోట్ ఏఐ నోట్ బుక్ అనేది ఒక స్మార్ట్, రీయూజ్ పరికరం. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫిజికల్ రాతలను డిజిటల్ టెక్నాలజీతో కలిపి అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుంది. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి ంఎ-ఆధారిత రీయూజబుల్ నోట్ బుక్‌గా గుర్తించబడింది.ప్రస్తుతం ఢిల్లీ ఎక్స్ ఫోలో ఈ ఏఐనోట్ బుక్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 25 పేజీలు ఉండే ఈ పుస్తకాన్ని హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సుమన్ బాలబొమ్మ సృష్టించారు. టెక్నాలజీని ఉపయోగించి చేతిరాతను డిజిటల్ టెక్ట్స్‌గా మార్చే వినూత్న ఆలోచన ఆచరణలో పెట్టి అందర్నీ ఆశ్చర్య పరిచారుడు సుమన్. తాను రూపొందించిన పరికరం అందరికీ అందుబాటులో ఉండాలనే ఆలోచనతో దీని ధరను కూడా కేవలం రూ.999కే ఆయన అందుబాటులో ఉంచారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, ప్రొఫెషనల్స్, క్రియేటివ్ వ్యక్తులకు ఒక ఇదొక సంపూర్ణ సొల్యూషన్‌గా మారనుంది. ఈ సందర్భంగా సుమన్ బాబొమ్మ మాట్లాడుతూ.. ప్రస్తుతం టాప్ సిటీలు, ఇన్నోవేషన్‌ను ఇష్టపడే సంస్థలను టార్గెట్ చేసినా, త్వరలో చిన్న టౌన్లు, ప్రభుత్వ పాఠశాలలు, పల్లెటూళ్లకు కూడా దీన్ని తీసుకెళ్లాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం లోకల్ భాషల్లో ట్రైనింగ్ ఇస్తూ, అందరికీ ఈ టెక్నాలజీని పరిచయం చేస్తామన్నారు.రీ నోట్ కి దుబాయ్, జపాన్ వంటి దేశాల్లో జరిగిన టెక్ ఈవెంట్లలో సూపర్ రెస్పాన్స్ వచ్చిందని ఆయన తెలిపారు. జపాన్ ప్రభుత్వం సబ్సిడీ కూడా ఆఫర్ చేసినట్టు పేర్కొన్నారు. మన దేశంలో గూగుల్, కేంద్ర ఎ శాఖ కలిసి గుర్తించిన టాప్ 100 యాప్స్‌లో ఇదీ ఒకటి అని ఆయన తెలిపారు. ఇండియన్ టెక్నాలజీ ప్రపంచాన్ని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఇదే నిదర్శనమని సుమన్ చెప్పుకొచ్చారు.

# ఈ-కామర్స్ డెలివరీ సంస్థల స్టోర్లపై దాడులు..
# కుళ్లిపోయిన..పాడైన పదార్థాల అమ్మకం

హైదరాబాద్, ఆగస్టు1, హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు జెప్టో, స్విగ్గీ వంటి ప్రముఖ ఈ-కామర్స్ సంస్థల స్టోర్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఆహార భద్రతా నిబంధనలు పాటించకపోవడం, పరిశుభ్రత లోపించడంతో పాటు నాసిరకం వస్తువులు డెలివరీ అవుతున్నాయని ఫిర్యాదులు రావడంతో ఈ తనిఖీలు చేపట్టారు. స్టోర్లలో ఈగలు, దోమలు విపరీతంగా ఉండటం, సిబ్బంది పరిశుభ్రత పాటించకపోవడాన్ని అధికారులు గుర్తించారు. సేకరించిన ఆహార నమూనాలను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపారు. వినియోగదారులు ఆహారం కొనేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.ప్రస్తుత రోజుల్లో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ అనేది చాలా సాధారణమైపోయింది. సమయం లేకనో, వంట చేయడానికి బద్ధకించి కొందరు, లేదా కొత్త రుచులు ఆస్వాదించడానికి ఇంకొందరు ఇలా ఆన్‌లైన్‌లో ఆహారం ఆర్డర్ చేస్తున్నారు. అయితే.. ఈ సౌలభ్యంతో పాటు ఆహార నాణ్యత, పరిశుభ్రతపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఇటీవల కాలంలో దీనిపై పెరుగుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో, ఫుడ్ సేఫ్టీ అధికారులు రంగంలోకి దిగారు.తాజాగా.. హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లైన జెప్టో, స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, ఇన్‌స్టా మార్ట్, బిగ్ బాస్కెట్ల స్టోర్స్, డెలివరీ పాయింట్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. ఈ సంస్థల స్టోర్‌లలో ఆహార భద్రతా నిబంధనలు అస్సలు పాటించడం లేదని అధికారులు గుర్తించినట్లు సమాచారం.ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెడితే నాసిరకం వస్తువులు డెలివరీ అవుతున్నాయని జీహెచ్ఎంసీకి (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల ఆధారంగా.. నగరవ్యాప్తంగా 27 స్టోర్‌లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి.. 36 ఆహార నమూనాలను సేకరించారు. వీటిని తదుపరి పరీక్షల కోసం ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌కు పంపారు.తనిఖీలలో స్టోర్‌లలో ఈగలు, దోమలు విపరీతంగా తిరుగుతున్నట్లు అధికారులు గమనించారు. అంతేకాదు.. అక్కడ పనిచేసే సిబ్బంది ఎలాంటి ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించడం లేదని, పరిశుభ్రతకు అస్సలు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అధికారులు వెల్లడించారు. ఇది కస్టమర్ల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగించే అంశం.ఈ-కామర్స్ డెలివరీ సంస్థల స్టోర్లలోనే కాదు, ఇటీవల కాలంలో చాలా హోటల్స్, రెస్టారెంట్లలో కూడా పరిశుభ్రత పాటించకపోవడం అధికారుల తనిఖీల్లో వెలుగు చూస్తోంది. ఆహార పదార్థాల్లో కల్తీ కూడా పెరిగిపోతుండటం ఆందోళన కలిగించే విషయం. పాడైపోయిన వంట నూనెలు వాడటం, నిల్వ ఉన్న ఆహారాన్ని తిరిగి వేడి చేసి విక్రయించడం, రంగులు, హానికర రసాయనాలు వాడటం వంటివి జరుగుతున్నాయి.ఈ కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, ఫుడ్ పాయిజనింగ్, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి, వినియోగదారులు ఆహార పదార్థాలు కొనేటప్పుడు, ఆర్డర్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. నమ్మకమైన, పేరున్న రెస్టారెంట్లు లేదా స్టోర్ల నుంచే ఆహారాన్ని తీసుకోవాలి. అలాగే, డెలివరీ వచ్చిన ఆహారం నాణ్యత, ప్యాకింగ్ పరిశీలించుకోవాలి. ఏదైనా అనుమానం వస్తే, వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా ఇలాంటి మోసాలను అరికట్టవచ్చు. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందన్న విషయం మర్చిపోవద్దు.

# శరవేగంగా సాగుతున్న ఖైరతాబాద్ గణనాథుడి పనులు

హైదరాబాద్, ఆగస్టు 1, గణేష్ ఉత్సవాలు సమీపిస్తుండటంతో భాగ్యనగరంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. ఖైరతాబాద్ బడా గణేశుడు ఈసారి 'శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి'గా 69 అడుగుల ఎత్తులో దర్శనమివ్వనున్నాడు. విగ్రహ తయారీ పనులు వేగంగా జరుగుతున్నాయి. పర్యావరణ హితమైన మట్టి, సహజ రంగులతో విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. భారీ వర్షాల నుంచి రక్షణ కోసం ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేశారు. ఆగస్టు 27న వినాయక చవితి జరగనుండగా, లక్షలాది మంది భక్తుల కోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.గణేష్ ఉత్సవాలు దగ్గర పడుతుండటంతో.. భాగ్యనగరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటోంది. ఈ ఉత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచే ఖైరతాబాద్ బడా గణేశుడి విగ్రహ తయారీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సంవత్సరం భక్తులకు స్వామివారు ' శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి 'గా దర్శనమివ్వనున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ విగ్రహం 69 అడుగుల భారీ ఎత్తుతో రూపుదిద్దుకుంటుంది. ప్రస్తుతం మేకింగ్ పనులు జరుగుతున్నాయి. వీటి తర్వాత కలర్స్ విగ్రహానికి కలర్స్ వేయనున్నారు.ప్రతి సంవత్సరం వలే.. ఈ సారి కూడా మూడు నెలల ముందుగానే కర్రపూజతో విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిత్యం 50 మందికి పైగా శిల్పులు, కళాకారులు అహర్నిశలు శ్రమిస్తూ.. ఈ భారీ విగ్రహానికి ప్రాణం పోస్తున్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, మట్టి, సహజ రంగులు, కర్ర వంటి పర్యావరణ హితమైన పదార్థాలతో విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. ఇది నిమజ్జనం సమయంలో పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా చూస్తుంది.భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున.. పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. వర్షం నుంచి విగ్రహాన్ని, పనిముట్లను రక్షించడానికి ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్‌తో గణపతిని రూపొందించడం ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేకత. ఈ సంవత్సరం 'శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి' అనే పేరులోనే ప్రపంచ శాంతి, సామూహిక శక్తి అనే సందేశం దానిలో దాగి ఉంది.సంవత్సరాల మాదిరిగానే.. ఈ ఏడాది కూడా లక్షలాది మంది భక్తులు ఖైరతాబాద్ గణపతి దర్శనానికి తరలివచ్చే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని, భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేయాలని కమిటీ సభ్యులు, పోలీసులు ప్రణాళికలు రచిస్తున్నారు. భక్తుల రద్దీని నియంత్రించడానికి, సురక్షితమైన దర్శనాన్ని కల్పించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు.గణేష్ చతుర్థి రోజున విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం, అనంత చతుర్దశి నాడు నిమజ్జనం కోసం భారీ క్రేన్‌ల సహాయం తీసుకోనున్నారు. హుస్సేన్‌సాగర్‌లో సురక్షితమైన, పర్యావరణ హితమైన నిమజ్జన ప్రక్రియను పూర్తి చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ఈ సంవత్సరం వినాయక చవితి ఆగస్టు 27వ తేదీన జరుపుకోనున్నారు. ఇంకా దాదాపు నెల రోజుల సమయం ఉంది. ఆగస్టు 20వ తేదీ నాటికి దాదాపు పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఆ బ్యాగ్ లు నిషేధం

హైదరాబాద్, ఆగస్టు1, హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించడానికి జీహెచ్ఎంసీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే నగరంలో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి రానుంది. దీనిలో భాగంగా 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను నిషేధించేందుకు రెడీ అవుతున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో ఈ కార్యక్రమం మొదలు కానుంది. అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు మినహాయింపులు ఉంటాయని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం..హైదరాబాద్ వాసులకు జీహెచ్ఎంసీ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. ఈ నిర్ణయం గనక పటిష్టంగా అమలు చేస్తే ఇక భాగ్యనగరంలో ప్లాస్టిక్ కనుమరుగయ్యే అవకాశం ఉంది అంటున్నారు. ఇందుకోసం అధికారులు హైదరాబాద్‌లో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించేందుకు రెడీ అవుతున్నారు. ఇదే జరిగితే.. త్వరలోనే రాజధాని నగరంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం పూర్తిగా ఆగిపోనుంది. ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు గాను ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతుంది.దీనిలో భాగంగా భాగ్యనగరంలో త్వరలోనే 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను పూర్తిగా నిషేధించనున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో అతి త్వరలోనే ఈ కార్యక్రమం మొదలు కానుంది. గతంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. కానీ, అవి సరిగ్గా అమలు కాలేదు. ఇప్పుడు దీన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం జీహెచ్ఎంసీ ఏకంగా కొత్త చట్టాన్ని తీసుకురావడానికి రెడీ అవుతోంది.హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిషేధించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. దీని కోసం 2007 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ, ఇప్పటి వరకు అవి పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చలేదు. గతంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గాను.. రూ.5 వేల నుంచి రూ. లక్ష వరకు జరిమానా విధించేలా జీవోలు జారీ చేశారు. కానీ ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేయలేదు. ఈసారి మాత్రం నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని భావిస్తోన్న అధికారులు.. ఇందుకోసం జీహెచ్ఎంసీ చట్టాన్ని మార్చేందుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే.. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తారు. దీని ద్వారా హైదరాబాద్ నగరాన్ని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు లేని నగరంగా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారులు భావిస్తున్నారు. ప్లాస్టిక్ బ్యాన్ నిబంధనలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) వరకు అమలు చేయాలని యోచనలో ఉన్నారు. అయితే ముందుగా జీహెచ్ఎంసీ పరిధిలో.. ప్లాస్టిక్ బ్యాన్‌ను కఠినంగా అమలు చేయాలని భావిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటం, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చట్టంలో మార్పులు చేయనున్నారు.అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు ఈ ప్లాస్టిక్ వినియోగ నిషేధం నుండి మినహాయింపులు ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎగుమతి కోసం ప్రత్యేక ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్ తయారు చేసేవారికి, పాలు, పాల ఉత్పత్తుల ప్యాకింగ్ కోసం వాడేది, సీల్డు చేసిన వస్తువుల ప్యాకేజీలు, నర్సరీల వంటి అవసరాలకు ప్లాస్టిక్ వినియోగాన్ని అనుమతించనున్నారు. హైదరాబాద్‌లో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి వస్తే నగరంలో చాలా సమస్యలు తగ్గుతాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అభిప్రాయపడ్డారు. ప్రధానంగా నాలాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గి.. వరద సమస్యలు చాలా వరకు తగ్గుతాయని అంటున్నారు. అలానే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మినహాయింపులు ఉంటాయని కమిషనర్ తెలిపారు.

# కేసీఆర్ డైరక్షన్ లో కవిత...?

మెదక్, ఆగస్టు 1, కేసీఆర్ తో కేటీఆర్, హరీష్ రావు భేటీలో ఏం జరిగింది. ఏ విషయాలపై ప్రధానంగా చర్చ జరిగింది అనే విషయంలో ఆసక్తికరమైన వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.మిగతా విషయాలపై ఏం చర్చ జరిగినా, ప్రధానంగా జాగృతి అధ్యక్షురాలు, తన చెల్లెలు కవితపై చర్యలు తీసుకోవాలని కేసీఆర్ కు కేటీఆర్ అడిగారని, ఆ విషయంపై కేసీఆర్ ససేమిరా అనడంతో తండ్రి, కొడుకు మధ్య అభిప్రాయ బేధం నెలకొందని మీడియా కథనాలు రావడంతో తెరవెనుక ఏం జరుతుందని ఆసక్తికరమైన చర్చ ఊపందుకుంది. అది ఏ పరిస్తితులకు దారి తీస్తుందో అని పార్టీలో గందరగోళం ఆవరించింది.బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ స్టాండ్, స్థానిక సంస్థల ఎన్నికలకు ఏవిధంగా సంసిద్ధం కావాలి అనే విషయాలు చర్చించినట్లు తెలుస్తోంది. అయితే బీసీలకు 42 రిజర్వేషన్ సాధించే దిశగాకవిత 72 గంటల పాటు దీక్ష చేస్తానని ప్రకటించడంపై కూడా చర్చిస్తూ, పార్టీ నిర్ణయాల కన్నా ముందే కవిత దూకుడు ప్రదర్శించడంపై కేటీఆర్ కొంత అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి కొరకరాని కొయ్యగా మారిందని, ఆమె దూకుడుకు కళ్ళెం వేయకుంటే పార్టీలో గందరగోళం చోటు చేసుకుంటుందని, ఆమెపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్, కేసీఆర్ కు సూచించగా, ఆ విషయం తనకు వదిలివేయండి. మిగతా విషయాలు చూసుకోవాలని కేసీఆర్ చెప్పినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. అయితే కేసీఆర్ తన కూతురైన కవితను ఎందుకు వెనకవేసుకు వస్తున్నాడు, దీని వెనుక ఏదైనా వ్యూహరచన జరుగుతోందా అనే కోణంలో చర్చ జరుగుతోంది. కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చేనాటికి ముందునుంచే కవిత, కేసీఆర్ కు కూతురుగానే కాకుండా రాజకీయాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ వస్తున్నారు. పార్టీలో ఏ నిర్ణయమైనా, కవితకు తెలియకుండా జరగలేదని, పార్టీ టిక్కెట్లు ఇచ్చే విషయంలో కూడా కవిత చొరవ చూపడం, తన టీమ్ తో ఆశావహులపై సమాచారం తెప్పించుకొని, అభ్యర్థుల ఎంపికల్లో ప్రధాన భూమిక నిర్వహించేవారు. అలాంటి పరిస్థితి నుంచి తనను పార్టీలో ప్రాముఖ్యత తగ్గించేలా వ్యవహరించడంపై ఆమె కినుక వహించింది.కానీ కేసీఆర్ మాత్రమే తమ నాయకుడని, మిగతా వారెవరు తనకు లెక్కలోకి రారని అర్థమయ్యే రీతిలో మీడియాలో బహిరంగంగానే ఆమె మాట్లాడడం, కేసీఆర్ దేవుడని, కానీ ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయని ఆమె కామెంట్ చేయడం, ఆ విషయంలో పార్టీ ఆమెను ప్రశ్నించే ధైర్యం చేయలేకపోవడానికి కారణం కేసీఆర్ ఆమెకు అండగా ఉన్నారని చర్చ జరిగింది. గతంలో కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేయాలనే, సూచనలు, ప్రతిపాదనలను కూడా కేసీఆర్ ఒక మాటతో చర్చకు తెరదించారు. ఈ విషయంలో కూడా కవిత సూచన మేరకే కేసీఆర్ ఆ విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. కేసీఆర్ తీసుకునే ప్రతీ నిర్ణయం వెనుక కవిత ప్రమేయం ఉన్నట్లుగా ప్రచారం జరిగింది. అయితే కవిత స్వయం ప్రకటిత నిర్ణయాలు చేస్తుందా లేక కేసీఆర్ ఆమె వెనుక ఉండి నడిపిస్తున్నారా అనే అనుమానాలు పార్టీలో వ్యక్తమౌతున్నాయి.

# జగ్గయ్యపేట పట్టణంలో సిపిఐ భారీ ర్యాలీ

జగ్గయ్యపేట భారత కమ్యూనిస్ట్ పార్టీ యన్.టి.ఆర్ జిల్లా ద్వితీయ మహా సభలు సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు మహ్మద్ మన్సూర్ స్మారక స్థూపాన్ని రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆవిష్కరించారు.

తరువాత జగ్గయ్యపేట పట్టణంలో గల కోదాడ రోడ్డు లో ఆర్.టి.సి డిపో వద్ద నుండి యన్.టి.ఆర్ సర్కిల్ మీదుగా కమలథియేటర్, బస్టాండ్ మీదుగా బలుసుపాడు సెంటర్ పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభ వేదిక వరకు సిపిఐ పార్టీ భారీ ర్యాలీ చేపట్టింది.

ఈ ర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ,సిపిఐ యన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్,సిపిఐ జాతీయ నాయకులు అక్కినేని వనజా,మాజీ యం.యల్.సి జెన్ని విల్సన్,ఎఐవైయఫ్ జాతీయ కార్యదర్శి పరుచూరి రాజేంద్ర,జగ్గయ్యపేట సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు,ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్క్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నీలకంఠం ప్రసాద్,మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు,సహయ కార్యదర్శులు మాశెట్టి రమేష్, షేక్ కరీం,భోగ్యం నాగులు,మహ్మద్ అసదుల్లా మరియు వివిధ కార్మిక సంఘాల నాయకులు,పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నో బిజినెస్ అంటున్న వేమిరెడ్డి

నెల్లూరు, ఆగస్టు1, ఆయన నాన్ కాంట్రవర్సీ లీడర్. మంచి బిజినెస్ మెన్ కూడా. 2018 వరకూ ఆయనకు ఎలాంటి రాజకీయ వాసనలు లేవు. అందరి వారిగా ఉంటూ వచ్చిన వారు. కానీ ఆల్ ఆఫ్ సడెన్‌గా 2019లో వైసీపీ నుంచి ఎంపీ అయ్యారు. ఆ తర్వాత జగన్‌తో విబేధించి టీడీపీ గూటికి చేరి 2024లోనూ ఎంపీగా గెలిచారు. ఒకప్పుడు వైసీపీలో ఆయన ప్రత్యర్ధులుగా ఉన్నవారు..ఇప్పుడు వేమిరెడ్డి టీడీపీ ఉండటంతో డైరెక్ట్ అటాక్‌కు దిగుతూ అలిగేషన్స్ చేస్తున్నారు ఎంపీ గారు నొచ్చుకుంటున్నారు. నెల్లూరు జిల్లాలో అంగబలం, అర్ధబలం రెండూ జతకలసి టీడీపీకి అంది వచ్చిన అస్త్రంగా మారిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీకి టార్గెట్ అయ్యారు. వైసీపీలో ఒకనాటి ప్రత్యర్ధులంతా ఇప్పుడు ఆయనకు ఎదురు నిలిచి సవాల్ చేస్తుండటంతో ఎందుకొచ్చిన తలనొప్పి అంటూ ఎంపీగారు..పెద్ద డెసిషనే తీసుకున్నారట.అలిగేషన్స్ ఎక్కువైపోవడంతో నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 400 కోట్ల రూపాయలతో ఫ్యాక్టరీ పెట్టాలనుకున్న ఆలోచనను విరమించుకున్నట్లు ప్రకటించారు. 400 కోట్ల రూపాయల పెట్టుబడితో క్వార్జ్ ఫ్యాక్టరీ పెట్టి వెయ్యి మందికి ఉపాధి కల్పించాలని అనుకున్నానని, ప్రభుత్వాన్ని అనుమతులు అడిగానని చెప్పుకొచ్చారు. అక్రమ మైనింగ్ లేకుండా న్యాయబద్ధంగా క్వార్జ్ పరిశ్రమ నెలకొల్పాలని అనుకున్నట్లు చెప్తున్నారు.సొంత డబ్బుతో సేవ చేస్తుంటే తనపైనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన వాపోయారు. తనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదంటున్న ఆయన..ఎవరన్నా ఆసక్తి ఉన్న వాళ్ళు ఫ్యాక్టరీ పెట్టాలని వస్తే వారికి సహకరిస్తానంటున్నారు. అంతేకాదు క్వార్జ్ అంశంలోకి తనను లాగితే వాళ్ళ ఖర్మకి వదిలేస్తున్నా అని స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. మాటలు పడలేకే క్వార్జ్ బిజినెస్‌ను ఆపేస్తున్నట్లు ప్రకటించేశారు. వేమిరెడ్డి ఒక్కసారి గరం గరమై..నో బిజినెస్ అంటూ చేసిన వ్యాఖ్యలు సెన్సేషన్ అవుతున్నాయి. ఆయన స్వపక్షంలోని ఎదుటి పక్షంలోని ప్రత్యర్ధులు అందరికీ ఒకే మాటతో జవాబు చెప్పారా అన్న చర్చ సాగుతోంది.ఏ పార్టీతో సంబంధం లేకుండా బిజినెస్ చేసినప్పుడు అంతా బానే ఉంటుంది. ఏదైనా ఒక పార్టీకి దగ్గరగా ఉన్నప్పుడు లేక ఏదైనా ఓ పార్టీలో ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నప్పుడే సమస్య వచ్చి పడుతుంది. వేమిరెడ్డికి ఎంత మంచి వ్యాపారవేత్త అని పేరున్నా..సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేస్తున్నారని గుర్తింపు ఉన్నా.. రాజకీయాల్లో ఉన్నప్పుడు ప్రతిపక్షాల ఆరోపణలు కామన్. వైసీపీలోఉన్నప్పుడు టీడీపీ ఆయనను టార్గెట్ చేయొచ్చు.ఇప్పుడు ఆయన టీడీపీలో ఉన్నారు కాబట్టి వేమిరెడ్డి టార్గెట్‌గా వైసీపీ ఆరోపణలు చేస్తుంది. కానీ వేమిరెడ్డి టీడీపీ ఎంపీగా ఉంటూ..తనపై వస్తున్న ఆరోపణలు తట్టుకోకపోవడం చర్చకు దారితీస్తోంది. వ్యాపారవేత్తగా ఉన్నప్పుడు అన్ని పార్టీలతో మంచి రిలేషన్స్ ఉంటాయి. కానీ రాజకీయ రంగు అంటించుకుంటేనే విమర్శలు, ఆరోపణలు కామన్. జన్యూన్‌గా క్వార్ట్జ్ ఫ్యాక్టరీతో ప్రజలకు ఉపాధి కల్పించాలనుకున్నా..వైసీపీ చేసిన ఆరోపణల్లో నిజం లేదని చెప్పే ప్రయత్నం చేయొచ్చు.కానీ ఆల్ ఆఫ్ సడెన్‌గా క్వార్జ్ ఫ్యాక్టరీ నిర్మాణం ఆలోచనే విరమించుకోవడంతో.. ఎంపీగారు ఇంత సెన్సిటీవ్ అయితే ఎలా అని చర్చించుకుంటున్నారట పబ్లిక్. ఆరోపిస్తుంది ప్రతిపక్షమైనా నమ్మాల్సింది ప్రజలు కదా ఈ చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యారన్న టాక్ వినిపిస్తోంది. ఏదైనా వేమిరెడ్డి క్వార్జ్ బిజినెస్‌కు గుడ్‌బై చెప్పడం మాత్రం అటు ప్రతిపక్షంలో..ఇటు అధికార కూటమితో పాటు ప్రజల్లోనూ చర్చకు దారితీస్తోంది.

# కమలం వైపు ..వైసీపీ నేతలు

విజయవాడ, ఆగస్టు1, రాజకీయం చేయగలం. లేకుంటే చాలా కష్టం. అయితే అధికారంలో ఉన్నప్పుడు చాలా బ్యాలెన్స్ గా వెళ్లాలి. లేకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు పట్టిన గతే పడుతుంది. అధికారం ఉన్నప్పుడు కన్ను మిన్ను కానరాకుండా.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటారు. తీరా అధికారం కోల్పోయాక రాజకీయ ప్రత్యర్ధులకు టార్గెట్ అవుతారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరుగుతోంది అదే. అధినేత జగన్మోహన్ రెడ్డి మనమే అధికారంలోకి వస్తాం.. అందరి పని తేల్చుదాం అంటూ చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. గ్రౌండ్ రియాలిటీ షోలో తాజా మాజీలు ఉన్నారు. తాము చేసిన తప్పులు వారికి తెలుసు. అందుకే చట్టం తమ ఇంటి వరకు వస్తుందని ఎక్కువమంది భయపడుతున్నారు. సేఫ్ జోన్ లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు రెడ్ బుక్ వెంటాడుతోంది. ఎంతలా అంటే అదే బుక్ పై విమర్శలు చేస్తున్న వారు సైతం భయపడే అంత. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లాంటివారికే దిక్కులేదు. మన పరిస్థితి ఏంటన్న వారు ఉన్నారు. అనవసరంగా అప్పట్లో దూకుడుగా వ్యవహరించి ఇబ్బందులు తెచ్చుకున్నామన్నవారు ఉన్నారు. వాస్తవానికి లోకేష్ రెడ్డి బుక్ ను చాలా తేలిగ్గా తీసుకున్నారు. కానీ ఇప్పుడిప్పుడే ఒక్కొక్కరికి సీన్ అర్థం అవుతోంది. అప్పట్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ధీటుగా సమాధానం చెప్పేందుకు.. కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు లోకేష్ రెడ్ బుక్ రాస్తున్నట్లు ప్రకటించారు. అయితే అప్పట్లో లోకేష్ సైతం బాధితులే. ఒక మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగా, మాజీ మంత్రిగా పాదయాత్ర చేస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలు ఆయననే ఇబ్బంది పెట్టాలంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పుడే రెడ్ బుక్ రాసుకున్నారు లోకేష్. ఆ పుస్తకం పని ప్రారంభం కావడంతో తమ వరకు వస్తుందని ఎక్కువమంది నేతలు భయపడిపోతున్నారుప్రస్తుతం ఈ కేసుల నుంచి తప్పించుకోవాలంటే కూటమి పార్టీల్లో చేరడం ఉత్తమమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక నిర్ణయానికి వస్తున్నారు. ఇందులో తాజా మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఉన్నారు. అవసరం వరకు జనసేనతో పాటు టిడిపి వైసిపి నేతలను ఆకర్షించింది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మిగిలిపోయిన నేతలంతా ఒకప్పటి దూకుడు నేతలే. వారికి తెలుగుదేశంతో పాటు జనసేనలో ఆప్షన్ లేదు. తమ ముందు కనిపిస్తోంది భారతీయ జనతా పార్టీ. పైగా ఏపీలో బలహీనంగా ఉంది. పార్టీలోకి వస్తామంటే వద్దనడం లేదు. అందుకే మూకుమ్మడిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బిజెపిలో చేరేందుకు రెడీ అయిపోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కేసులు తప్పవని భావిస్తున్న నేతలంతా బిజెపిలోకి క్యూ కడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీలో ఉన్న తమ పాత స్నేహితుల ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోందిప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. జగన్ చుట్టూ ఉన్న నేతలతో పాటు అప్పటి అధికారులు, సలహాదారులంతా జైలుకు వెళ్లారు. మరికొందరు వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఓ 16 మంది పెద్ద తలకాయలు బిజెపిలోకి( వెళ్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం వారంతా సేఫ్ జోన్ వెతుక్కుంటూ బిజెపిలోకి వెళ్తున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇది పెద్ద ఎదురుదెబ్బ.

ఆ పార్టీ శ్రేణులు సైతం ఆత్మస్థైర్యాన్ని కోల్పోయే అవకాశం ఉంది. అందుకే బిజెపిలోకి వైసిపి నేతల చేరికకు చంద్రబాబు సైతం ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.

మొత్తానికి అయితే ఏపీలో ఒకేసారి రాజకీయ ప్రకంపన రేగే అవకాశం కనిపిస్తోంది.

# ఆ రోడ్లకు మహర్ధశ

ఏలూరు, ఆగస్టు1, ఆంధ్రప్రదేశ్‌లో ఆకివీడు-దిగమర్రు జాతీయ రహదారి నిర్మాణ అంచనా వ్యయం రూ.2500 కోట్లకు చేరింది. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో అంచనాలు పెరిగాయి. రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. పాలకొల్లు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి ఎత్తును పెంచారు. కొత్త అంచనాలతో డీపీఆర్ సిద్ధమవుతోంది. కేంద్రం ఆమోదం తెలిపితే వెంటనే టెండర్లు పిలుస్తారు. మార్చిలోపు ఆమోదం రాకుంటే ప్రతిపాదన మొదటికి వస్తుంది.ఆంధ్రప్రదేశ్‌లో మరో ముఖ్యమైన నేషనల్ హైవే నిర్మాణానికి అంచనాలు పెరిగాయి. ఆకివీడు – దిగమర్రు మధ్య జాతీయ రహదారిని నిర్మించడానికి గతంలో రూ.2400 కోట్లు అనుకున్నారు.. ఇప్పుడు ఆ మొత్తాన్ని పెంచారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో పెరిగిన అంచనాలకు కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. హైవే నిర్మాణంలో కొన్ని మార్పులు చేశారు.. దానిని నాలుగు లేన్లుగా విస్తరించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే అంచనాలు పెరిగాయంటున్నారు.ఆకివీడు-దిగమర్రు జాతీయ రహదారి ప్రాజెక్టుకు గతంలో రూ.2400 కోట్లతో అంచనాలు వేయగా.. తాజాగా మరో రూ.100 కోట్లు పెరిగింది. దీంతో కొత్త అంచనాలతో డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక) మళ్లీ సిద్ధం చేస్తున్నారు. ఆకివీడు, కాళ్ల, భీమవరం రూరల్ మండలాల మీదుగా ఈ హైవే కొత్త అలైన్‌మెంట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ హైవేలో పాలకొల్లు వద్ద ఆర్‌వోబి (రైల్వే ఓవర్ బ్రిడ్జ్) నిర్మించాల్సి ఉంటుంది.. మొదట ఏడు మీటర్ల ఎత్తులో ఆర్‌వోబి అనుకున్నారు.. కానీ కొత్త నిబంధనల ప్రకారం 8 మీటర్లు ఉండాలని కేంద్రం చెప్పింది. అందుకే దాన్ని సరిచేసి కొత్తగా డీపీఆర్ పంపారు.అంతేకాదు ఈ హైవేకు సంబంధించి సిమెంట్, స్టీలు, మెటల్, కూలీల ఖర్చులను లెక్కిస్తున్నారు.. ధరలు పెరగడంతో వాటిని బట్టి కొత్త అంచనాలు వేస్తున్నారు. అలాగే కేంద్రం కొత్తగా కొన్ని మార్పులు చెప్పడంతో అంచనా వ్యయం పెరిగింది. ఈ క్రమంలో వ్యయం రూ.2500 కోట్లకు పెరిగింది. ఈ మేరకు మరో వారంలో కొత్త ఆఖఫీను కేంద్రానికి పంపనున్నారు. కేంద్రం ఆమోదం తెలిపితే వెంటనే టెండర్లు పిలుస్తారు.. ఒకవేళ మార్చిలోపు టెండర్లకు ఆమోదం రాకపోతే, ఈ ప్రతిపాదన మొదటికి వస్తుంది అంటున్నారు.వాస్తవానికి ఈ హైవేను రెండు లైన్లుగా నిర్మించాలని భావించారు.. కానీ ఆ తర్వాత నాలుగు లైన్లుగా విస్తరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కొత్త ఆఖఫీ ఆమోదంపై కేంద్రమంత్రి వర్మ దృష్టి పెడతారని భావిస్తున్నారు. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా నివేదికలో మార్పులు చేసి పంపుతున్నారు.

# ఏపీ టెన్త్ పరీక్షా విధానంలో మార్పులు

విజయవాడ, ఆగస్టు1, సీపీబీఎస్.. ఈ విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానం అమలులోకి తెచ్చింది. ఏడాదిరి రెండుసార్లు పరీక్షలు నిర్వహిస్తుంది. అందులో ఏది ఎక్కువ మార్కులు వస్తే వాటినే పరిగనణలోకి తీసుకుంటారు. సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగానే రాష్ట్రాలు సిలబస్ రూపొందిస్తున్నాయి. పాఠ్యాంశాల బోధన, పరీక్షల నిర్వహణ చేస్తున్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పదో తరగతి పరీక్షల విధానంలో మార్పులు చేసింది. ఈమేరకు 2026 పదో తరగతి పబ్లిక్ పరీక్షల కోసం ప్రశ్నపత్రాల బ్లూ ప్రింట్‌ను విడుదల చేసింది. ఈ కొత్త బ్లూ ప్రింట్ విద్యార్థుల సృజనాత్మక ఆలోచన, విశ్లేషణాత్మక నైపుణ్యాలను పరీక్షించేలా రూపొందించబడింది. బట్టీ చదువులకు బదులు.. విద్యార్థుల అవగాహన స్థాయిని మెరుగుపరిచే ప్రశ్నలకు ప్రాధాన్యం ఇచ్చారు.కొత్త మోడల్ పేపర్లు విద్యార్థుల సృజనాత్మక ఆలోచనను ప్రోత్సహించేలా రూపొందించబడ్డాయి. ఈ ప్రశ్నలు విద్యార్థులు తమ జ్ఞానాన్ని వాస్తవ పరిస్థితులకు అన్వయించేలా, సమస్యలను విశ్లేషించి పరిష్కరించేలా ఉంటాయి. సైద్ధాంతిక పాఠాలను వాస్తవ జీవిత సందర్భాలతో అనుసంధానించే ప్రశ్నలు, ఓపెన్?ఎండెడ్ ప్రశ్నలు ఎక్కువగా ఉంటాయి. ఇది విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచన, నిర్ణయాధికారాన్ని పెంపొందిస్తుంది.విద్యాశాఖ పేర్కొన్నట్లుగా, ఈ మార్పులు విద్యార్థుల పనితీరు ఆధారిత అవగాహనను పెంచడానికి ఉద్దేశించబడ్డాయి. సంప్రదాయ పరీక్షా విధానంలో ఎక్కువగా గుర్తుంచుకోవడంపై దృష్టి ఉండగా, కొత్త విధానం విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, సమస్యా పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించబడింది. ఈ మార్పులు విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.ఈ కొత్త విధానం ఉపాధ్యాయులు, విద్యార్థులకు కొత్త సవాళ్లను తెచ్చిపెడుతుంది.

# శ్రీవాణి దర్శన సమయంలో మార్పులు

తిరుమల, ఆగస్టు1, తిరుమలలో వసతి సమస్యను అధిగమించేందుకు టీటీడీ ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. భక్తులకు వసతి ఇబ్బందులు రాకుండా ఎన్నో చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే కొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకుంటుంది. శ్రీవాణి దర్శన సమయంలో మార్పులు చేస్తూ ఈ మేరకు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారిని శ్రీవాణి టికెట్లను కొనుగోలు చేసి స్వామి వారి దర్శనం చేసుకునే భక్తులకు వసతి సమస్య రాకుండా ప్రయత్నిస్తోంది. శ్రీవాణి దర్శన సమయాల్లో మార్పు చేయాలని నిర్ణయించింది.ప్రస్తుతం ఉదయం 10 గంటలకు ఉన్న దర్శన సమయాన్ని సాయంత్రం 4.30 గంటలకు మార్పు చేసింది. ఏ రోజుకు ఆ రోజు శ్రీవాణి దర్శన టికెట్ల జారీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఆఫ్ లైన్‌లో శ్రీవాణి దర్శన టికెట్లు పొందే భక్తులకు అదే రోజు దర్శనం కల్పించనుంది. తిరుమలలో దర్శన సమయాల్లో మార్పులు చేస్తున్నట్లు ప్రకటించింది. తిరుమలలోని గోకులం గెస్ట్ హౌస్ లో అధికారులతో సమావేశం నిర్వహించిన టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.తిరుమలలో వసతి గృహాలపై భారం తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్న టిటిడి.. ఆగస్టు 1 నుంచి నూతన విధానం అమలు చేయనుంది. తిరుమలలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవాణి టికెట్లను జారీ చేయనుంది. రేణిగుంట విమానాశ్రయంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు దర్శన టికెట్లు జారీ చేయనుంది. తిరుమలలో ఆఫ్ లైన్ ద్వారా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తున్న టీటీడీ ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31 వరకు ఆన్ లైన్ లో శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు మాత్రం యథావిధిగానే ఉదయం 10 గంటలకే దర్శనానికి అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. నవంబర్ 1వ నుండి ఆఫ్ లైన్, ఆన్ లైన్ శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద సాయంత్రం 4.30 లకు రిపోర్టింగ్ సమయం కేటాయిస్తోంది. శ్రీవాణి టికెట్ ల ద్వారా టిటిడి కి రోజు రూ. కోటిన్నర ఆదాయం వస్తుండగా ఏటా దాదాపు రూ. 500 కోట్లు వస్తోంది. శ్రీవాణి దర్శన సమయంలో మార్పు పై తీసుకున్న నూతన విధానం ఆగస్టు ఒకటి నుంచి 15 వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని టిటిడి భావిస్తోంది.ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం వల్ల శ్రీవాణి టికెట్ దర్శనం కోసం భక్తులకు సుమారుగా 3 రోజుల సమయం పడుతున్నట్లు టీటీడీ గుర్తించింది. దీంతో వసతిఇబ్బంది, సమయం వృధా కాకుండా ఉండేందుకు కొత్త ఆలోచనకు టీటీడీ శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. నూతన విధానం తో భక్తులకు త్వరగా శ్రీవారి దర్శనం చేసుకునే వెసులుబాటు కలుగుతోందని భావిస్తోంది.

# గుంతకల్లు, గుత్తి స్టేషన్లలో సిగ్నలింగ్ క్యాబిన్

అనంతపురం, ఆగస్టు1, అనంతపురం జిల్లా గుంతకల్లు, గుత్తి రైల్వే జంక్షన్‌లకు మహర్దశ పట్టనుంది. త్వరలోనే అధునాతన సిగ్నలింగ్ క్యాబిన్ ఏర్పాటు కానుంది. ఇది కనుక పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రైళ్లు.. రైల్వేస్టేషన్లలో నిర్దేశిత సమయానికే బయల్దేరుతాయని అధికారులు చెప్తున్నారు. దీంతో ప్రయాణికులకు ఎదురుచూపులు తప్పుతాయంటున్నారు. అలాగే అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ వ్యవస్థ కంప్యూటర్ల ద్వారా నడుస్తుందని.. దీంతో రైలు ప్రమాదాలు నివారించవచ్చని చెప్తున్నారు. అయితే ఇది అందుబాటులోకి రావటానికి మరికొంత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.చుక్ చుక్ రైలు.. అతనెవరో సినీ రచయిత అన్నట్లుగా మధ్యతరగతి కుటుంబానికి ఓ నేల విమానం.. అలాగే ఈ రైలు జీవిత కాలం లేటు అని కూడా అతని సహచర రచయిత ఎవరో అన్నట్లు గుర్తు.. ఎవరెన్ని విధాలుగా పొగిడినా, తెగిడినా.. రైలంటే ఓ ఎమోషన్.. రైలు ప్రయాణమంటే ఓ అనుభవం.. అది మంచిగా అయినా, ఇబ్బందికరంగా అయినా.. అయితే రైలు ప్రయాణికులకు మెరుగైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు కొత్త చర్యలు చేపడుతూనే ఉంటుంది. సువిశాల భారతదేశంలో కోట్లాది మంది జనం ప్రయాణించే రైలును మరింత ఉన్నతంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే అనంతపురం జిల్లాలోని గుంతకల్లు , గుత్తి రైల్వే జంక్షన్లలో రైలు ప్రయాణికుల కోసం అత్యాధునిక వసతులు ఏర్పాటు చేస్తున్నారు.రైలు ప్రయాణికులను ఎక్కువగా ఇబ్బందికి గురిచేసే అంశాలు.. రైలు టైమింగ్స్.. ఫలానా సమయానికి రైలు బయల్దేరుతుందని.. లేదా వస్తుందని అనుకుంటే.. గంట అటో ఇటో కాక తప్పదు. దీంతో రైల్వేస్టేషన్లలో రైళ్ల కోసం ప్రయాణికులకు నిరీక్షణ తప్పదు. ఈ సమస్యకు చెక్ పెట్టేలా.. రైల్వేస్టేషన్ల గుండా సకాలంలో రైళ్లు బయలుదేరేలాగుత్తి రైల్వే జంక్షన్ల వద్ద రైల్వే శాఖ అత్యాధునిక వసతులు సమకూర్చుతోంది. ఇందుకోసం రూ. 47.69 కోట్లు కేటాయించారు. ఇటీవల కాంట్రాక్టర్లకు ఈ పనులను కూడా అప్పగించే ప్రక్రియ పూర్తైంది.రూ.47 కోట్లతో చేపట్టే పనులు పూర్తి అయితే.. గుంతకల్లు, గుత్తిలలో అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థ అందుబాటులోకి వస్తుంది. గుంతకల్లు జంక్షన్‌లో ప్రస్తుతం మూడు సిగ్నలింగ్ క్యాబిన్లు ఉన్నాయి. అయితే వీటిని తొలగించి అన్నింటినీ ఒకేచోట అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే ప్రత్యేకంగా సిగ్నలింగ్ క్యాబిన్ నిర్మించారుఅధునాతన సిగ్నలింగ్ క్యాబిన్ అందుబాటులోకి వస్తే.. సిగ్నల్స్ కంప్యూటర్ ద్వారా పనిచేస్తాయి. దీంతో రైళ్లు డేంజర్ సిగ్నళ్లు దాటడం వంటి ఘటనలకు ఆస్కారం ఉండదు. అలాగే రైలు ప్రమాదాలను కూడా నివారించవచ్చని అధికారులు చెప్తున్నారు. అయితే ప్రస్తుతం గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో యార్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి అయితే తప్ప.. సిగ్నలింగ్ వ్యవస్థలో మార్పులు చేయలేమని అధికారులు చెప్తున్నారు. దీంతో అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ అందుబాటులోకి రావటానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది.

# తిరుపతి ఎమ్మార్వో ఎంతకు తెగించాడంటే..

తిరుపతి, ఆగస్టు1, అతడు ఉన్నత చదువులు చదివాడు.. పోటీ పరీక్షలు రాసి ఏకంగా ఎమ్మార్వో అయ్యాడు. మండలానికి మెజిస్ట్రేట్ గా కొనసాగుతున్నాడు. అటువంటి వ్యక్తి బాధ్యతగా ఉండాలి. వివిధ సమస్యలపై తన వద్దకు వచ్చే వారికి పరిష్కారాన్ని చూపించాలి. ఒక అధికారిగా అది అతని బాధ్యత. ఆ బాధ్యతను అతడు గాలికి వదిలేసాడు. పైగా ఒక కిందిస్థాయి మహిళా ఉద్యోగిపై కన్ను వేశాడు. అంతటితో ఆగలేదు. ఏకంగా ఇంటికి వెళ్ళాడు.. చేయకూడని పని చేసేందుకు యత్నించాడు. కానీ ఇంతలోనే ఆ అమ్మాయి అమ్మ రావడంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది.తిరుపతి జిల్లాలో ఓ ఎమ్మార్వో ఓ వీఆర్వోను వేధిస్తున్నాడు. లైంగికంగా ఇబ్బంది పడుతున్నాడు. తన కోరిక తీర్చాలని.. కోరిక తీర్చితే ఏదైనా ఇస్తానని ఆమెకు ఆఫర్ కూడా ఇస్తున్నాడు. సంప్రదాయ కుటుంబంలో పుట్టిన ఆమె.. ఆ అధికారి చేష్టలను మౌనంగా భరించేది. ఎదురు తిరిగితే ఇబ్బంది పెడతాడేమోనని.. ఎక్కడికైనా బదిలీ చేస్తాడేమోనని భయపడిపోయేది. ఇదే అదునుగా ఎమ్మార్వో రెచ్చిపోయేవాడు. " నీ వయసు.. నీ అందం.. నన్ను నిలువనీయకుండా చేస్తున్నాయి. ఏదైనా చేయాలనిపిస్తున్నాయి. త్వరగా ఆ పని కానిద్దాం. మీ ఇంటికి వస్తాను. నాటు కోడి తీసుకొస్తాను. కమ్మని కూర వండు. ఆ కూరను తింటూ నీ అందాన్ని జుర్రుకుంటాను" అంటూ ఆమెకు సందేశాలు పంపినట్టు సమాచారం. ఈ సందేశాలకు ఆమె దగ్గర నుంచి రిప్లై రాకపోవడంతో.. ఏకంగా ఆమె ఇంటికి వెళ్ళిపోయాడు ఆ ఎమ్మార్వో. తన దుస్తులు తొలగించి కోరిక తీర్చాలంటూ ఆమెను ఇబ్బంది పెట్టాడు.ఇంటికి రావడం.. దుస్తులు తొలగించి తన ముందు అత్యంత దారుణంగా నిలబడటంతో.. ఆ యువతి తట్టుకోలేకపోయింది. ఈ విషయాన్ని తన తల్లికి చెప్పింది. అదే సమయంలో ఆమె అక్కడికి వచ్చి ఆ ఎమ్మార్వోకి దేహ శుద్ధి చేసింది. చెప్పుతో చెంప దెబ్బలు కొట్టింది.

ఆ తర్వాత ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లింది. ప్రస్తుతం ఆ ఎమ్మార్వో పోలీసులు అదుపులో ఉన్నాడు. ఈ ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.. అయితే ఆ ఎమ్మార్వో ఇప్పుడు మాత్రమే కాదని.. గతంలో అనేక సందర్భాల్లో మహిళా ఉద్యోగులను ఇలానే నరకం చూపించాడని.. ఇబ్బంది పెట్టాడని సమాచారం. ఇతర పై శాఖపరమైన చర్యలు కూడా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తోంది.

మొత్తంగా ఒక విఆర్వో విషయంలో చేయకూడని పని చేసిన ఎమ్మార్వో తన ఉద్యోగ జీవితాన్ని.. వ్యక్తిగత జీవితాన్ని బజారుపాలు చేసుకున్నాడు.

# రైతుకు దొరికిన మరో వజ్రం

కర్నూలు, ఆగస్టు1, కర్నూలు జిల్లాలో వజ్రాల వేట ఊపందుకుంది. వర్షాలు కురుస్తుండటంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు వజ్రాల కోసం పొలాల్లో వెతుకుతున్నారు. తుగ్గలి మండలం దిగువ చింతలకొండలో ఓ రైతుకు దొరికిన వజ్రాన్ని రూ.13.5 లక్షలకు ఓ వ్యాపారి కొనుగోలు చేశాడు. అయితే, వజ్రాల కోసం జనం పొలాల్లో తిరగడంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు సైతం ఎక్కువ ధర చెల్లించి వజ్రాలను కొనుగోలు చేయడానికి పోటీ పడుతున్నారు.కర్నూలు జిల్లాలో వజ్రాల వేట కొనసాగుతోంది.. వర్షాలు పడటంతో జిల్లాతో పాటూ ఇతర ప్రాంతాల నుంచి వచ్చి గాలిస్తు?న్నారు. తాజాగా తుగ్గలి మండలంలోని దిగువ చింతలకొండ గ్రామంలో ఒక రైతుకు రెండు రోజుల కిందట పొలం పని చేస్తుండగా వజ్రం దొరికింది. ఆ వజ్రాన్ని అమ్మకానికి పెట్టారు.. చెన్నంపల్లికి చెందిన ఒక కొత్త వ్యాపారి దానిని రూ.13 లక్షల 50 వేలకు కొనుగోలు చేశాడు. వజ్రం దొరికిన సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.కర్నూలు జిల్లా జొన్నగిరి, పగిడిరాయి, జి.ఎర్రగుడి, తుగ్గలి, ఉప్పర్లపల్లి రెవెన్యూ పొలాల్లో వజ్రాలు దొరుకుతుంటాయి. ఈ సంవత్సరం పెండేకల్లు, డీసీకొండ పొలాల్లో కూడా వజ్రాలు లభించాయి. చాలా సంవత్సరాల క్రితం రాంపల్లి గ్రామ పొలాల్లో ఇద్దరు రైతులు వ్యవసాయ పనులు చేస్తుండగా వారికి వజ్రం దొరికింది. జొన్నగిరి, పెరవలి, గుత్తి, అనంతపురం వ్యాపారులు అందరూ కలిసి విలువైన, బరువైన వజ్రం ఎవరికైనా దొరికితే తక్కువ ధరకు కొనుగోలు చేస్తారని స్థానికులు చెబుతున్నారు.తొలకరి జల్లులు పలకరించగానే కర్నూలు జిల్లాలో వజ్రాలు మెరుస్తున్నాయి. రంగురాళ్లు తమ చేతిలో మెరిసి రాత మారుస్తుందని ఆశతో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వజ్రాల కోసం వందలాది మంది పొలాల్లో వెతుకుతున్నారు. అయితే వందలాది మంది పొలాల్లో తిరగడంతో భూమి గట్టిపడి సాగుకు ఇబ్బందిగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాల్లో తిరుగుతూ మొక్కలు తొక్కేస్తుండటంతో పంట దెబ్బతింటోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు విసిగిపోయి "మా పొలాల్లో వజ్రాలు వెతకరాదు" అని హెచ్చరిక బోర్డులు పెడుతున్నారుగతంలో వజ్రాలు కొనేందుకు ఒకరిద్దరే ఉండేవారు. అప్పుడు వాళ్ళు ఎంత ఇస్తే అంత తీసుకొని వజ్రాన్ని వాళ్లకి ఇచ్చేవాళ్లు. కానీ ఇప్పుడు కొనేవాళ్ళు ఎక్కువయ్యారు. దొరికే రాళ్ల నాణ్యతను బట్టి పోటీ పడి ధర చెల్లిస్తున్నారు. మొత్తం పది మంది వ్యాపారులు కొనేందుకు పోటీ పడుతున్నారు. వజ్రం విలువ తెలిసిన వాళ్ళు ఏజెంట్లు చెప్పిన ధర నచ్చకపోతే నేరుగా వ్యాపారులకు సమాచారం ఇస్తున్నారు. వెంటనే వ్యాపారులు అక్కడికి చేరుకొని వేలం పాట నిర్వహిస్తారు. ఎక్కువ డబ్బులు ఎవరు ఇస్తే వారికే ఆ వజ్రం దక్కుతుంది.

# భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత

జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు క్యాంపు కార్యాలయం లోపల బర్ల మందను తోలి కాపరి కురాకుల ఓదెలు, లలిత దంపతులు మందు డబ్బా తొ నిరసన వ్యక్తం చేసారు. మజ్దూర్ నగర్ లో తమకున్న 8 గుంటల భూమిలో ఎమ్మెల్యే సీసీ రోడ్డు పోయిస్తున్నారని క్యాంపు ఆఫీసులో బర్ల మందతొ ఆందోళన చేసారు. పోలీసులు ఘటన స్థలికి చేరుకొని బర్ల ను బయటకు పంపి కురాకుల ఓదెలు దంపతులను అదుపులోకి తీసుకున్నారు.

# జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.

### మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే కేసులు తప్పవు.




**రాజన్న సిరిసిల్ల జిల్లా ,ఆగస్ట్ 1 (ప్రజాబలం ప్రతినిధి)**డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిపార్సు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా ప్రమాదాల నివారణే లక్ష్యంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈరోజు సాయంత్రం నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుదన్నారు.మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని,జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి శుక్రవారం రోజున డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుందన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహంచాలనీ హెచ్చరించారు.వాహనదారులు,రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.తాగి వాహనాలు నడపవద్దని తద్వారా జరిగే ప్రమాదాలను కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికిపోయే అంశాలపై పోలీస్ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా వివరించడం జరుగుతుంది. పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ కోర్టులో హాజరు చేయడం జరుగుతుంది.మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన రెండవసారి పట్టుబడిన వారు సేవించిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతాయి. ట్రాఫిక్ నియంత్రణపైన,మద్యం తాగి వాహనాలు నడిపేవారిపైన కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారికి నిరంతరం కౌన్సిలింగ్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# జి ప్లస్ త్రీ మోడల్ ఇండ్ల నిర్మాణానికి స్థలసేకరణ పనులు వేగవంతం చేయాలి

### టు బిహెచ్కె స్వాధీనం చేసుకోలేనివారికి మరోసారి నోటీసులు.

### పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 01(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**జిల్లాలో జి ప్లస్ త్రీ మోడల్ గృహ నిర్మాణానికి భూదాన్ భూముల గుర్తింపు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి జిహెచ్ఎంసి పరిధిలోని మండలాలకు చెందిన రెవెన్యూ ,గృహ నిర్మాణ శాఖ, జిహెచ్ఎంసి అధికారులతో శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయము లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జిహెచ్ఎంసి పరిధిలోని మండలాలలో జి ప్లస్ త్రీ మోడల్ గృహ నిర్మాణాల కోసం తాసిల్దార్ లు, తమ పరిధిలో భూదాన్ భూములను గుర్తించే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి, మున్సిపల్ పరిపాలనా పరిధిలో ఉన్న స్లమ్ ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివాసిస్తున్న ప్రజలకు సురక్షితమైన డబుల్ బెడ్ రూమ్ గృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిహెచ్ఎంసి పరిధిలో మొత్తం 5956 గృహాలు మంజూరైనట్లు తెలిపారు. జిల్లాలోని పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ గృహాల కోసం ఇప్పటికే 592 మందికి గృహాలు లబ్ధిదారులకు కేటాయించబడినప్పటికీ, కొన్ని కారణాల వల్లన మంజూరు అయిన ఇండ్లను వారు స్వాధీన పరుచుకోలేకపోయిన నేపథ్యంలో వారికి మరోసారి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక, గృహాలను ఇప్పటికీరంతో టూ బిహెచ్కె గృహ ప్రాజెక్టులను విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ గృహా సముదాయాల నిర్వహణ బాధ్యత రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ లకు ఉండేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.అయితే ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఆ సంఘాలను ఏర్పాటు చేయాలనీ జిల్లా సహకార శాఖ అధికారులను ఆదేశించారు,ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి చలపతి రావు ,పటాన్చెరువు నియోజకవర్గ తహసీల్దార్లు ,మునిసిపల్ కమిషనర్లు ,జి హెచ్ ఏం సి అధికారులు జిహెచ్ఎంసి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు .

## యూరియా అక్రమంగా దాచిపెట్టిన, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు.

### చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి.

### రుద్రంగి పరిధిలోని మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ని తనిఖీ చేసిన ఎస్ఐ శ్రీనివాస్.

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, రుద్రంగి, ( ప్రజాబలం ),** యూరియా అక్రమంగా దాచిపెట్టిన, రవాణా చేసిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ అధికారులు సూచించిన దాని ప్రకారం రైతులు యూరియా వాడుకోవాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా యూరియా దాచిపెట్టిన, వ్యవసాయతర పనులకు యూరియా వాడిన ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని రుద్రంగి ఎస్ఐ సూచించారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# హత్యాయత్నం కేసులో నిందితులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,1000/- జరిమాన.

### హత్యాయత్నం కేసులో నిందితులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,1000/- రూపాయల జరిమానా విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్ శుక్రవారం రోజున తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ తెలిపారు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బోయినపల్లి కి చెందిన ఫిర్యాది ఆలువల లచ్చవ్వ భర్త ముత్తయ్య కులం యాదవ అనునమే తేదీ 17-02-2023 రోజున వేములవాడ పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు ఏమనగా ఫిర్యాదు కొడుకు శ్రీనివాస్ కి 15 సంవత్సరాల క్రితం వివాహం జరగగా ఇద్దరు పిల్లలు సంతానం కలుగగా ఫిర్యాది కోడలు కొద్ది రోజుల క్రితం పురుగుల మందు తాగి చనిపోవడంతో ఆమె మరణానికి ఆమె భర్త మరియు కుటుంబ సభ్యులకు కారణమని భావించిన ఆమె తండ్రి అయినా భూపతి మల్లయ్య, అన్న విజయ్ గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ చింతలటానా గార్లు తేదీ 17-02-2023 రోజున బాధితుడు శ్రీనివాస్ మరియు అతని స్నేహితుడు మోహన్లు చింతల్టన గ్రామ శివారులోని తన ప్లాట్ వద్దకు వచ్చేసరికి నిందితులు ఇద్దరు కలిసి శ్రీనివాస్ రాడుతో కొట్టగా తీవ్ర గాయాలు కాగా చికిత్స కొరకు ఆసుపత్రి తరలించారని తెలుపగా అప్పటి ఎస్సై ఎండి రఫీ ఖాన్, ఎస్సై కేసు నమోదు చేయగా దర్యాప్తు అధికారి అయిన సీఐఓ. వెంకటేష్ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా, సిఎంఎస్ ఎస్సై రవీంద్ర నాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్ లు కోర్టులో సాక్షలను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ పాసిక్యూటర్ గౌరు రాజిరెడ్డి వాదించగా కేసు పూర్వాపరాలను పరిశీలించి అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్ నిందితులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,1000/- రూపాయల జరిమానా విధించినట్లు వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ తెలిపారు.

పై కేసులో నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు ఎండి రఫీ ఖాన్ ఎస్ఐ, సిఐఓ.వెంకటేష్, ప్రస్తుత సీఐ వీరప్రసాద్, పబ్లిక్ పాసిక్యూటర్ రాజిరెడ్డి, సి ఎం ఎస్ ఎస్ ఐ రవీంద్ర నాయుడు, సీఎంఎస్ కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఇల్లంతకుంట మండలంలో అక్రమ ఇసుక రవాణా.

### చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు.

### ఇందిరమ్మ ఇండ్ల పేరుపై అక్రమ దందా.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న పట్టించుకోని మండల అధికారులు. ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద ఇసుక పర్మిషన్ తీసుకొని మండలం దాటుతున్న నిమ్మకు నీరెత్తన్నట్లు, చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మండలాధికారులు. ప్రతి రోజుకు రెండు ట్రిప్పుల పర్మిషన్ తీసుకొని, నాలుగు నుండి ఐదు ట్రిప్పులు అధికారుల ముందే ఇసుక తరలిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ఆంతర్యం ఏంటి అని మండల ప్రజలు బాటంగా చర్చించుకుంటున్నారు. ఇసుక పర్మిషన్ రీచ్ దగ్గర కాకుండా వేరే ఒక చోట నుండి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకోకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. ఇల్లంతకుంట మండలంలో అధికారులకు పలుమార్లు అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని తెలిపినప్పటికిని ఎందుకు పట్టించుకోవడం లేదో తెలియడం లేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. కండ్ల ముందే అక్రమ ఇసుక ట్రాక్టర్లు పోతున్న ఆపీ పర్మిషన్ ఉందో, లేదో పరిశీలించకపోవడం, అందులో అగ్రికల్చర్ ట్రాక్టర్లుకు కూడా పర్మిషన్ ఇవ్వడంలో స్థానిక అధికారులు మామూలు తీసుకుంటున్నారేమో అని మండల ప్రజలు వాపోతున్నారు. అధిక ధరలకు ఇసుకను విక్రయించడం సామాన్య ప్రజలకు భారంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను అడ్డం పెట్టుకొని అధిక ధరలకు ఇసుకను విక్రయించడం సామాన్య ప్రజలకు పెనుబారంగా మారింది. ఇప్పటికైనా ఇసుక రీచ్ వద్ద స్థానిక ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండి సామాన్య ప్రజలకు తక్కువ ధరలు ఇసుకను విక్రయించేలా, అక్రమంగా ఇసుకను తరలించకుండా చూడాలని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కోరుతున్నారు. మూడు రోజులు మురిపెంగా కాకుండా ఎల్లవేళలా, స్థానిక తాసిల్దార్ ఇసుక పర్మిషన్ ఇచ్చిందు అంటే రీచ్ వద్ద ప్రభుత్వ అధికారులు దగ్గర ఉండి ఇసుక సక్రమంగా తరలించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు

## జనహిత పాదయాత్రకు తరలివచ్చిన ఆశేష జన సముద్రం

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సారధ్యంలో



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 01 ప్రజాబలం) సంగారెడ్డి:** అందోల్ నియోజకవర్గం కేంద్రమైన అందోల్ లో ఏఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి, మీనాక్షి నటరాజన్, పాదయాత్ర సందర్భంగా, అందోల్ నియోజకవర్గంలోని 8, మండలాలకు సంబంధించిన కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు సంగుపేట,ఎక్స్ రోడ్ నుండి జోగిపేట పార్టీ కార్యాలయం వరకు, ఆరు కిలోమీటర్ల మేర ఈ పాదయాత్ర కొనసాగింది, పుల్కల్ మండల పరిదిలోగల, సూర్రెడ్డి ఇటిక్యాల, గ్రామం నుండి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం గారి,రామిశెట్టి,ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున తరలివచ్చారు, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, గంగి రెడ్డి గారి ప్రతాప్ రెడ్డి, రాజా మాజీ ఉపసర్పంచ్ రాచప్ప ఆత్మ కమిటీ డైరెక్టర్ భూమక్కల లింగం, పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, యం చేన్నరెడ్డి, సత్తిరెడ్డి, మరియు కార్యకర్తలు తరలి వెళ్లారు...

# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 01(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** జహీరాబాద్/ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, మైకేల్ మాదిగ ఝరాసంగం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో రాయికోటి నర్సింములు విహెచ్పిఎస్ జిల్లా నాయకులు సమన్వయంతో ఝరాసంగం మండలం కేంద్రంగా ఏర్పాటు చేసిన ఆత్మ గౌరవ పతాక ఆవిర్భావ వేడుకలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన అబ్రహం మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు,ఉల్లాస మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ లు మాట్లాడుతూ సామాజిక న్యాయం పునాదిగా ముప్పై ఏళ్ల పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించి మాదిగ జాతి ఆత్మ గౌరవ ప్రతీకగా భారతీయ సమాజంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నిలిచిపోయారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో సైతం ఉద్యమం నడిపిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు మాత్రమే దక్కిందని అన్నారు,ప్రమోషన్లలో రిజర్వేషన్లు సాధించిన ఘనత ఒక్క ఎమ్మార్పీఎస్ దేనని అన్నారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిరక్షణ ఉద్యమం చేసి చట్టాన్ని కాపాడిందన్నారు.ఎమ్మార్పీఎస్ నడిపిన గుండె జబ్బు పిల్లల ఉద్యమం చేసి దేశవ్యాప్త ఆరోగ్యశ్రీ పథకం రావడానికి స్ఫూర్తి నిచ్చిందని అన్నారు. వృద్ధులు వికలాంగులు వితంతువులు పెన్షన్లు పెరగడానికి ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమ ఫలితం అన్నారు. ఆకలి కేకల ఉద్యమ యాత్రతో రేషన్ బియ్యం పెంపు జరిగిందన్నారు. అమరవీరుల తల్లుల కడుపుకోత ఉద్యమంతో అమరుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చేసిందని అన్నారు. ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు నిరంతరం చేసి సమాజంలోని అన్ని వర్గాలకు అండగా ఎమ్మార్పీఎస్ నిలిచిందని అన్నారు,వెంకటేశం బిఆర్ఎస్ పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు, రబ్బానీ యంఐయం ఝరాసంగం మండల అధ్యక్షులు, నరసింహ గౌడ్ కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్, ఎజాజ్ బాబా టిఆర్ఎస్ పార్టీ ఝరాసంగం పట్టణ అధ్యక్షులు, శివరాజ్ బహుజన సంఘర్షణ సమితి అధ్యక్షులను సన్మానీచడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,జైరాజ్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు,నిర్మల్,ధనరాజ్,హనోక్ తరుణ్, నాగేష్,ప్రశాంత్,రాజు,దినాకర్,ప్రశాంత్,నరేష్,ఇమ్మానుయేల్,అభిషేక్,బన్నీ,డాన్నీ,శ్రీను,రమేష్,నర్సి%శీ%ములు,శ్రీకాంత్,ప్రవీణ్, చిరంజీవి, బాలరాజ్,రహీం,అరుణ్,భాను మాదిగలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదు

## :: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### లబ్ధిదారుల అవసరం మేరకు సమకూర్చాలి
### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి
### ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయవద్దు
### పెద్దూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 01 (ప్రజాబలం ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ శుక్రవారం కేకే మహేందర్ రెడ్డి, అధికారుల తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఉందని, దీంతో పనులు వేగంగా ముందుకు వెళ్లడం లేదని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక నిలువలు ఉన్నాయని వెల్లడించారు. నిర్మాణాదారులకు ఇసుక విషయంలో ఇబ్బందులు ఎదురైతే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ పరిధిలో వార్డ్ ఆఫీసర్ దృష్టికీ తీసుకెళ్లాలని సూచించారు. వారు తమ పరిధిలోని తహసిల్దార్ల దృష్టికి తీసుకెళ్లి ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక సమకూర్చుతారని స్పష్టం చేశారు.

పెద్దూర్ లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు సరిపడా ఇసుక సమకూర్చాలని సిరిసిల్ల తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, ఆయా దశల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయవద్దని సూచించారు. లేబర్, వాహన ఛార్జీలు కలిపి రూ.1500 ట్రిప్పునకు తీసుకోవాలని తెలిపారు. ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకరావాలని, ఇందిరమ్మ కమిటీ, ధరల నియంత్రణ కమిటీ నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# యూరియా అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు.

### చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది
### అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని తనిఖీ చేయలి.



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 01 (ప్రజాబలం ప్రతినిధి)**రుద్రంగి పరిధిలోని మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ని తనిఖీ చేసిన ఎస్.ఐ శ్రీనివాస్.ఈ సందర్భంగా మాట్లాడారు యూరియా అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన , బ్లాక్ మార్కెటింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వ్యవసాయ అధికారులు సూచించిన దాని ప్రకారం రైతులు యూరియా వాడుకోవాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా యూరియా దాచిపెట్టిన వ్యవసాయేతర పనులకు యూరియా వాడిన ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు.ఎస్.ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు

# రాజన్న ఆలయంలో పలు విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఈవో.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలోని ముఖ్య విభాగాలైన ప్రసాదముల తయారీ విభాగం, ప్రసాద విక్రయ విభాగం, ప్రోటోకాల్ విభాగములను ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాబాయి శుక్రవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రసాదములకు వినియోగిస్తున్న సరుకుల నాణ్యత, భక్తుల సమాచార కేంద్ర విభాగంలోని రిజిస్టర్ నిర్వహణ మరియు ప్రసాద విక్రయ విభాగంలో టికెట్ ఇన్ సిస్టం ఉన్నగునవి సక్రమంగా నిర్వాహన జరగాలని ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశారు.

భక్తుల సమాచార కేంద్ర విభాగానికి విచ్చేయు భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రసాదం నాణ్యతలో ఎటువంటి సమస్య లేకుండా చూసుకోవాలని, ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని ఆమె సూచించారు

# నేరాల విచారణలో శాస్త్రీయ ఆధారాలు కీలకం.

### ఆధునిక ఫోరెన్సిక్ పద్దతులు వినియోగించడం ద్వారా నేరాలను సమర్ధవంతంగా పరిష్కరించవచ్చు.
### జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.,




**రాజన్న సిరిసిల్ల జిల్లా ఆగస్టు1 (ప్రజాబలం ప్రతినిధి)**నేరాల విచారణలో శాస్త్రీయ ఆధారాలు,ఆధునిక ఫోరెన్సిక్ పద్దతుల వినియోగం కీలకమని జిల్లా ఎస్పీ తెలిపారు.నేర సంఘటన స్థలంలో ఆధారాల సేకరణ,భద్రత లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా కేసుల దర్యాప్తులో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చన్నారు. నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికత ఉపయోగం పెరుగుతున్న నేపథ్యంలో,కేసుల విచారణలో ఆధారాలను సైన్స్ పరంగా విశ్లేషించడానికి ఫోరెన్సిక్ శిక్షణ ఎంతో అవసరమని అందులో భాగంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో మెడికల్ కళశాల వైద్య నిపుణుల ఆధ్వర్యంలో జిల్లాలోని ఇన్వెస్టిగేషన్ అధికారులకు,స్టేషన్ రైటర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ఆధునిక శాస్త్రీయ విధానాల ద్వారా నేరాలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ మరింత ప్రావీణ్యంతో ముందుకు సాగుతోందని,నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికత ఉపయోగం పెరుగుతున్న నేపథ్యంలో,కేసుల విచారణలో ఆధారాలను సైన్స్ పరంగా విశ్లేషించడానికి ఫోరెన్సిక్ శిక్షణ ఎంతో అవసరమన్నారు.ఇలాంటి శిక్షణల ద్వారా కేసుల విచారణలో మరింత నిష్ణాతులుగా తయారయ్యేలా పోలీస్ అధికారులకు,సిబ్బందికి దోహదపడతాయన్నారు.హత్యలు, ఆత్మహత్యలు, దొంగతనాలు మొదలగు నేర సంఘటనలో ఆధారాలు ఏ విధంగా సేకరించాలి, ఏ ఏ ఆధారాలు సేకరించాలి,ఏ విధంగా భద్రపరచాలి,ఫోరెన్సిక్ ల్యాబరేటరికి ఎం ఎం పంపించాలనె అంశాలపై ఇన్వెస్టిగేషన్ అధికారులకు,స్టేషన్ రైటర్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

జిల్లా పోలీస్ అధికారులకు,సిబ్బందికి

ఫోరెన్సిక్ సైన్స్ పై అవగాహన కల్పించిన మెడికల్ కళశాల వైద్య బృందాన్ని అభినందించి మెమోంటోస్ అందించిన జిల్లా ఎస్పీ.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వరి, వైస్ ప్రెసిపల్ డా. లక్ష్మీ నారాయణ,డా. నిర్విష హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఫోరెన్సిక్ మెడిసిన్, డా. వినేయ్ మరియు కళాశాల ప్రొఫెసర్లు,డాక్టర్లు,సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, ఆర్.ఐ లు యాదగిరి, మధుకర్, ఎస్.ఐ లు అన్ని పోలీస్ స్టేషన్ల రైటర్స్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధిమేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆగస్టు 1**:సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ , రెవెన్యూ, వైద్య, విద్య శాఖ, ఇతర జిల్లా అధికారులతో ప్రభుత్వ భూములు పరిరక్షణ, వర్షాకాలం వల్ల సంబించే వ్యాధుల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తల అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి ఆయన సమీక్షించారు.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అద్దె భవనాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రాలు, విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు, తమ పరిధిలో ఖాళీగా వున్న ప్రభుత్వ భూములను గుర్తించి నివేధికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

15వ ఆర్థిక కమీషన్ ద్వారా కేటాయింబడిన నిధులను వినియోగించుకొని జిల్లాలో ఆరోగ్య కేంద్రాలను నిర్మాణాలు చేపట్టాలన్నారు.

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగునీరు నిల్వకుండా, దోమల నివారణ నిమిత్తం , ఎప్పటి కప్పుడు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుధ్య కార్యక్రమా నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రబలకుండా క్రమంతప్పకుడా ఫీవర్ సర్వేలు నిర్వహిస్తూ, ర్యాపిడ్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.

జిల్లా లో నూతనంగా నడుపబడుతున్న పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాలు సత్వరమే కల్పించేదుకు చర్యలు తీసుకోవాలిని మున్సిపల్ అధికారులకు సూచించారు.

రైతులకు సబ్సిడీ పై అందిస్తున్న ఎరువులను పక్కదారి పట్టకుండా, కొరత లేకుండా అందించడానికి మండలస్థాయిలో అధికారులు ఫెర్టిలైజర్స్ షాపులను ప్రతి వారము తనిఖీలు చేయాలని, ఎరువుల నిల్వల స్టాక్ రిజిష్టర్ ను పరిశీలించాలని తెలిపారు.

నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ పథకం కింద అర్హులై ఉండి , 60 సంవత్సరాల లోపు మృతి చెందిన ప్రతి ఒక్కరికి రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు.

వనమహోత్సవం ద్వారా జిల్లాలో మొక్కలను నాటే నిర్దేశించిన లక్ష్యాన్ని నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని, అందుకు తగిన విధరంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ చెప్పారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ఉన్న ధరఖాస్తును క్షేత్రస్థాయిలో త్వరితగతిని పరిశీలించి. నిర్ధేశించిన వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.

రెవెన్యూ సదస్సులలో భూ- భారతి ద్వారా స్వీకరించిర దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు తగిని చర్యలు తీసుకోవాలని సూచించారు.

స్లమ్స్ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న చిన్న ఇళ్లలో ఉండే వారికి ప్రభుత్వప జి ప్లస్ 3,4 అంతస్తులలో పక్కా ఇళ్లు నిర్మించేందుకు తగిన స్థలాలను గుర్తించి నివేదికలను సమర్పించాలని సంబంధిత అదికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఆర్ ఓ హరిప్రియ, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యామ్‌ప్రకాష్, తహాశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

# బై పాస్ రోడ్ లో సెంట్రల్ లైటింగ్ వెలుగులు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### రూ.4 కోట్ల 60 లక్షల నిధులతో పనులు
### ప్రారంభించిన కలెక్టర్, కే కే మహేందర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 01(ప్రజాబలం ప్రతినిధి)**సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు కుడివైపు బైపాస్ లో సెంట్రల్ లైటింగ్ వెలుగులు అందుబాటులోకి తీసుకువచ్చామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ నుంచి వెంకటాపూర్ కు ఉన్న రోడ్డులో 11 కిలోమీటర్లు విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్లను శుక్రవారం కే కే మహేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ నుంచి వెంకటాపూర్ కు ఉన్న రోడ్డులో రగుడు, చంద్రంపేట, చిన్న బోనాల, పెద్ద బోనాల, పెద్దూర్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేశారు. సీడీఎంఏ నిధులు రూ.4 కోట్ల 60 లక్షలతో మొత్తం పొడవు 11 కిలోమీటర్లు విస్తీర్ణంలో మొత్తం 437 స్తంభాలు, నాలుగు హై మాస్ట్ స్తంభాలు ఏర్పాటు చేశారని వెల్లడించారు. దీంతో బై పాస్ పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు, ఇతర ప్రాంతాల వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న బోయినపల్లి మండలం.

## అభివృద్ధి పనులు చేపట్టండి.

## మండల సిపిఎం పార్టీ డిమాండ్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం గ్రామాల వారిగా అభివృద్ధిని చూసుకుంటే, అభివృద్ధి పనులు ఎక్కడ కనబడడం లేదు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎన్నికల ముందు అభివృద్ధి పనులు చేపడతానని చెప్పి అధికారంలోకి వచ్చి నేడు, రేపు అంటూ ఎమ్మెల్యే పదవి చేపట్టి రెండు సంవత్సరాలు దాదాపుగా పూర్తి కావడానికి వస్తున్న, మరి ఇప్పటివరకు మండల కేంద్రంలో గాని, మండలంలోని వివిధ గ్రామాల లో గాని సిసి రోడ్లు, ఇతర సమస్యలు చూసుకుంటే, నూతన బ్రిడ్జిల నిర్మాణంలో గాని, చాలా అధ్వానంగా తయారయ్యా అని, అలాగే మండలంలో అతి ముఖ్యమైన చౌరస్తా పాయింట్, కొదురుపాక రౌండప్ బోర్డు చూసుకుంటే సుందరీకరణ నిర్వాణ పనులు, చేపట్టడంలో గాని, మరియు మహిళలకు కొదురుపాక, వెంకట్రావుపల్లి చౌరస్తాల వద్ద బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడంలో గాని పూర్తిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అశ్రద్ధ వహిస్తున్నాడని, ఇప్పటికైనా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభివృద్ధి విషయంలో దూకుడు పెంచి ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని పత్రిక ముఖంగా బోయినపల్లి మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ విజ్ఞప్తి చేయడం జరిగింది

# శ్రీ మాతా భువనేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

## అమ్మవారికి సాంప్రదాయ రీతిలో బోనం సమర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అధికారులు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 1:**మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా. శ్రీ మాతా భువనేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి.అమ్మవారికి సాంప్రదాయ రీతిలో బోనం సమర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అధికారులు, తోటి ఉద్యోగులు. శుక్రవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి కలెక్టరేట్ ఆవరణలో గల శ్రీ మాతా భువనేశ్వరి అమ్మవారి దేవాలయంలో బోనాల సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కినేని మను చౌదరి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి పూజల్లో పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అధికారులు, తొటి ఉద్యోగులు పోతురాజుల విన్యాసాలతో ఉరేగింపుగా సాగి అమ్మవారికి బోనాలు సమర్పించారు.



అమ్మవారి బోనాల ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా ఆలయ మర్యాదలతో నిర్వహించారు. ఎస్సీ వెల్పేర్ అధికారి జి. వినోద్ కుమార్ జిల్లా టిజిఓ అధ్యక్షులు జి. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఏర్పాటు చేపట్టారు. రాష్ట్ర ఆద్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌రావు, కార్యదర్శి ఎ. కురుమూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ ఆర్.ఎస్. చంద్రవతి, డిఆర్‌డిఎ సాంబశివరావు, జెడ్పీ సిఇఓ కాంతమ్మ, కలెక్టరేట్ పరిపాలన రామోహన్, జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీ లక్ష్మి, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయ్, వివిధ శాఖల జిల్లా అధికారలు, ఉద్యోగులు తదితరలు పాల్గొన్నారు

# మహిళా సంఘాల సభ్యులకు ఆదర్శంగా నిలువాలి :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## మహిళలు వ్యాపారంతో స్వయం సమృద్ధి సాధించాలి

## సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూర్ లో మహాలక్ష్మి గ్రామైక్య మహిళా సమైక్య (మెప్మా) ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాల దుకాణాన్ని కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 01 (ప్రజా బలం ప్రతినిధి)**ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు మహిళలకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దూర్ లో మహాలక్ష్మి గ్రామైక్య మహిళా సమైక్య (మెప్మా) ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, పురుగు మందుల, విత్తనాల దుకాణాన్ని కే కే మహేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని, ఇటీవల పెట్రోల్ బంక్ ప్రారంభించామని తెలిపారు.

త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన వ్యాపార అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధి సాధించి రైతులు మద్దతుగా నిలువాలని ఆకాంక్షించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ స్వరూపా రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మహిళా సంఘాల సభ్యులు మహిళలు స్థానిక నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## -జిల్లా మహిళా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## -జిల్లా మహిళా అధ్యక్షురాలుగా బండ శాంకరి

## -ఏ.ఐ.ఏ.వై.ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మామిడి బాపయ్య



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 01:**మహిళా రిజర్వేషన్ల కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప మహిళా దార్శినికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని సి ఈ ఆర్ క్లబ్బులో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా మహిళా కమిటీ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామీణ మహిళలు తమ హక్కుల కోసం అంబేద్కర్ స్ఫూర్తితో నేడు ముందుకు సాగాలన్నారు. మంచిర్యాల జిల్లాలో మహిళా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నందుకు మహిళలను ఆయన అభినందించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకురి మధు మాట్లాడుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల హక్కుల కోసం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని విద్య ద్వారా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ జ్ఞానిగా ఎదిగాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు వహించగా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ మంచిర్యాల జిల్లా మహిళా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షురాలుగా సుంకరి లక్ష్మి, అధ్యక్షురాలుగా బండ శాంకరి ఉపాధ్యక్షురాలుగా ఇడుగురాల పద్మజ, ఉప్పులేటి గోపిక, భాస్కరీ సునీత, సుహాసిని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గొట్టె స్వర్ణ, సంయుక్త కార్యదర్శులుగా దరిపల్లి స్వరూప, దుర్గం భాగ్యలక్ష్మి, ఆవునూరి కవిత, సమీండ్ల లక్ష్మి ప్రచార కార్యదర్శిలుగా పులిపాక భాగ్యలక్ష్మి, గాజుల స్వర్ణ లత, సల్లూరి భవాని, సునత్కారి మాధురి, జిల్లా కోశాధికారిగా రేండ్ల రుక్మిణి, జిల్లా కార్యవర్గ సభ్యురాళ్లుగా కట్ల భాగ్యలక్ష్మి, సురమళ్ళ జ్ఞానలీల, దాసరి శోభారాణి లను ఎన్నుకున్నారు. అనంతరం వారిచేత అంబేద్కర్ ప్రమాణం చేయించారు. అంబేద్కర్ యువజన సంఘ మహిళా విభాగం అధ్యక్షురాలు బండ శాంకరి మాట్లాడుతూ జాతీయస్థాయిలో మహిళా బిల్లును ప్రవేశపెట్టి అమలు కోసం మద్దతు ఇచ్చిన మొట్టమొదటి రాజకీయవాది బాబాసాహెబ్ అంబేద్కర్ అని మహిళలకు విద్యా సామాజిక ఆర్థిక రంగాల్లో సమాన హోదా కల్పించి వారిని ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని మహిళలకు వారసత్వం ఆస్తి హక్కులు కల్పించి పునర్వివాహ చట్టాన్ని తీసుకొచ్చిన వ్యక్తి అంబేద్కర్ అని ఆయనను ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ యువజన మహిళా విభాగ సంఘం కృషి చేస్తుందన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అసంపల్లి శ్రీనివాస్, కొల్లూరి రవి కుమార్, జిల్లా నాయకులు మామిడిపల్లి అంజయ్య, జాడి నరేష్, మద్దెల నర్సింహులు, కోటపల్లి మండల అధ్యక్షుడు కుమ్మరి రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# సంగారెడ్డి జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్...

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా.

## ఆపరేషన్ ముస్కాన్-11 ద్వారా 126 మంది బాల కార్మికులకు విముక్తి.

## బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకున్న 81 మంది పై కేసులు నమోదు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 01(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/ఆపరేషన్ ముస్కాన్ ను విజయవంతం చేసిన,వివిధ శాఖలకు చెందిన అధికారులను, సిబ్బందిని అభినందించారు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అని, బాల కార్మికులకు విముక్తి కల్పించడానికి, ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్,జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ పేర్లతో రెండు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా బాలకార్మికులకు విముక్తి కల్పించి, పాఠశాలలకు పంపించడం జరుగుతుందని అన్నారు.గల నెల రోజులుగా జూలై 1 నుండి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-11లో భాగంగా వివిధ శాఖలు పోలీసు శాఖ, చైల్డ్ లేబర్, సి.డబ్ల్యూ.సి, డి.సి.పి.యు. విద్యాశాఖ మరియు చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ మొదలైన శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి,ఆపరేషన్ ముస్కాన్-11 ను విజయవంతం చేయడం జరిగిందని, ఆపరేషన్ ముస్కాన్-11టీం ను జిల్లా ఎస్పీ అభినందించారు,ఆపరేషన్ ముస్కాన్-11లో భాగంగా ఈ సంవత్సరం మొత్తం 126 మంది బాల కార్మికులను రక్షించడం జరిగింది. వీరిలో 119-మంది బాలురు, 07-మంది బాలికలు ఉన్నారని, బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకున్న యజమానులపై 81 కేసులు నమోదు చేయడం జరిగిందని, అట్టి వ్యక్తులపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలను పనిలో పెట్టుకున్నా, వెట్టిచాకిరికి గురి చేసినా, బలవంతంగా బిక్షాటన చేయించినా, పశువుల కాపరులుగా, కిరాణం దుకాణాలు,మెకానిక్ షాపులు, హొటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫామ్ లు ఇతర ప్రదేశాలలోనూ పని చేయించడం, చట్టరీత్యా నేరం, ఎవరైనా పై చర్యలకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్టరిత్య క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు,బాల కార్మికులు ఎవరైన కనిపించినట్లయితే చైల్డ్ లైన్ నెంబర్ 1098 లేదా డైల్ 100 కు గాని సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ అన్నారు

# వైకాపా హయంలో ఇసుక స్కాం చాలా పెద్దది

## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

విజయవాడ వైసీపీ ఇసుక దోపిడీపై ఎమ్మెల్యే వసంతకృష్ణప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేసారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక స్కామ్ చాలా పెద్దది. వైసీపీ ఇసుక దోపిడీ వివరాలు నా దగ్గరున్నాయి. సిట్ విచారణకు పిలిస్తే వాస్తవాలు వివరిస్తా. ఇసుక ద్వారా వైసీపీ నేతలు వేలకోట్లు దోచుకున్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ లో సిట్ విచారణలో కోట్లు బయటకొస్తున్నాయని అన్నారు.

త్వరలో ప్రధాన సూత్రధారి పాత్ర కూడా బయటకొస్తుందని అన్నారు.

# మణికొండలో బి.ఆర్.ఎస్ పార్టీ అనుబంధ విభాగాల నేతల నియామకాలు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 ఆగస్టు 2025**భారత రాష్ట్ర సమితి మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ మరియు స్థానిక సీనియర్ నాయకుల ఆద్వర్యంలో మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డినీ మరియు రాష్ట్ర పార్టీ యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డి లను శుక్రవారం రోజున ఉదయం కలసి మణికొండ పరిధి యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్ సమక్షంలో యువజన విభాగపు వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి. శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం సుమన్, ఉపాధ్యక్షులుగా కందడ ప్రవీణ్, ఏ. తిరుపతి, కార్యదర్శిగా ఏం. శ్రవణ్ లను మరియు క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు కొలువురి జయరామ్ సమక్షంలో విభాగపు ప్రధాన కార్యదర్శిగా బండి శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులుగా యాలల బెన్నీ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రమోద్, కార్యదర్శిగా ఏం. కృపాకర్, ఉప కార్యదర్శిగా రఘు వంశీ, కోశాధికారిగా శేషనాగ్ షిండే తది తరులకు పదాధి కారులుగా నియామక పత్రాలు అందజేయడం జరిగినది, వీరితో పాటు కొంత మంది స్థానిక యువ నాయకులు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతించడం జరిగినది. బాధ్యతలను స్వీకరించిన యువ నాయకులు పార్టీ పెద్దలు తమపై నమ్మక ముంచి అప్పజెప్పిన పార్టీ పనులను చిత్త శుద్ధితో శిరసావహిస్తూ, పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతగా ధన్యవాద ప్రస్థావనములు తెలియ చేసుకొంటూ పార్టీ అభివృద్ధి కొరకు ప్రస్తుతం కొనసాగిస్తున్న విధేయత కన్నా ద్విగుణీకృతంగా పార్టీ సేవలందించ గలమని తెలియ జేసినారు. క్రొత్తగా పార్టీలో చేరిన వారూ పార్టీ కొరకై ఎల్లవేళల కృషి చేస్తామని తెలియ జేసినారు



# గొర్రెలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు

## నీలి నాలుక వ్యాధితో గొర్ల కాపరులకు తీవ్ర నష్టం
## గొర్రెలకు వ్యాధి నివారణకు టీకాలు వేయించండి
## పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 01(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**శుక్రవారం సంగారెడ్డి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య పాల్గొన్నారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గొర్రెలలో వచ్చే నీలి నాలుక వ్యాధి వల్ల గొర్రెలకాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని గొర్రెల లో నీలి నాలుక వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు కు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నదని గొర్రెల పెంపకం దారులకు సూచించారు,నీలి నాలుక వ్యాధి వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుందన్నారు,ఈ వ్యాధి సోకిన గొర్రెలకు జ్వరం రావడం నోరు వాచి నీరు వదలడం లాంటి లక్షణాలతో గొర్రెలు చివరికి మరణించడంతో గొర్రెల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు,ఈ ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గొర్రెల పెంపకం దారులు వినియోగించుకోవాలన్నారు,సకాలంలో తమ గొర్రెలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయించడం వల్ల వ్యాధి నుండి తమ గొర్రెలకు రక్షణ కల్పించే అవకాశం ఉంటుందన్నారు,ఈ సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో పదిమంది గొర్రెల కాపరులకు చెందిన 900 గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అధికారులకు సూచించారు,గొర్రెల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి,పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# లక్షెట్టిపేటలో సామూహిక వరలక్ష్మి వ్రతం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఆగస్టు 01 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతం,కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక మండపంలో అష్టలక్ష్మిలను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా మహిళలు లలిత పారాయణం చేసిన అనంతరం వేద పండితులచే వరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజలను నిర్వహించారు.కార్యక్రమానంతరం ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు భక్తి శ్రద్ధలతో ఈ సామూహిక వరలక్ష్మి వ్రతం చేసుకున్నారు. లక్కి డిప్ విజేతలు అయిన పల్లెర్ల పద్మ, చంద్రకళ లకు బహుమతిగా చీరలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మైలారపు సుధాకర్,పల్లెర్ల మహేందర్ , తాటికొండ శ్రీనివాస్,పల్లెర్ల శ్రీనివాస్,పాలకుర్తి లచ్చన్న , కొత్త అనిల్,గుండ సంతోష్, గంప రాజేశం,ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందుల సాహితి,కాసం స్వప్న అక్కినపల్లి రాధిక, ఎనగందుల శరణ్య,బొల్లం హిమ బిందు,బోనగిరి దీపిక,వచ్చేలా రమాదేవి, గుండ ఇందిర,బొద్దుకూరి సంధ్య,రావి కంటి సుమ, తదితరులు పాల్గొన్నారు.

అందరూ బాగుండాలని ఈ సామూహిక వరలక్ష్మి వ్రతం నరేందుల సాహితి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి అందరూ సుఖశాంతులతో బాగుండాలని సదుద్దేశంతోనే ఈ శ్రావణమాసంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజ లు నిర్వహిండం జరిగింది. శ్రావణమాసం అంటేనే భక్తిశ్రద్ధలతో గడిపే మాసం. ప్రతి ఒక్కరు ఆ దేవి కృపతో ధన,ధాన్యాలతో సంతోషంగా ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహించాము.

# కొత్తూరు ప్రాథమికొన్నత పాఠశాలో యువత ఆధ్వర్యంలో విద్యార్థులకు టై-బెల్ట్ అందజేత



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఆగస్టు 01:** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన యువకులు ఎమ్ పి యూ పి ఎస్ పాఠశాలలో ఇదివరకు తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కొరకు ఏదైనా చేయాలానే ఉద్దేశ్యంతో పాఠశాలలో చదువుతున్న 32 మంది విద్యార్థిని విద్యార్థులకు టై మరియు బెల్ట్ (స్కూల్ పేరు ముద్రించబడిన ) అందిడవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో గోలేటి మహేష్,మోటాపలుకుల శ్రీకాంత్,దుర్గం రాజేందర్, తగరపు అంజయ్య, పంచెరుపుల నరేష్,ముత్తే రాజు,గొడ్డేటి శ్రీకాంత్, వేముల రాజశేఖర్ దుర్గం అర్జున్,మోటాపలుకుల మధుకర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఫంక్షన్ వర్టీకల్స్ లోని అన్ని విధులు చేయాలి

## మెన్ తో సమానంగా విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలి
## ఆర్ బి వి ఆర్ ఆర్ డైరెక్టర్ అభిలాష్ బిస్త్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 01:** మంచిర్యాల జిల్లాలోని సిసిసి నస్పూర్ సింగరేణి కాన్ఫరెన్స్ హాల్ లో రామగుండం కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధి లోని డీసీపీ,ఏసీపీ,ఎస్ హెచ్ ఓ,మహిళా పోలీస్ అధికారులు,సిబ్బంది తో సమావేశం గౌరవ శ్రీమతి అభిలాష్ బిస్త్,ఆర్ బీ వి ఆర్ ఆర్, డైరెక్టర్, హైదరాబాద్,తెలంగాణ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

అనంతరం మేడమ్ డీసీపీ/ఏసీపీ/ఎస్ ఎచ్ ఓ మరియు మహిళా పోలీసు సిబ్బందితో డ్యూటీ లు , పోస్టింగ్‌లు,సెలవులు, పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీ ల గురించి,పని చేయు ప్రదేశం లో సమస్యలు,కుటుంబ తరుపున ఏవైనా సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.పోలీస్ డ్యూటీ లలో మెన్, విమెన్ విధులు అన్ని వేరు వేరు లేవు అన్నారు.పోలీస్ శిక్షణ సమయంలో మెన్ తో సమానంగా శిక్షణ ఉంటుంది అక్కడ అందరు సమానంగా భావిస్తారు. క్షేత్ర స్థాయి డ్యూటీల విషయంలో చేయడం లేదు అన్నారు.పోలీస్ స్టేషన్ లలో రిసెప్షన్, రికార్డు వర్క్,సిసిటీఎన్ఎస్ టెక్ టీమ్ పోలీస్ స్టేషన్ లో విధులతో పాటు బయట డ్యూటీ లు కమ్యూనిటీ పోలిసింగ్ ప్రోగ్రాం,బ్లూ క్లోట్స్,నైట్ పెట్రోలింగ్, పిటిషన్ ఎంక్వయిరీ,కోర్ట్ డ్యూటీ,సమాన్స్, మెడికల్ డ్యూటీ,వెహికల్ చెకింగ్, క్రైమ్ డ్యూటీ లు,ఎస్కార్ట్ డ్యూటీ,ట్రాఫిక్ డ్యూటీ లు, బందోబస్త్ డ్యూటీ లు మెన్ తో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఎప్పుడు తప్పకుండ నీట్ టర్న్ అవుట్ మెయింటైన్ చేయాలి.పోలీస్ స్టేషన్ లో స్కూటీ లు ఏర్పాటు చేయాలి,మహిళా సిబ్బంది కి డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు.ఈ సమావేశం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి, మంచిర్యాల జోన్ సీఐ, ఇన్స్పెక్టర్,ఎస్సై లు, మహిళ సబ్ ఇన్స్పెక్టర్ లు, మహిళ సిబ్బంది పాల్గొన్నారు

# సంక్షేమ వసతి గృహాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) పి.చంద్రయ్య




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 01:** జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల పరిధిలో నడపబడుతున్న వసతి గృహాలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ)పి.చంద్రయ్య అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వివిధ వెనుకబడిన తరగతుల వసతి గృహాల సంక్షేమ అధికారులకు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణా కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పురుషోత్తంతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి సంక్షేమ గృహంలో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని,నాణ్యమైన ఆహారాన్ని అందించడం, ప్రతి రోజు తప్పకుండా భోజనం పట్టికలో చూపిన విధంగా ఏ రోజు పెట్టవలసిన ఆహార పదార్థాలను ఆ రోజు తప్పనిసరిగా అందించాలని తెలిపారు.వేడిగా వండిన పదార్థాలను మాత్రమే వడ్డించాలని,ఆహారం తయారీలో తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యవసర సరుకులు వినియోగించాలని తెలిపారు.వసతి గృహ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని,అవకాశం ఉన్న చోట జామ,నిమ్మ,మునగ, పనస,కరివేప చెట్లను పెంచాలన్నారు.సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి పిల్లలు యొక్క ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు.అలాగే సంక్షేమాధికారులు శిక్షణ పొందిన వారు విద్యార్థుల చదువుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్వాలిటీ కో ఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి,ఎ. డి.హెచ్.ఎం.ఓ.ప్రసాద్ , మెడికల్ ఆఫీసర్ శివ ప్రతాప్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తిరుమల,సహాయ అభివృద్ధి అధికారి భాగ్యవతి,వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.బండ శాంకరీ,సుమన్, కొండు జనార్ధన్ లు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు హనుమాజీపేటలో నూతన రేషన్ కార్డుల పంపిణీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలలో రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిరుపేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన రేషన్ కార్డులను రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ వంశీ చేతుల మీదుగా అందించారు. ప్రస్తుతము హనుమాజీపేట గ్రామానికి దాదాపు 55 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు అయినట్లు రేషన్ డీలర్ సిద్ధంశెట్టి రాజ్యలక్ష్మి - శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డులు లబ్ధిదారులు, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 01:** ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం,అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,గంగిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానా, కుందారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు,మందుల నిల్వలు,రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం,అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు,ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని,ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,గంగిపల్లి పల్లె దవాఖానాలో విధులకు గైర్హాజరైన వైద్యులు, సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గంగిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారికి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని,పథకం లబ్ధి పొందిన లబ్దిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని,బిల్లులు త్వరగా మంజూరు అవుతాయని తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల,మూత్రశాలలు, తరగతి గదులు, పరిసరాలతో పాటు అదనపు భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలి:

## కలెక్టర్ మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 1:**రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు గురుకులాలు ఏర్పాటు చేసి ఉత్తమమైన విద్యను అందింస్తుదని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి తెలిపారు.

ప్రతి ఒక్కరు మొక్కలను నాటిని ప్రకృతి సమతూల్యతను పరిరక్షించాలి.

శుక్రవారం శామీర్‌పేటలోని మహాత్మాగాంధీ జ్యోతి రావ్ పూలే వెనుకబడిన తరగతులు బాలుర గురుకుల పాఠశాల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాల దశలనే విద్యార్దులు లక్ష్యాలను ఎంచుకుని, దానికి అనుగుణంగా సాధించేందుకు ఇప్పటి నుంచే అలవాటు చేసుకోని, ఎలాంటి అవరోదాలు వచ్చినా వాటిని అదిగమించి, అనుకున్న లక్ష్యాలను చేదించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.



విద్యార్థి దశలో వాస్తవికమైన అనుకూల దృక్పదం అలవర్చున్నట్లైతే భవిష్యత్తు బాగుంటుందన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్, డా. అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థి దశలోనే వ్యక్తిత్వ వికాస అభివృద్ధికి దొహదపడుతుందన్నారు.



అనంతరం వనమహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో ప్రతి ఒక్క మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు ఎంతగానో మానవాళికి ఉపయోగపడుతున్నాయని, గ్లోబల్ వార్మింగ్ నుండి మానవాలిని రక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని కాపాడు కోవల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని, దీని వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతినకుండా పర్యావరణాన్ని పరిరక్షించబడుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సి పల్ రజినీకాంత్, శామీర్ పేట తహాశీల్దార్ యాదగిరి రెడ్డి, మున్సిపల్ ఇఇ కన్నేశ్వర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రూపా, విద్యార్దులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఆగస్టు 01 :** విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పాఠశాలలో వంటశాల,మూత్రశాలలు, తరగతి గదులు,ఆహారం నాణ్యత,పరిసరాలు, ఆరోగ్య కేంద్రంలో వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు,విద్యుత్, మూత్రశాలలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని,వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు,ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భం దాల్చిన మహిళలకు పాటించవలసిన జాగ్రత్తలు, సమయానుసారంగా చేసుకోవలసిన పరీక్షలపై అవగాహన కల్పించాలని, పోషకాహార లోపం,రక్త హీనత ఉన్న గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఆరోగ్య స్థితి సాధారణ స్థితికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆసుపత్రులలో ప్రసవం చేసుకోవాలని గర్భిణులకు వివరించడంతో పాటు సాధారణ ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్యులు,సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని,ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు,సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు బాగు చేయాలని ఆందోళన



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 01(ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా : అందోల్ నియోజకవర్గ పరిధిలో గల, చౌటకూర్ మండల కేంద్రం నుండి పోసాన్పల్లి గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారిందని, ఈ రహదారి విషయమై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన గత (బిఆర్ఎస్) ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు, ఈ రహదారులను పట్టించుకోలేదని,ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం ఈ గ్రామానికి వెళ్లే రహదారిని పట్టించుకోని, ఈ రహదారులను బాగు చేయాలని, బిజెపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ ముదిరాజ్ ఆరోపించారు, బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధ్వానంగా మారిన రహదారి కారణంగా, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి వీటిపై దృష్టి సారించి, ఈ రహదారిని బాగు చేయాలని డిమాండ్ చేశారు..

# భూ వివాదంలో మహిళను హత్య చేసిన మనోజ్ అనే రౌడీషీటర్ పై పీడీ యాక్ట్ నమోదు.

### నిందితుడు మనోజ్ కి పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందించి, చందుర్తి సిఐ ఆధ్వర్యంలో చర్లపల్లి జైలుకు తరలించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి, ( ప్రజాబలం), 2023** సంవత్సరంలో హత్య కేసులో, దొంగతనం బెదిరింపులకు పాల్పడిన కేసులలో నిందితుడుగా మనోజ్.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న మనోజ్ పై 2024 సంవత్సరంలో రౌడీషీట్ ఓపెన్.

నిందితుని వివరాలు:

1), బొల్లు మనోజ్, తండ్రి స్వామి,(20) చందుర్తి నివాసం.

చందుర్తి మండలానికి చెందిన బొల్లు మనోజ్ అనే వ్యక్తి మహిళ హత్యకేసుతోపాటుగా, హత్య కేసులలో, దొంగతనం, బెదిరింపులకు పాల్పడిన కేసులలో నిందితుడిగా ఉండి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయగా 2024 సంవత్సరంలో బొల్లు మనోజ్ పై రౌడీషీట్ ఓపెన్ చేసి పలుమార్లు కౌన్సిలింగ్ నిర్వహించిన మనోజ్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రానప్పటికీ తరచు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నందున జిల్లా కలెక్టర్ పిడి యాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయగా చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, మనోజ్ కి పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి నిందితున్ని చర్లపల్లి జైలుకు తరలించడం జరిగింది. జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించమని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లాలో ఉన్న రౌడీషీటర్స్ పై పాత కేసులలో ఉన్న నేరస్తులపై నిత్యం పోలీస్ నిఘా ఉంటుందని, గతంలో పలు కేసులలో నిందితులుగా ఉండి తరచు నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు

## వేములవాడ పట్టణంలో ఘనంగా ఆటో కార్మిక దినోత్సవ వేడుకలు.

### కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టీవో వంశీధర్, టౌన్ సిఐ వీరప్రసాద్.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఆగస్టు 1వ తేదీ శుక్రవారం ఆటో కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ సబ్ డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తిప్పాపూర్ బస్టాండ్ ఆటో యూనియన్ జంక్షన్ చౌరస్తా వద్ద ఘనంగా ఆటో కార్మిక దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టీవో వంశీధర్, వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులకు ఫల సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి అక్కనపల్లి శ్రీను, షేక్ సాబీర్, ఉల్లెందుల మల్లేశం, కార్యవర్గ సభ్యులు, ఆటో ఓనర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి జిల్లాలో ఆర్ఎంపీ,పిఎంపి అసోసియేషన్

# నూతన అధ్యక్షునిగా విఠల్ ప్రమాణ స్వీకారం

### 429 జీవో వెంటనే అమలు చేయాలి

### నేతి రాజేశ్వరరావు



**కామారెడ్డి జిల్లా, (ప్రజాబలం ప్రతినిధి)** కామారెడ్డి జిల్లాలోని ఆర్ఎంపీ, పిఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేయించిన రాష్ట్ర అధ్యక్షులు నేతి రాజేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణలో అతిపెద్ద జిల్లా అయినా కామారెడ్డి లో ఇప్పటివరకు ఆర్.ఎం.పి , పి.ఎం.పి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించలేరని నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన విఠల్ ప్రతి మండలాన్ని తిరిగి సంఘాన్ని అన్ని వేళల సేవలు అందిస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి మేము డిమాండ్ చేసేది ఏమనగా రాష్ట్ర మొత్తం ఆర్ఎంపీలు, పీఎంపీలు 50 వేల నుండి 60 వేల వరకు ఉన్నారని. 429 జీవో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చారని వాటిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా మా ఆర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్లకు ఎప్పుడు లేని విధంగా ఇప్పుడు అధికారులు ఎన్ ఎం సి వాళ్ళను అంటే నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఐఎంఏ వాళ్ళు అంటే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరి హెల్త్ డిపార్ట్మెంట్ అంటే ఔషధ నియంత్రణ శాఖ , ల్యాండ్ రెవెన్యూ అధికారులు అందరూ ఆర్.ఎం.పి , పి.ఎం.పి డాక్టర్లను ఏదో ఒక విధంగా ఎన్ఎంసి ఉన్నటువంటి ఏదో ఒక జీవోను పట్టుకొని వచ్చి ఆర్ఎంపీలకు, పీఎంపీలకు ఎలాంటి అనుమతులు లేవని . మా మిత్రులను అరెస్టు చేస్తున్నారు, వాళ్ళను బెదిరిస్తున్నారు, వాళ్లపై కేసులు పెడుతున్నారు వెంటనే కేసులను, ఎఫ్ ఐ ఆర్ ను తీసేయాలని, వాటిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు పోవడం జరిగిందని రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి మీకు ఎలాంటి సమస్యలున్న చెప్పండి అని అన్నారని. ప్రతి ఊరిలో గుడి బడి ఉన్నదో లేదో తెలియదు కానీ ప్రతి ఆర్.ఎం.పీ, పి.ఎం.పి డాక్టర్ ఉన్నారు. ప్రతి ఊర్లో ఆర్.ఎం.పీ, పి.ఎం.పి డాక్టర్లకు సాధక బాధాకలు తెలుసని. ఒక కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యము చేసుకున్న తర్వాత డాక్టర్ రాసిన ఇంజక్షన్లు ఎవరిస్తారు ఎంబిబిఎస్ డాక్టర్ వచ్చి ఇస్తారా. పల్లెటూర్లలో రాత్రి 12 గంటల తేలు ,పాము కాటు వేసినప్పుడు ఎంబిబిఎస్ డాక్టర్ వస్తారా ఉన్న హాస్పిటల్లో వైద్యం చేయడానికి ఇలా వచ్చి అలా వెళ్తారు . రాష్ట్ర మొత్తము ఒక్కొక్క పల్లెటూర్లలో ఎంబిబిఎస్ డాక్టర్లు నియమించండి వెంటనే మా ఆర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్లు విరమించుకుంటారు, అలా విరవించుకోవాలంటే నెలకు 50 వేల జీతభత్యాల , 50 లక్షలు ఇన్సూరెన్స్ ,డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి. ఇవన్నీ ఇచ్చి నెలకు 50 వేల జీతాలు ఇస్తే అప్పుడు తప్పకుండా బంద్ చేస్తాం. మేము ఎలాంటి ధర్నాలు చేయడం లేదు, డిమాండ్ చేయడం లేదు , జీతాలు అడగలేదు బోనస్ లు అడగలేము మా జీవో ఒకటి రెన్యువల్ చేయమని చెబుతున్నాం. మేము ఒక్క రోజుకు 50 వేల మందికి ట్రీట్మెంట్ చేస్తున్నారు అని ఉదాహరణగా చెప్తున్నారు. వారికి నేను ఒకటే విన్నవించుకుంటున్నాను ఇలా వైద్యం చేసుకున్న వారు ఎంతమంది చనిపోయారు . మాకు అవగాహన లేదు అనడం సరైనది కాదని, అవగాహన లేనిది 50 సంవత్సరాలు నుంచి వైద్యం చేస్తున్నారా ఎంబిబిఎస్ డాక్టర్లు కూడా అనుభవం లేనిదే వైద్యం చేస్తున్నారా ఎంబిబిఎస్ ఇచ్చే ఇంజక్షన్లే ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు ఇస్తారు రోగి స్థితిగతులను అర్థం చేసుకొని వైద్యం చేయడం మంచిదని అన్నారు . రోగి పరిస్థితిలు అర్థం కానిచో మీరు ఇచ్చిన మేమిచ్చినా ఒక్కడే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. మేము ఇస్తేనే చనిపోవడం అనడం సరేనా సమాధానం కాదని అనుభవం లేని ఏ ఒక్క డాక్టర్ కూడా వైద్యం చేయలేదని ఒకవేళ అలా చేసినచో మా యూనియన్ తరపున పోలీస్ స్టేషన్ కి వచ్చే మేమే తీసేస్తాం. అంతేగాని మీరు 50 మంది దొంగ డాక్టర్లు ఉన్నారని వీళ్లకు వైద్యం చేయరాదని ఇలా అనడం సరైనది కాదని 50 వేల మంది ఆర్ఎంపీ, పిఎంపి డాక్టర్లను కాపాడాలని ముఖ్యమంత్రి కోరడం జరిగిందని వారు మనకు సమయం ఇచ్చారు కానీ తొందరగా మాకు సమయం ఇవ్వాలని కోరుకుంటున్నాం . ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా , పట్టణ ఆర్ఎంపీ, పి ఎం పి డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# తంగళ్ళపల్లిలో మోడీ కానుకగా విద్యార్థులకు సైకిళ్లు

## బిజెపి నాయకుల సమక్షంలో పంపిణీ.







**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, తంగళ్ళపల్లి, ( ప్రజాబలం ),** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కానుకగా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 29 వందే విద్యార్థులకు బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి చేతుల మీదుగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు రవాణా సౌలభ్యం కల్పించి, వారి చదువులో సహకారం అందించాలని నాయకులు అభిప్రాయపడ్డారు. విద్యకు ప్రోత్సహించల ఇటువంటి కార్యక్రమాలు మరింతగా జరగాలని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లెల్ల ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జోగినపల్లి అనురాధ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అశోక్, మండల బిజెపి అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కాసుగంటి రాజు రావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జూకంటి అఖిల్, మండల ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల రాజు, కోసి వినయ్, స్కూల్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బండి లక్ష్మి, బిజెపి సీనియర్ నాయకులు తుపాకుల సత్తయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాలకు నూతన భవనాలు ఏర్పాటు,

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.

**20 కోట్లతో 170 అంగన్వాడి కేంద్రాలకు నిధులు మంజూరు.**

**ఆరు నెలల్లో భవనాలు అందుబాటులోకి వస్తాయి.**

**ఫ్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు.**

**తల్లిపాల వారోత్సవాలు భాగంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ.**

**ఎల్లారెడ్డిపేట తంగళ్ళపల్లి మండలంలో నూతన అంగన్వాడి కేంద్రాలు ప్రారంభం.**









**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** ఫ్రీ ప్రైమరీ విద్యా బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. డి ఎం ఎఫ్ టి నిధులతో ఎల్లారెడ్డిపేట మండలం కిషన్ దాస్ పేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో మరియు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని స్వామి వివేకానంద కాలనీ, పాత వాడలలో నూతనంగా నిర్మించిన మూడు అంగన్వాడి కేంద్రాల భవనాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కేకే మహేందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం రోజున ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 585 అంగన్వాడి కేంద్రాలు ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్నాయని వివరించారు. డి ఎం ఎఫ్ టి నిధులు 20 కోట్లతో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 170 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలో మొత్తం 49, ఎల్లారెడ్డిపేట మండలంలో మొత్తం తొమ్మిది, కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని భవనాలు రానున్న ఆరు నెలలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో భాగంగా మొదటి అంగన్వాడి కేంద్రాన్ని కిషన్ దాస్ పేటలో ప్రారంభించమని వివరించారు. భవనం త్వరగా పూర్తిచేసేలా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

ఫ్రీ ప్రైమరీ విద్యా బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నూతన భవనాలు నిర్మించి, మౌలిక వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు ఆడుతూ, పాడుతూ విద్యను అభ్యసించే అవకాశం వస్తుందని వివరించారు. అనంతరం అంగన్వాడి పిల్లల చేత గేయాలను పాటించి వారితో ముచ్చటించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేర బేగం, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఈ ఈ పి ఆర్ సుదర్శన్ రెడ్డి, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల్లో రాణించేందుకు మంచి అవకాశం.

**ఉచిత ఆన్లైన్ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి.**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**

**ఎల్లారెడ్డిపేట మహాత్మ జ్యోతిబాపూలే ఇంటర్ డిగ్రీ కళాశాలలో ఆన్ అకాడమీ ఆన్లైన్ తరగతులను కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన కలెక్టర్.**







**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** ఆన్ అకాడమీ ద్వారా అందించే ఉచిత శిక్షణ విద్యార్థులు అన్ని జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించేందుకు మంచి అవకాశం అని, సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ ఇంటర్ %ఽ% డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ఆన్ అకాడమీ ఆన్లైన్ క్లాసెస్ లను శుక్రవారం రోజున కేకే మహేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజ, వ్యక్తిగత మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచిత ఆన్లైన్ శిక్షణ తరగతులు కొనసాగిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠాలు చక్కగా విని నోట్స్ రాసుకోవాలని సూచించారు. మళ్లీ సాయంకాలం వాటిని మరోసారి చదువుకోవాలని పేర్కొన్నారు. పాఠాలలో ఏమైనా సందేహాలు వస్తే నివృత్తి చేసుకోవాలని సూచించారు. లెక్కలు, సైన్స్ ఇతర పాఠ్యాంశాల్లో వచ్చే టెస్ట్ సిరీస్ ను ప్రాక్టీస్ చేయాలని కలెక్టర్ తెలిపారు. దీంతో ఐఐటి, జేఈఈ, నీట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల్లో మంచి ప్రతిభ చూపేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

దేశంలోని నిపుణులైన టీచర్ల చే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢిల్లీలో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికను వినియోగించుకొని మన జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామన్నారు.

ప్రతిరోజు కనీసం రెండు గంటల పాటు ఆన్లైన్ కోచింగ్ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12, వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు. ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్లో ప్రారంభమవుతాయని అన్నారు.

కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మాగ్నెటిసం వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకొని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట్ట వేస్తూ పేదల విద్యపై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున పేదలకు నిధులు ఖర్చు చేస్తుంది అన్నారు. జిల్లాలో పిల్లలకు ఆన్లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబే రా బేగం, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్.

అమరావతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం నాడు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆగస్టు నెలలో అమలు చేయబోయే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రివ్యూ చేసారు. రెండు కార్యక్రమాల్లో పాల్గొనాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసారు.చంద్రబాబు మాట్లాడుతూ రైతు భరోసా పేరిట రైతులను జగన్ మోసం చేశాడు. కేంద్ర సాయంతో కలిపి రైతుల ఖాతాల్లో రూ.20 వేలు.. కూటమి ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. చేపట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లకపోవడంతోనే నష్ట పోయాం.. త్వరలోనే నామినేటెడ్ పదవులనూ భర్తీ చేస్తామని అన్నారు. నాకు పార్టీ కార్యకర్తలే ముఖ్యం.. కష్టపడి పనిచేసిన వారికి త్వరలోనే పదవులని అన్నారు.

### పార్టీ పిరాయింపు లకు బ్రాండ్ అంబాసిడర్ బిఆర్ ఎస్ పార్టీ

### రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

హైదరాబాద్ కేటీఆర్, హరీష్ రావు రాష్ట్రం లో కొత్త డ్రామా కి తెర తీశారు. ఉప ఎన్నికలు వస్తాయి అని అంటున్నారు. రాష్ట్రం లో ఉప ఎన్నికలు రావని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బీఆర్ ఎస్ అధికారం లో ఉన్న పదియేళ్ళ లో 60 మంది ప్రతిపక్ష ఎంఎల్ఏ లను కొనుగోలు చేసిన నీచ చరిత్ర కేసీఆర్ ది. అప్పుడు రాని ఉపఎన్నికలు ఇప్పుడు ఎలా వస్తాయని అయన ప్రశ్నించారు. కాంగ్రెస్,టీడీపీ,వై ఎస్ ఆర్ సీ పీ,బీఎస్పీ చివరికి కమ్యూనిస్ట్ పార్టీ ఎంఎల్ ఏ లను బెదిరించి,ప్రలోభ పెట్టి అవినీతి డబ్బు తో కొనుగోలు చేసిన నీచులు మీరు. దేశం లో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన చరిత్ర బీఆర్ ఎస్ పార్టీ ది. పార్టీ పిరాయింపు లకు బ్రాండ్ అంబాసిడర్ బిఆర్ ఎస్ పార్టీ. పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ ఎస్ కు లేదు. మీరు చేసిన ఫిరాయింపుల పైన ముందు కేసీఆర్ ముక్కు నేలకు రాసి మరీ క్షమాపణ చెప్పాలి . ఒక వేళ ఉప ఎన్నికలు వచ్చినా అన్ని సీట్లు మేమే గెలుస్తాం.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com